వరంగల్ వార్త

వరంగల్ అర్బన్, రూరల్, మహబూబాబాద్, జయశంకర్, జనగామ,ములుగు

గురువారం 7, సెప్టెంబర్ , 2023 16 పేజీలు


## వైద్యకళాశాల నిర్మాణ పనులను పరిశీలించిన కలెక్టర్



16లో.. జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య

## కవి జయరాజ్‌కు కాళోజీ అవార్డు



మహబూబాబాద్, ప్రభాతవార్త పద్మ విభూషణ్ ప్రజాకవి శ్రీ కాళోజీ నారాయణరావు పేరు మీద రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఏటా ప్రకటించే కాళోజీ నారాయణరావు అవార్డు 2023 సంవత్సరానికి గాను ప్రముఖ కవి, పాటల రచయిత, గాయకుడు జయరాజ్‌కు దక్కింది. సాహిత్యం, సాంస్కృతిక రంగాల్లో చేసిన కృషిని గుర్తిస్తూ ప్రతి యేటా అందించే కాళోజీ అవార్డు కోసం రాష్ట్ర ప్రభుత్వం నియమించిన కమిటీ సిఫారసుల మేరకు సీఎం కేసీఆర్ జయరాజ్‌ను ఎంపిక చేశారు. 2లో..

## ఈస్ట్‌కోస్ట్ రైలులో

# పొగలు

భయంతో పరుగులు పెట్టిన ప్రయాణికులు



2 లో..

మహబూబాబాద్, ప్రభాతవార్త : సికింద్రాబాద్ నుండి కలకత్తా వెళ్లే ఈస్ట్‌కోస్ట్ ఎక్స్‌ప్రెస్‌లో ఒకేసారిగా మంటలు రావడంతో ప్రయాణికులు భయంతో పరుగులు తీశారు. వివరాల్లోకి వెళితే.. బుధవారం ఈస్‌కోస్ట్ రైలులో పొగలు రావడంతో మహబూబాబాద్ జిల్లాలోని గుండ్రాతిమడుగు స్టేషన్‌లో లోకోపైలెట్ రైలును నిలిపివేశారు.

## ఓపికి

# ఇక చెల్లు చీటి ..

ప్రభాతవార్త ప్రతినిధి, వరంగల్ : అవుట్ పేషెంట్ (ఓపి) చీటి ..వైద్యం కోసం ప్రభుత్వ ఆస్పత్రికి వెళ్లేవారు ఇది తీసుకోవడం తప్పనిసరిగా ఉండేది. దశాబ్దాలుగా అమలవుతున్న ఈ విధానానికి ఇక కాలం చెల్లింది. దీని స్థానంలో ఆధునిక సాంకేతికతను అనుసంధానం చేసి కొత్తగా ఆన్‌లైన్ ఓపి విధానానికి రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ శ్రీకారం చుట్టింది. ఈ విధానాన్ని రాష్ట్ర వైద్య విధానపరిషత్ ఆస్పత్రుల్లో అమలులోకి తెచ్చింది. ఇతర దవాఖానాలకు విస్తరించనుంది. ఈ విధానంలో ప్రభుత్వ ఆస్పత్రిలో రోగి వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసి ఆధార్ అనుసంధానంతో వైద్య సేవలు అందిస్తున్నారు.

ఆస్పత్రుల్లో సరికొత్త అవుట్ పేషెంట్ విధానం వైద్యశాఖ వినూత్న కార్యాచరణ




2 లో..

## తెలంగాణ రాష్ట్రంలో రుణమాఫీ పథకం అమలు



16లో...

జిల్లా కలెక్టర్ శశాంక

మహబూబాబాద్, ప్రభాతవార్త తెలంగాణ రాష్ట్రప్రభుత్వం 01.04.2014 నుండి 11.12.2018 వరకు ఉన్న పంట రుణాలకు రుణమాఫీ వర్తిస్తుందని జిల్లా కలెక్టర్ శశాంక అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ.. ఈ పథకం ద్వారా రైతు కుటుంబానికి రూ.99,999 రుణమాఫీ జరుగుతుందన్నారు.

# ఆ 'ఓపి'కి ఇక చెల్లు చీటి ..

మొదటి పేజీ తరువాయి

**ఇంతవరకు ఉన్న విధానం...**

సాధారణంగా చికిత్స కోసం ఎవరైనా ప్రభుత్వ ఆస్పత్రికి వచ్చినపుడు ఓపి చీటి తీసుకోవలసి ఉంటుంది. అందులో చూపించిన మేరకు రోగి ఆరోగ్య సమస్య ఆధారంగా సంబంధిత విభాగాలలో వైద్య సేవలు అందుతాయి. ఇవన్నీ మాన్యువల్‌గానే జరుగుతాయి. రోగికి సంబందించిన వివరాలు, ఆరోగ్య సమస్య, సిఫార్సు చేసిన వైద్యపరీక్షలు, తర్వాత రావాల్సిన సమయం, వైద్యం, ఆరోగ్య సమాచారం కాగితాల్లోనే ఉంటుంది. ఆస్పత్రికి వచ్చిన ప్రతిసారీ దీన్ని తీసుకువస్తే దాని ఆధారంగా వైద్యం అందుతుంది. రికార్డు తీసుకురాకున్నా లేదా పోయినా మళ్లీ ఓపి తీసుకొని వైద్య సేవలు పొందాల్సి ఉంటుంది.

**కొత్త విధానంలో..**

మొదటిసారి ఆస్పత్రికి వైద్యానికి వచ్చిన వ్యక్తి వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేస్తారు. ఒకసారి నమోదు చేసుకున్న తర్వాత రోగికి సంబంధించి ఒక సిఆర్ నెంబర్ జనరేట్ అవుతుంది. ఆ వ్యక్తి ఎపుడు ఆసపత్రికి వచ్చినా ఈ నెంబర్ ద్వారా వైద్యసేవలు అందుతాయి. రోగికి సంబంధించిన వివరాలన్నీ ఆన్‌లైన్‌లో ఉంటాయి. ఆ వ్యక్తి తర్వాత ఆస్పత్రికి వస్తే ఆధార్ లేదా సిఆర్ నెంబర్ నమోదు చేస్తే రోగికి సంబంధించిన పూర్తి రికార్డ్ వైద్యులకు అందుబాటులోకి వస్తుంది. దీంతో ఆ వ్యక్తి గతంలో ఎలాంటి సమస్యతో వచ్చారు. ఎవరు చికిత్స చేశారు. ఎలాంటి చికిత్స అందించారు వంటి వివరాలు స్పష్టంగా తెలుస్తాయి. తదుపరి ఎలాంటి వైద్యం అందించాలనే అంశంలో వైద్యుడికి స్పష్టత వస్తుంది. వేరే ప్రభుత్వ ఆస్పత్రికి వెళ్లినా ఈ వివరాలన్నీ అందుబాటులో ఉండటం వల్ల చికిత్స సులువు అవుతుంది. రోగి వేలిముద్రతో కూడా వివరాలు అందుబాటులోకి వస్తున్నాయి. రెండవసారి ఆసపత్రికి వచ్చినపుడు ఆధార్ సంఖ్య నమోదు చేసి ఆన్‌లైన్ ఓపి ఇస్తారు. ఈ-సుశ్రుత్ హాస్పటల్ మేనేజ్‌మెంట్ ఇన్‌ఫర్మేషన్ సిస్టంలో వైద్య రికార్డులు అన్నీ అనుసంధానమై ఉంటాయి. ఆస్పత్రుల్లో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కంప్యూటర్‌ల ద్వారా ఓపి వివరాలు నమోదు చేస్తున్నారు.

**ప్రయోజనాలెన్నో ..**

ఇక మాన్యువల్ రికార్డులతో పడి ఉండదు. ఎవరైనా రెండవసారి ఆస్పత్రికి వచ్చినపుడు జాప్యం లేకుండా వైద్య సేవలు అందుతాయి. చికిత్స, వైద్యం, మందుల వివరాలను ఎపుడు కావాలన్నా పరిశీలించుకోవచ్చు. ఏ ప్రభుత్వ ఆసపత్రిలోనైనా ఈ రికార్డు అందుబాటులో ఉంటుంది. ఒకసారివివరాలు నమోదు చేసుకుంటే ఇక ప్రతిసారీ నమోదు చేసుకోవలసిన అవసరం ఉండదు. ఈ-సుశ్రుత్ యాప్‌లో వివరాలు ఉండటంతో వైద్యులు ఎలాంటి చికిత్స అందిస్తున్నారు అనేది ఆసపత్రి సూపరిండెంట్, ఇతర ఉన్నత వైద్యులు పర్యవేక్షించేందుకు అవకాశం ఉంటుంది.

**రద్దీ తగ్గించడంపై దృష్టి సారించాం..**

రాష్ట్రంలోని జిల్లా ఆస్పత్రుల్లో ఆన్‌లైన్ ఓపి విధానం అమలు చేస్తున్నట్లు డిఎంహెచ్‌ఓ కొండల్‌రావు తెలిపారు. వైద్య విధానపరిషత్ పరిదిలో ఇతర ఆస్పత్రుల్లో కూడా ఈ సేవలు విస్తరిస్తున్నట్లు తెలిపారు. ఆన్‌లైన్ రికార్డుతో సత్వరం మెరుగైన సేవలు అందించేందుకు మార్గం సుగమం అవుతుంది. మొదటి సారి నమోదు సమయంలో ఓపి వద్ద కొంత రద్దీగా ఉంటుంది. ఈ రద్దీని తగ్గించడంపై దృష్టి సారించాం అని వెల్లడించారు.

# ఈస్ట్‌కోస్ట్ రైలులో పొగలు

(మొదటి పేజీ తరువాయి..)

వెంటనే రైల్వే సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకొని రైలులో వస్తున్న పొగలను అదుపులోకి తెచ్చారు. దీనంతటికి ప్రయాణికుడే కారణమని అంటున్నారు. రైలు మహబూబాబాద్ స్టేషన్ దాటి కొంతదూరం వెళ్లాక ఒక ప్రయాణికుడు చైన్‌లాగి వదిలేయగా కొంతదూరం వెళ్లిన తర్వాత బ్రేకులు పట్టేయడంతో ఒక్క సారిగా ట్రైన్‌లో పొగలు వచ్చాయి. చైన్ లాగిన వ్యక్తి పరారీలో ఉన్నాడు. రైల్వే అధికారులు విచారణ చేస్తున్నట్లు సమాచారం.

# కవి జయరాజ్‌కు కాళోజీ అవార్డు

(మొదటి పేజీ తరువాయి..)

ఈ నెల 9న శ్రీ కాళోజీ నారాయణరావు జయంతి ఉత్సవాల సందర్భంగా నిర్వహించే అధికార కార్యక్రమంలో జయరాజ్‌కు కాళోజీ అవార్డును అందజేయనున్నారు. ఈ అవార్డు ద్వారా 1,01,116 నగదు రివార్డును, జ్ఞాపికను అందించి శాలువాతో సత్కరించనున్నారు. ఉమ్మడి వరంగల్, నేటి మహబూబాబాద్ జిల్లాకు చెందిన జయరాజ్ చిన్ననాటి నుంచే ఎన్నో కష్టాలు అధిగమించి కవిగా పేరు తెచ్చుకున్నారు. పేద దళిత కుటుంబానికి చెందిన జయరాజ్ వివక్ష లేని సమ సమాజం కోసం తన సాహిత్యాన్ని సృజించారు. బుద్ధుని బోధనలకు ప్రభావితమై డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రచనలతో స్ఫూరినత పొందారు. తెలంగాణ ఉద్యమ కాలంలో పల్లె పల్లెనా తిరుగుతూ తన ఆట, పాట, గానం ద్వారా ప్రజల్లో తెలంగాణ సాంస్కృతిక ఉద్యమ భావాజాలాన్ని రగిలించిన ప్రజాకవిగా జయరాజ్ కృషి చేశారు. ప్రకృతి గొప్పతనాన్ని వర్ణిస్తూ, పర్యావరణ పరిరక్షణ కోసం పలు పాటలు రచించారు. మనిషికి, ప్రకృతికి ఉన్న అవినాభావ సంబంధాన్ని తన సాహిత్యం ద్వారా సున్నితంగా విశ్లేషించారు. ఈ మేరకు వారు ముద్రించిన పలు పుస్తకాలు ప్రజాధరణ పొందాయి.

# వైభవంగా పోచమ్మ బోనాలు

**పరకాల,ప్రభాతవార్త:**

పరకాల పట్టణంలో పోచమ్మ బోనాలు బుదవారం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి భక్తులు నైవేద్యం సమర్పించారు. జంతుబలిచ్చి తమ మొక్కులను తీర్చుకున్నారు. ఉదయం నుంచే వందలాది మంది అమ్మవారి దర్శనం కోసం భక్తులు భారులు తీరారు. అయితే ఈ సంవత్సరం భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా మున్సిపాలిటి సభ్యులు వివిద సదుపాయాలు కల్పించారు. పోచమ్మను దర్శించుకోవడానికి బీసీ కాలనీ, ఆకువాడ, రాంనగర్ వాసులు తరలివచ్చారు. ఇంటికో బోనం చొప్పున మహిళలు తీసుకువచ్చి ఒక్క చోట కలిసి బోనాలను ఊరేగింపుగా పోచమ్మ ఆలయం వద్దకు తీసుకువచ్చి మొక్కులు చెల్లించుకున్నారు అమ్మవార్లను కోరికలు కోరుకున్నారు. అంతే కాకుండా ప్రత్యేక వాలంటీర్లను కూడా నియమించామని బోనాల నిర్వాహకులు జంతు బలులు ఇచ్చే ప్రాంతాల్లో తగిన పారిశుద్యం ఉండేలా తగిన జాగ్రత్తలు తీసుకున్నామని తెలిపారు. గతంలో అమ్మవార్ల దర్శనం కోసం అమ్మవార్ల అలయ ప్రాంగణంలో గంటల తరబడి బారులు తీరేవారు. ఈ సారి ఈ సమస్య నుంచి విముక్తి లబించిందని భక్తులు హర్షం వ్యక్తం చేశారు.



# జనగామలో అట్టహాసంగా ఉపాధ్యాయ దినోత్సవం



**జనగామ, సెప్టెంబరు 6 ప్రభాతవార్త :**

వాసవిక్లబ్, వనితా క్లబ్ గ్రేటర్ జనగామ ఆధ్వర్యంలో అట్టహాసంగా ఉపాధ్యాయ దినోత్సవం స్థానిక వైఎస్ఆర్ లయన్ భవన్‌లో మంగళవారంరాత్రి అట్టహాసంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గోల్డెన్ స్టార్ కెసిజీఎఫ్ గార్లపాటి సంతోష్‌కుమార్, ఇంటర్నేషనల్ అడిషనల్ ట్రెజరర్ హాజరు కాగా, కార్యక్రమాన్ని ఉద్దేశించి వనిత క్లబ్ గ్రేటర్‌జనగామ అధ్యక్షురాలు డాక్టర్ మాదంశెట్టి వరూధిని మాట్లాడుతూ ప్రపంచంలో గురువుకి మంచిస్థానం ఉందనికొనియాడారు. ముఖ్య అతిథి మాట్లాడుతూ వనితక్లబ్ జనగామ, వాసవి క్లబ్ జనగామ వారు చేసునతన్న సేవలు అద్భుతం అని, పదిహేనుమంది ఉపాధ్యాయులను సన్మానం చేయడంతోపాటు ప్రస్తుతం జిల్లాలో టాప్ టెన్‌లో ఈరెండు క్లబ్‌లు ఉన్నాయని తెలిపారు. కార్యక్రమంలో గట్టు వెంకటేశ్వర్లు, గట్టు రాధాకృష్ణ, గంగిశెట్టి అనూజ, పడకంటి రవీందర్, పులిగిల్ల నాగమణి, డా.గంగిశెట్టి ప్రమోద్‌కుమార్, నూతన్‌కుమార్, రెండుక్లబ్ సభ్యులు, సభ్యురాలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**వాసవి వనిత క్లబ్ గెలక్సీ జనగామ వారి ఆధ్వర్యంలో జర్నలిస్ట్ డే సెలబ్రేషన్..:**

వాసవి వనిత క్లబ్ గెలక్సి జనగామ వారి ఆధ్వర్యంలో జర్నలిస్ట్ డే సెలబ్రేషన్ సందర్భంగా వివిధపత్రిక విలేరులను సంతోషంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వాసవి వనిత క్లబ్ గెలాక్సి ప్రెసిడెంట్ తొడుపునూరి కవిత, ట్రెజరర్ వంగపల్లి వనిత, బిందు, రమ్య, వాసవి గెలాక్సీ సెక్రటరీ తొడుపునూరి ప్రసాద్, వంగపల్లి చంద్రశేఖర్, గట్టు శ్రీను, ఒరుగంటి నటరాజ్ పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరిన సర్వాయి చిట్యాల సర్పంచ్



**కన్నాయిగూడెం ప్రభాతవార్త:** బుధవారం ములుగు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కన్నాయిగూడెం మండలంలోని సర్వాయి చిట్యాల గ్రామసర్పంచ్ ఆలం శారద చిరంజీవితో పాటు వార్డు మెంబర్ సోయం లక్ష్మయ్య, ఆలం వెంకటేష్, సుధాకర్, బంధం జయరాజు, ఆలం మహేష్, కంఠం రాఘవులు, కంఠం శైలజ, స్వర్ణలతలు సీతక్క సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన కాంగ్రెస్ పార్టీ జాతీయ మహిళా ప్రధాన కార్యదర్శి, ములుగు ఎమ్మెల్యే సీతక్క ఈ సందర్భంగా మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి రావడం కోసం ఒక్క అవకాశం తెలంగాణ ప్రజలు ఇవ్వాలని సీతక్క అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఎండి. అప్సర్ పాషా, మండల ఇంచార్జి జాడి రాంబాబు, ములుగు మండల వర్కింగ్ కమిటీ అధ్యక్షులు నల్లెల భరత్‌కుమార్, ములుగు పట్టణ అధ్యక్షులు చింత నిప్పుల బిక్షపతి, ఎస్సీ మండల అధ్యక్షులు సునార్కనని రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్‌లో చేరికలు

**పెద్దవంగర, ప్రభాతవార్త:** మండలంలోని పొచంపల్లి, మోత్యతండాకు చెందిన బిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ మండలపార్టీ అధ్యక్షుడు ముద్దసాని సురేష్, కందూరు మదన్మోహన్‌రెడ్డిల ఆధ్వర్యంలో పాలకుర్తి నియోజకవర్గ నాయకురాలు హనుమాండ్ల ఝూన్సీరాజేందర్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. కాంగ్రెస్‌కు వచ్చిన వారిని కంటికిరెప్పలా కాపాడుకుంటూ వారికి అండగా ఉంటామన్నారు. కాంగ్రెస్‌లో చేరిన వారిలో బానోత్ కైక, భూక్యా పంతులు, సంతోష్, నవీన్, ప్రవీణ్, నరేష్, నర్సింహ, శ్రీను, నరేష్, దేవెందర్, సింధు, నరేష్ తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో మండల యూత్ అధ్యక్షుడు హరికృష్ణగౌడ్, యూత్ ప్రధాన కార్యదర్శి ఆవుల మహేష్, పట్టణ అధ్యక్షుడు వినోద్‌గౌడ్, భానోత్ భాస్కర్, సతీష్, నరేష్, పన్నీర్ వేణు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరు పోషకాహారంపై అవగాహన పెంచుకోవాలి

**పరకాల,ప్రభాతవార్త:**

ప్రతి ఒక్కరు పోషకాహారంపై అవగాహన పెంచుకొని సంపూర్ణ ఆరోగ్యంగా జీవించాలని ఐసిడిఎస్ సిడిపిఓ భాగ్యలక్ష్మి సూచించారు. పరకాల పట్టణంలోని రాజిపేట దళిత కాలనీ అంగన్వాడి కేంద్రంలో పోషణ మాసం కార్యక్రమాన్ని సూపర్వైజర్ హేమలత ఆద్వర్యంలో నిర్వహించారు. పోషక విలువలు గల ఆహార పదార్థాల గురించి వివరించారు. విటమిన్స్, ప్రోటీన్స్ తక్కువ ఖర్చుతో పోషక విలువలు ఏ ఆహార పదార్థాల్లో లభిస్తాయో గర్భిణీలకు, బాలింతలకు, తల్లులకు తెలియజేశారు. మహిళలు రక్తహీనత బారిన పడకుండా ఆకుకూరలు, కూరగాయలు సమృద్ధిగా తీసుకోవాలన్నారు. ఈ కార్యమ్రంలో భాగంగా సూపర్వైజర్ పుణ్యవతి, పోషన్ అబియాన్ బిక్షపతి, తల్లులు, బాలింతలు, గర్భిణీలు, బాలికలు, అంగన్వాడి టీచర్లు ఆయాలు పాల్గొన్నారు.



## వాహనాల తనిఖీలో రూ.21.50లక్షలు స్వాధీనం



స్టేషన్‌ఘన్‌పూర్, సెప్టెంబరు 6 (ప్రభాతవార్త) : స్టేషన్‌ఘన్‌పూర్ డివిజన్‌కేంద్రం లోని నేషనల్ హైవేపై వరంగల్ పోలీస్ కమిషనర్ ఎవి.రంగనాథ్ ఆదేశాల మేరకు స్టేషన్‌ఘన్‌పూర్ ఏసీపీ ఎస్ శ్రీనివాసరావు స్టేషన్‌ఘన్‌పూర్ రఘునాథపల్లి సీఐలు ఏ.రాఘవేందర్, ఎ.శ్రీనివాస్‌రెడ్డి, ఎస్ఐలు పోలీసు సిబ్బందితో కలిసి బుధవారం వాహనాలు తనిఖీ చేపట్టడం జరిగిందని ఏసీపీ శ్రీనివాసరావు తెలిపారు. ఈ క్రమంలో నల్గొండ జిల్లాకు చెందిన కళ్లెం నర్సిరెడ్డి అనే వ్యక్తి కారులో ఎలాంటి పత్రాలు లేకుండా తీసుకవెళ్లుతున్న రూ.9.50లక్షలు, అలాగే హన్మకొండ జిల్లా మడికొండకు చెందిన బత్తిని మోహన్, దువ్వ రాజానందం ఎలాంటి ఆధారాలు లేకుండా తీసుకవెళ్లుతున్న రూ.12లక్షలను సరైన ఆధారాలు లేని కారణంగా సీజ్ చేయడం జరిగిందని తెలిపారు. ఈ సీజ్ చేసిన డబ్బులను తదుపరి చర్యనిమిత్తం ఐటీ శాఖ అధికారులకు పంపించడం జరుగుతుందని ఏసీపీ తెలిపారు.

## ఉరివేసుకుని వ్యక్తి ఆత్మహత్య

తరిగొప్పుల, సెప్టెంబరు 6 (ప్రభాతవార్త) :



కుటుంబ సమస్యలతో బాధపడుతు మనస్తాపం చెందిన ఓ వ్యక్తి ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన అక్కరాజుపల్లి గ్రామంలో బుధవారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన కథనం ప్రకారం మండలకేంద్రంలోని అక్కరాజుపల్లి గ్రామానికి చెందిన మంచినీళ్ల కనకయ్య(45) అనే వ్యక్తి గత కొద్దిరోజులుగా ఆరోగ్య, ఆర్థిక సమస్యలతో బాధపడుతు బుధవారం తెల్లవారుజామున అందరు నిద్రిస్తున్న సమయంలో ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతుడి భార్య గత పదిసంవత్సరాలుగా కుటుంబ కలహాలతో దూరంగా ఉంటుందని, వీరికి కుమార్తె, కుమారుడు ఉన్నారని తెలిపారు. కుమార్తె వైష్ణవి ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసి దర్యాప్తు చేయడం జరుగుతుందని ఎస్ఐ నరేష్ తెలిపారు.

## ఆకస్మిక నిర్ణయాలు మానుకోవాలి

గూడూరు, సెప్టెంబర్ 6, (ప్రభాతవార్త

ఉపాధ్యాయుల ఐచ్ఛిక, సాధారణ, వివక్షర సెలవుల పట్ల తీసుకుంటున్న ఆకస్మిక నిర్ణయాలను ప్రభుత్వం మానుకోవాలని టిపిటిఎఫ్ మండల అధ్యక్ష, కార్యదర్శులు సోమ రవి, ఎండి మహబూబలీలు డిమాండ్ చేశారు. వర్షాల నేపథ్యంలో ఆకస్మిక సెలవుల ప్రకటన విషయంలో ప్రభుత్వం విద్యార్థులకు, తల్లిదండ్రులకు ఇబ్బందులు కలిగే విధంగా వ్యవహరిస్తున్నదన్నారు. రోజుల తరబడిగా వర్షాలు కురిసినపుడు ముందుగా ప్రభుత్వం సెలవులు ప్రకటించకుండా ఆకస్మికంగా ప్రకటిస్తుండడం వల్ల విద్యార్థులు వర్షంలో తడుస్తూ పాఠశాలలకు వచ్చి మళ్లీ తడుస్తూ ఇళ్లకు వెళ్లాల్సి వస్తున్నదన్నారు. బుధవారం నాటి ఐచ్ఛిక సెలవును కూడా గురువారానికి మారుస్తూ మంగళవారం రాత్రి పొద్దుపోయిన తర్వాత ప్రకటించారని అన్నారు. ఆత్మతతో సూర్యాపేట జిల్లాలో ఉపాధ్యాయ దంపతులు రోడ్డు ప్రమాదానికి గురి కాగా అందదులో ఒకరు మృతి చెందిన సంఘటన ఉపాధ్యాయ లోకాన్ని విషాదంలో ముంచిందన్నారు.

### అధికార ముసుగులో

# అక్రమ దందా ...?

**అడవిని కాపాడాల్సిన అధికారే అడ్డదారి తొక్కుతున్న వైనం**

**అడ్డుకోవాల్సిన అధికారే అక్రమాలకు కేరాఫ్ అయ్యాడు..!**





ఏటూర్‌నాగారం, సెప్టెంబర్ 06, (ప్రభాతవార్త): ఏటూర్‌నాగారం మండల కేంద్రంలో నార్త్‌రేంజ్ అటవీ శాఖ అధికారి అద్దెకు ఉంటున్న ఇంటి వద్ద అక్రమంగా నిల్వ చేసిన టేకు కలప దుంగలు వెలుగులోకి రావడంతో సదరు అధికారి ఆగమేఘాల మీద టేకు కలపను క్రింది స్థాయి సిబ్బందితో వెనువెంటనే తరలించిన సంఘటన బుధవారం వెలుగుచూసింది. ఉన్నతమైన పదవిలో ఉంటూ అధికారాన్ని అడ్డు పెట్టుకొని అక్రమ దందాకు పాల్పడుతున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. అడవిని కాపాడాల్సిన అధికారే అడవిని నరికేందుకు ప్రోత్సహిస్తున్నాడని పలువురు చర్చించుకుంటున్నారు. సదరు అధికారి అధికారమనే అండదండలతో అక్రమ టేకు దుంగలను కన్నాయిగూడెం మండలంలోని భూపతిపూర్ నుండి తెప్పించుకున్నట్లు విశ్వసనీయ సమాచారం. తాను అద్దెకు ఉంటున్న ఇంటి వద్దనే టేకు దుంగలను నిల్వ చేసి యంత్రాల సహాయంతో కార్పెంటర్లను ఇంటికి పిలిపించి కర్రను కట్ చేయించి అక్రమ రవాణాకు పాల్పడుతున్నట్లు పలువురు ఆరోపిస్తున్నారు. డిపార్ట్‌మెంట్‌లో అన్నీ తానై కాంట్రాక్టర్ అవతారమెత్తి పనులు చేస్తూ అక్రమ ధనార్జనకు పాల్పడుతూ లక్షలలో కూడకడుతున్నట్లు పలువురు చర్చించుకుంటున్నారు. అద్దె ఇంటి వద్ద టేకు కలప దుంగలు ఉన్నాయన్న సమాచారం బయటకు పొక్కడంతో వెనువెంటనే సదరు అధికారి ట్రాలీ గూడ్స్ ఆటోలో వేరు చోటుకు తరలించి చేతులు దులుపుకున్నట్లు సమాచారం. అధికారి ఇంటి వద్ద ఉన్న టేకు దుంగలకు ఎలాంటి లాట్ నెంబర్లు లేకపోవడంతో పలు అనుమానాలకు తావిస్తోంది. ఇంత జరుగుతున్నా అటవీశాఖ ఉన్నతాధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. ప్రభాత వార్త రేంజ్ అ ధికారిని వివరణ కోరేందుకు ఫోన్ చేస్తే అందుబాటులో లేనట్లుగా తెలుపుతుంది. ఏది ఏమైనా అడవిని కాపాడిల్సిన అధికారే అడవిని భక్షించడం విడ్డూరంగా ఉంది. అక్రమ కలప రవాణాలో సదరు అధికారి కేరాఫ్ అడ్రస్‌గా మారాడని పలువురు చర్చించుకుంటున్నారు.

## నేరాలు-దారుణాలు

## షీ టీం ఆధ్వర్యంలో బాలికలకు అవగాహన



ములుగు, సెప్టెంబర్ 6, (ప్రభాతవార్త) : జిల్లా ఎస్పీ గౌస్ ఆలం ఆదేశాల మేరకు ములుగు జిల్లా కేంద్రంలోని బ్రిలియంట్ స్కూల్ ఆవరణలో విద్యార్థులతో ములుగు జిల్లా షీ టీం అవగాహన కల్పించారు. ఫేస్ బుక్, వాట్సాప్, ఇన్‌స్టాగ్రామ్, వంటి వాటిలో ఎవరు కూడా వ్యక్తిగత ఫోటోలు పెట్టవద్దని తెలిపారు. ప్రస్తుత రోజుల్లో మీడియా ఆప్స్ ద్వారానే మోసగాళ్లు వ్యక్తిగత ఫోటోలు సమాచారం ఉంచవద్దని సూచించారు. మోసగాళ్లు వ్యక్తిగత సమాచారం సేకరించి ఫోటోలు మార్ఫింగ్ చేసి బాలికలను బ్లాక్ మెయిల్ చేస్తున్నారని అన్నారు. ప్రస్తుత సమాజంలో జరుగుతున్న నేరాలు వంటి అంశాలపై విద్యార్థులకు తెలిపారు. మనుషుల అక్రమ రవాణ, బాల్య వివాహాలు, శ్రమ దోపిడి, పోలీసుల సహాయం కోసం 100 డయల్ చేయడం, చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ 1098 కు సమాచారం ఇవ్వాలని కోరారు. ఈ కార్య క్రమంలో ఏఎస్ఐ యాదగిరి, హెడ్ కానిస్టేబుల్ రామయ్య, మధు, మహిళా కానిస్టేబుల్ చైతన్య, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## ధర్మజాగరణ సమితి ఆధ్వర్యంలో శ్రీ కృష్ణాష్టమి

**మన సంస్కృతి, సాంప్రదాయాలు గొప్పవి**

**ములుగు జిల్లా ఎస్పీ గౌస్ ఆలం**



ములుగు, సెప్టెంబర్ 6, (ప్రభాతవార్త) : భారతీయ సంస్కృతి, సాంప్రదాయాలు ఎంతో గొప్పవని, సాంస్కృతిక కార్యక్రమాలతో చిన్నారుల్లో సృజనాత్మకత ఎంతో అభివృద్ధి చెందుతుందని జిల్లా ఎస్పీ గౌస్ ఆలం అన్నారు. ధర్మజాగరణ ఉత్సవ సమితి అధ్యక్షుడు గండ్రకోట కుమార్ ఆధ్వర్యంలో శ్రీకృష్ణ జన్మాష్టమిని పురస్కరించుకొని బుధవారం ములుగు లీలా గార్డెన్‌లో బాలగోకులం నిర్వహించారు. భిన్నత్వంలో ఏకత్వంలా ప్రజలు కలిసి మెలిసి జీవించడం కేవలం భారతదేశంలోనే ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిట్స్, సెయింట్ ఆంథోనీస్, సన్ రైజర్స్, సాధన, శ్రీ అరవింద, లిటిల్ ఫ్లవర్, జోహార్ స్కూల్ చిన్నారులతో శ్రీ కృష్ణుడు, గోపికల వేషధారణలతో వందలాది మంది చిన్నారులు ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు మంచి విద్యాబోధన చేస్తూ వారి అభ్యున్నతికి పాటుపడుతున్న స్కూల్ యాజమాన్యాలను ఎస్పీ అభినందించి, మెమొంటోలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సామాజిక కార్యకర్తలు కనుకల చంద్రారెడ్డి, లింగంపల్లి నవనీతరావు, అంబీర శ్రీకాంత్, మనోహర్ రావు, బద్దం సుదర్శన్ రెడ్డి, స్కూల్ ప్రిన్సిపాల్స్ జాయిద్, రజనీకాంత్, కందాల రమేష్, పెట్టెం రాజు, కర్రా రాజేందర్ రెడ్డి, అక్కల సతీష్, సురేందర్ రెడ్డి, గిరిగాని కవిత, కృష్ణ, ధర్మజాగరణ సమితి సభ్యులు నగరపు రమేష్, రవిరెడ్డి, రామగిరి శ్రీనివాస్, వేముదుల సుమన్, కొత్తపల్లి బాబూరావు తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలు పరిష్కరించాలంటూ మోకాళ్లపై నిరసన

**సమగ్ర శిక్షా ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి**

**ఉద్యోగ భద్రత కల్పించి రూ.10 లక్షల భీమా చేయాలి**

**సమగ్ర శిక్షా ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు భాస్కర్ రెడ్డి**

ములుగు, సెప్టెంబర్ 6, (ప్రభాతవార్త) : జిల్లాలోని విద్యాశాఖ సమగ్ర శిక్షాలో ఒప్పంద ఉద్యోగుల రిలే ధర్నా, నిరసనలు మూడో రోజుకు చేరుకున్నాయి. తమ సమస్యలు పరిష్కరించాలంటూ బుధవారం మోకాళ్లపై నిరసన తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా సమగ్ర శిక్షా ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు చల్లా భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ సమగ్ర శిక్షా ఉద్యోగులందరినీ వెంటనే రెగ్యులర్ చేయాలని కోరారు. నిరసన కార్య క్రమానికి మద్దతుగా వచ్చిన జిల్లా సాధన సమితి అధ్యక్షులు ముంజాల బిక్షపతి మాట్లాడుతూ సిఎం కేసిఆర్ అసెంబ్లీ లో ప్రకటించిన విధంగా సమగ్ర శిక్షా ఉద్యోగులు అందరినీ పర్మినెంట్ చేయాలని తెలిపారు. ఉద్యోగ భద్రత కల్పించాలని, రూ. 10 లక్షల జీవిత భీమా చెల్లించాలని, రూ. 5 లక్షల ఆరోగ్య భీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. బిఎస్పీ జిల్లా అధ్యక్షులు శనిగరపు నరేష్ పాల్గొని మాట్లాడుతూ సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం సమగ్ర శిక్షా ఉద్యోగులందరికీ సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని తెలిపారు. మంగపేట కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మైలా జయరాం రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి తుడి భగవాన్ రెడ్డి, అధికార ప్రతినిధి అయ్యోరి జానయ్య, మండల వర్కింగ్ ప్రసిడెంట్ చెట్టిపల్లి వెంకటేశ్వర్లు, గెజిటెడ్ హెడ్మాష్టర్ల అసోసియేషన్ నుండి తౌటం రమేష్, ఇనుగాల సూర్యనారాయణ, వజ్జ తిరుపతిలు పాల్గొని మద్దతు తెలిపారు. ఈ



కార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షుడు భూరెడ్డి విష్ణు, ప్రధాన కార్యదర్శి సోమిడి కరుణాకర్, కోశాధికారి కుమార్ పాడియా, సభ్యులు అజ్మీర భరత్ అరుణ్ నాయక్, చిరంజీవి, యశోద, ఆదిలక్ష్మి, స్వాతి, స్వప్న, తిరుమల, ఏపిఒ సిస్టం అనలిస్టు, టెక్నికల్ పర్సన్, ఎంఐఎస్ కో ఆర్డినేటర్లు, డాటా ఎంట్రీ ఆపరేటర్లు, సీఆర్పీలు, కేజీబీవీ ఉద్యోగులు, పీటీఐలు, మెసెంజర్లు తదితరులు పాల్గొన్నారు.

## అప్పులబాధతో రైతు మృతి



మహబూబాబాద్ రూరల్, సెప్టెంబర్06, (ప్రభాతవార్త : అప్పులబాధతో ఓ రైతు మృతిచెందిన సంఘటన మండలంలోని నడివాడ గ్రామంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే.. నడివాడ గ్రామానికి చెందిన పెదగాని ఉపేందర్(40)తనకున్న 30గుంటల భూమిలో వ్యవసాయం చేయడంతోపాటు మరో 4ఏకరాల భూమిని కౌలుకు తీసుకొని వ్యవసాయం చేస్తున్నాడు. పంటలు సరిగా పండకపోవడంతో అప్పుల ఊబిలో కూరుకపోయాడు. దీంతో మనస్తాపం చెందిన ఉపేందర్ గడ్డిమందు త్రాగగా విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు హుటాహుటిన మహబూబాబాద్ ఏరియా ఆసుపత్రికి తరలించారు. వైద్యులు మెరుగైన చికిత్స కోసం వరంగల్ ఎం.జి.ఎంకు తీసుకెళ్లాలని కోరగా వారు ఎంజిఎంకు తీసుకెళ్లారు. అక్కడ చికిత్స పొందుతూ రైతు మరణించాడు. కాగా అతనికి భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు.

# ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉండేవారే పాత్రికేయులు

**-కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వేమునూరి ప్రభాకర్ రెడ్డి, ఎంపిపి పంతకాని సమ్మయ్య -కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా పాత్రికేయ దినోత్సవ వేడుకలు**

**కాటారం, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త**

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా పాత్రికేయ దినోత్సవ వేడుకలను కాంగ్రెస్ పార్టీ నాయకులు నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా, కాటారం మండల పాత్రికేయులను గుర్తించి వారికి శాలువాలు, పెన్నులతో పాటు మిఠాయిలు తినిపించి ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వేమునూరి ప్రభాకర్ రెడ్డి, ఎంపిపి పంతకాని సమ్మయ్య, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చీమల సందీప్‌లు మాట్లాడారు. పాత్రికేయ వృత్తి ఎంతో పవిత్రమైనదని, ఎన్ని ఒడిదుడుకులు ఎదురైనా వార్తల రూపంలో తెరపైకి తెచ్చి ఎన్నో సమస్యలను పరిష్కరించగలిగిన ఏకైక వ్యక్తి పాత్రికేయుడేనని వారు అన్నారు. ప్రభుత్వ వైఫల్యాలను గానీ, అభివృద్ధి కార్యక్రమాలు గానీ ఏదైనా వెనువెంటనే పత్రిక రూపంలో ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా ఉండేవారు పాత్రికేయులని అన్నారు. అలాంటి వ్యక్తులను కాంగ్రెస్ పార్టీ పక్షాన సన్మానించుకోవడం గర్వించదగిన విషయమని వారు పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో వారితో పాటు మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు, ఎంపిటీసీ జాడీ మహేశ్వరి-రమేష్, సర్పంచ్‌లు అంగజాల అశోక్ కుమార్, అజ్మీర రఘురాం నాయక్, కాంగ్రెస్



నాయకులు చీమల వెంకటస్వామి, కొట్టె శ్రీహరి, కుంభం రమేష్ రెడ్డి, చీమల రాజు, కొట్టె జనార్ధన్, కొట్టె ప్రభాకర్, పసుల మొగిలి, మేడిపల్లి కిరణ్, జాగరి శ్రీనివాస్, జాగరి రాజబాపు, రాజు నాయక్, సీనీయర్ పాత్రికేయులు, పాత్రికేయులు పాల్గొన్నారు.




## సంస్కృతి సాంప్రదాయాలను కాపాడుకోవాలి

**-కాటారం ఎంపిటీసీ-3 జాడీ మహేశ్వరి-రమేష్**

**-ఏ1 కేంబ్రిడ్జిలో అలరించిన శ్రీకృష్ణాష్టమి వేడుకలు**



**కాటారం, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త**

సంస్కృతి సాంప్రదాయాలను పరిఢవిల్లేలా మనమందరం కాపాడుకోవాలని కాటారం ఎంపిటీసీ-3 జాడీ మహేశ్వరి-రమేష్ అన్నారు. బుధవారం శ్రీకృష్ణాష్టమి వేడుకలను పురస్కరించుకొని ఏ1 కేంబ్రిడ్జి పాఠశాల యాజమాన్యం ఆధ్వర్యంలో శ్రీకృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపిటీసీ-3 జాడీ మహేశ్వరి-రమేష్ హాజరై మాట్లాడారు. ఈసందర్భంగా విద్యార్థినీ, విద్యార్థులు శ్రీకృష్ణుని, గోపికల వేషాధారణలో పాఠశాలకు వచ్చి అలరించారు. పాఠశాలలో ఒక పండగ వాతావరణంలా ఉట్టికొట్టే కార్యక్రమాన్ని నిర్వహించారు. వేడుకల్లో విజేతగా నిలిచిన వారికి బహుమతులను ప్రధానం చేశారు. అనంతరం విద్యార్థులు శ్రీకృష్ణ గోపికల వేషాధారణలో చేసిన నృత్యాలు చూపరులను ఆకట్టుకున్నాయి. ఈకార్యక్రమంలో పాఠశాల నిర్వాహకులు, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# కస్తూరిభాలో అలరించిన కృష్ణాష్టమి వేడుకలు

**కాటారం, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త**

ఉపాధ్యాయ దినోత్సవం, శ్రీకృష్ణాష్టమి వేడుకలను పురస్కరించుకొని కాటారం కస్తూరిబా గాంధీ బాలికల గురుకుల పాఠశాలలో ఘనంగా నిర్వహించుకున్నారు. సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాల వేసి పూజించారు. ప్రిన్సిపాల్, ఉపాధ్యాయినీలందరినీ విద్యార్థినీలు సన్మానించారు. గురువుల గొప్పతనాన్ని వర్ణిస్తూ విద్యార్థినీలు పాటు పాడి నృత్యాలు చేశారు. అనంతరం ముందస్తు కృష్ణాష్టమిలో భాగంగా విద్యార్థినీలు శ్రీకృష్ణ గోపికల వేషాధారణలో అలరించారు. ఉట్టి కొట్టే కార్యక్రమాన్ని ఘనంగా



నిర్వహించారు. శ్రీకృష్ణ గోపికల నృత్యాలు ఆకట్టుకున్నాయి. అదేవిధంగా ప్రిన్సిపాల్ చల్ల సునీత రచించిన గురువు గారి గొప్పతనం అనే పాటను ప్రిన్సిపాల్, ఉపాధ్యాయినీలు ఆలపించారు. ఈసందర్భంగా ప్రిన్సిపాల్ చల్ల సునీత మాట్లాడుతూ..గురువుల గొప్పతనాన్ని గురించి, శ్రీకృష్ణాష్టమిని గురించి వివరించారు. కార్యక్రమంలో ప్రత్యేక కృషి చేసిన పిఇటీ రాజేశ్వరిని, విద్యార్థినీలను ముస్తాబు చేసిన ఉపాధ్యాయురాలు కవితను ప్రిన్సిపాల్ సునీత అభినందించారు. ఈకార్యక్రమంలో ప్రిన్సిపాల్ చల్ల సునీత, ఉపాధ్యాయినీలు సుజాత, రాజ మణి, విజయ, కవిత, రాజేశ్వరి(పిఇటి), నళిని, స్వప్న, రజిత, అరుణ, నజియా, మణిమాల, శిరీష, లక్ష్మీ, శ్రీలత, సరిత, ఏఎన్ఎం లక్ష్మీ, విద్యార్థినీలు పాల్గొన్నారు.

## సువిద్యలో ఘనంగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలు

**కాటారం, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త**




కాటారం మండల కేంద్రంలోని సువిద్య ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో శ్రీ కృష్ణాష్టమి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించుకున్నారు. శ్రీ కృష్ణుడి జయంతిని పురస్కరించుకొని పాఠశాలలో విద్యార్థులు శ్రీకృష్ణుని, గోపికల వేషాధారణలతో నృత్యాలు చేసి చూపరులను ఆకట్టుకున్నారు. బాలబాలికలు వివిధ వేషాధారణల్లో పాఠశాలకు వచ్చారు. అనంతరం పాఠశాలల్లో ఉట్టి కొట్టే కార్యక్రమాన్ని నిర్వహించారు. పాఠశాలకు చెందిన మహేందర్ ఉట్టి కొట్టే కార్యక్రమంలో పాల్గొని బహుమతి గెలుచుకున్నాడు. ఈకార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ కొట్టె శ్రీశైలం, ప్రిన్సిపాల్ జ్యోతి, ఉపాధ్యాయులు మహేష్, సదానందం, ఉపాధ్యాయురాళ్లు మౌనిక, సోని, లక్ష్మీ ప్రసన్న, జి.మౌనిక, సౌమ్య, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శలో అలరించిన కృష్ణాష్టమి వేడుకలు

**కాటారం, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త**

కాటారం మండలకేంద్రంలోని ఆదర్శ హైస్కూల్‌లో బుధవారం నిర్వహించిన కృష్ణాష్టమి వేడుకలు అలరించాయి. చిన్నారులు గోపికలు, శ్రీకృష్ణుడి వేషాధారణలతో ఆకట్టుకున్నాయి. ఉట్టికొట్టే కార్యక్రమంలో చిన్నారులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈసందర్భంగా విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఈకార్యక్రమంలో ఛైర్మన్ జనగామ కరుణాకర్ రావు, ప్రిన్సిపాల్ జనగామ కృషిత, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## ఆకట్టుకున్న శ్రీకృష్ణాష్టమి వేడుకలు

**మహాముత్తారం, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త**



మహాముత్తారం మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో శ్రీకృష్ణాష్టమి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. చిన్నారులు శ్రీకృష్ణుని, గోపికల వేషాధరణలలో చూపరులను ఆకట్టుకున్నారు. అదేవిధంగా ములుగుపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రంలో అంగన్‌వాడీ టీచర్ల ఆధ్వర్యంలో కృష్ణాష్టమి వేడుకలను నిర్వహించారు. ఉట్టికొట్టే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో ములుగుపల్లి సర్పంచ్ దూలం మల్లయ్య గౌడ్, ఉపసర్పంచ్ దయ్యాల మీనా-బాపు, అంగన్‌వాడీ టీచర్లు ప్రమీల, స్వప్న, రాజ సమ్మక్క, లక్ష్మీ, ఆయాలు, చిన్నారులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి పరామర్శ

**మహాముత్తారం, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త**



మండలంలోని స్థంభంపల్లి గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ యూత్ నాయకుడు పసుల నరేష్ నానమ్మ పసుల మల్లమ్మ ఇటీవలె మరణించగా వారి దశదిన కర్మకు హాజరై వారి కుటుంబాన్ని బిఆర్ఎస్ నాయకులు పరామర్శించి ఓదార్చారు. మృతురాలి కుటుంబానికి బిఆర్ఎస్ పార్టీ అన్ని విధాలుగా అండగా ఉంటుందన్నారు. ఈపరామర్శలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు కల్వచర్ల రాజు, మహాముత్తారం ఎంపిటీసీ శ్రీపతి సురేష్, కాళేశ్వర ముక్తీశ్వర దేవస్థాన డైరెక్టర్ మెండ వెంకటస్వామి, మండల మహిళా అధ్యక్షురాలు లింగమల్ల రమాదేవి, జాడి రాజబాబు, భోగం జనమూర్తి, జాడి రాజయ్య, బౌతు బాలమల్లు, బోతు పోచమల్లు, కట్ల మడిగరాజు, రాజనాల శంకర్, మెరుగు సడువలి, లచ్చయ్య, రామయ్య తదితరులు పాల్గొన్నారు.

## వివేకానందలో విరిసిన బృందావనం

**-ఘనంగా ముందస్తు కృష్ణాష్టమి వేడుకలు**



**కాటారం, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త**

శ్రీకృష్ణాష్టమి సందర్భంగా వివేకానంద ఉన్నత పాఠశాలలో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు జరిగాయి. బాలకృష్ణుని వేషాధారణలో, గోపికమ్మలుగా చిన్నారుల నృత్యాలు ఎంతగానో అలరించి ఆనందింపజేశాయి. కార్యక్రమంలో భాగంగా ఉట్టికొట్టే కార్యక్రమాన్ని విద్యార్థులు ఆనందోత్సాహాల మధ్య కన్నుల పండువగా జరుపుకున్నారు. యం.చరణ్ తేజ అనే విద్యార్థి ఉట్టికొట్టి ప్రథమ బహుమతి గెలుచుకోగా, పూజిత్ కృష్ణ ద్వితీయ, సాత్విక్ తృతీయ నగదు బహుమతులను గెలుచుకున్నారు. గోపికలుగా అక్షర, ఆద్య, జాడి తపస్వి, మధుప్రియ, ప్రియాంశీలు చక్కని వేషాధరణలో అలరించారు. హరే కృష్ణ హరే కృష్ణ.. కృష్ణ కృష్ణ హరే హరే నామస్మరణతో విద్యార్థులు తన్మయత్వంతో ఆడిపాడారు. వేషాధారులైన గోపికలను, చిన్నకృష్ణులను పాఠశాల ప్రిన్సిపాల్ వందన వలస వెంకటేశ్వర్లు విద్యార్థులను అభినందించారు.




# వీది వీదికి బెల్టుషాపులు తెరిచిన ఘనత కేసీఆర్‌కే దక్కింది



**హన్మకొండ, సెప్టెంబర్06, ప్రభాతవార్త**

రాష్ట్రంలో మిషన్ భగీరథ పేరుతో ఇంటింటికి మంచినీరు ఇస్తానని చెప్పి వీదివీదికి బెల్టుషాపులు తెరిచిన ఘనత సిఎం కేసీఆర్‌కే దక్కిందని జిల్లా బిజెపి మహిళ అధ్యక్షురాలు రావు పద్మ విమర్శించారు. బుధవారం గత 15రోజుల నుండి నీళ్లు రాక ఇబ్బంది పడుతున్న మహిళలతో కలసి ఖాళీ బిందెలతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఇక్కడి పాలకులు లికెజి, ప్యాకెజిలకు పరిమితమయ్యారని ద్వజమెత్తారు. స్థానిక ప్రజలు ప్రతి నెలా నీళ్లు రావడంలేదని రోడ్డెకుతున్నా పాలకుల్లో సోయిరావడం లేదని అన్నారు. రాష్ట్ర మంత్రి కేటిఆర్ వస్తున్నారనగానే రోడ్లను శుభ్రం చేస్తూ డివైడర్‌లకు రంగులు వేస్తున్నారని మంచినీటి సమస్య పరిష్కారం కోసం మరామత్తులు మాత్రం చేయడంలేదని మండిపడ్డారు. కాజీపేట ప్రజల మంచినీటి సమస్య పరిష్కరించకపోతే ఈ నెల 9న ప్రజలే ఖాళీ బిందెలతో కేటిఆర్‌కు స్వాగతం పలుకుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో చిర్ర నర్సింగగౌడ్, గుంటి కుమారస్వామి, కందగట్ల సత్యనారాయణ, చాంద్‌పాషా, రాజ్‌కుమార్, ఆకుల శ్రీకాంత్, గంధసిరి శ్రీకాంత్, శ్రావణ్‌యాదవ్, విజయ్, రాజు, రవితేజ, కమల్, శ్రీను, స్థానిక మహిళలు పాల్గొన్నారు.

# నాల్గవ రోజుకు చేరిన కేయూ రిలే నిరాహారదీక్షలు



**ఎడ్యుకేషన్ కేయూ, సప్టెంబరు 6 ప్రభాతవార్త :**

యూనివర్శిటీ కాంట్రాక్టు అధ్యాపకులను అందరిని రెగ్యులర్ చేయాలని ప్రభుత్వ డిగ్రీ కళ్శాశాల అధ్యాపకుల సంఘం కేయూ సెక్రటరీ అసిస్టెంట్ ప్రొ. డాక్టర్ ఎ.రమేష్ డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాలలో పనిచేస్తున్న 1445మంది కాంట్రాక్టు అధ్యాపకులందరిని రెగ్యులరైజ్ చేయాలని చెప్పి తెలంగాణ ఆల్ యూనివర్శిటీస్ కాంట్రాక్టు టీచర్స్ జేఏసీ చైర్మన్ డాక్టర్ శ్రీధర్‌కుమార్ లోధ్ డిమాండ్ చేశారు. బుధవారం కేయూలోని పరిపాలన భవనం ముందు టెంట్ వేసి నిరసన కార్యక్రమాన్ని తెలంగాణ ఆల్ యూనివర్శిటీస్ కాంట్రాక్టు టీచర్‌జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈసందర్భంగా జరిగిన సమావేశంలో శ్రీధర్‌కుమార్ లోధ్ మాట్లాడుతూ గత 128రోజులనుంచి వివిధ రకాలుగా ఆందోళన, పోరాటాలు చేస్తున్నాకానీ ప్రభుత్వం దిగరాకపోవడం మూలంగా గత్యంతరం లేని పరిస్థితుల్లో ఈ టెంట్ వేసి నిరసన తెలియ చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని, ఇప్పటికైనా ప్రభుత్వం ఆలోచించి యూనివర్శిటీలో పనిచేస్తున్న కాంట్రాక్టు అధ్యాపకులు అందరిని రెగ్యులరైజ్ చేయాలని చెప్పి పిలుపునిచ్చారు. యూనివర్శిటీ కాంట్రాక్టు అధ్యాపకులు డాక్టర్ చిర్ర రాజు మాట్లాడుతూ గతంలో ప్రభుత్వం విశ్వవిద్యాలయాలలో పనిచేస్తున్న కాంట్రాక్టు అధ్యాపకులను రెగ్యులరైజ్ చేయాలని చెప్పిందని ఆ హామీని నిలబెట్టుకోవాలని డిమాండ్‌చేశారు. ఈరోజు దీక్షలో స్వప్న, లక్ష్మీ, రాజన్‌బాబు కూర్చోగా కార్యక్రమంలో ఆర్డిప్రసాద్, జరుపుల చందులాల్, డాక్టర్ మధుకర్‌రావు, డా.వీణ, డాక్టర్ చీకటి శ్రీనివాస్, డాక్టర్ వీణ, డా.మధు, తూర్పాటి వెంకట్, మంజుల, సత్యజుల, వాణిశ్రీ, డా.కల్పన, డా.విజయ్‌కుమార్, రాజేష్‌రెడ్డి, దయాకర్, డాక్టర్ శ్రీదేవి, భాగ్యలక్ష్మీ, రేఖ, సౌజన్య తదితరులు పాల్గొన్నారు.

## ఆమరణ నిరాహార దీక్షకైనా సిద్ధం



**ఎడ్యుకేషన్ కేయూ, సెప్టెంబరు 6 ప్రభాతవార్త :**

కేయూ మొదటిగేటు వద్ద కేయూ విద్యార్థి నిరుద్యోగ జేఏసీ ఆధ్వర్యంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు గణపతి మాట్లాడుతూ విద్యార్థి నిరుద్యోగ ఉద్యమంలో ఇతర సమస్యల పరిష్కారంలో ముందు నడిచే కేయూ ముద్దుబిడ్డ ఉద్యమ నాయకుడు బీసీనేత సోల్తి కిరణనగౌడ్ కాంగ్రెస్‌పార్టీ పరకాల ఎమ్మెల్యే టికెట్ కేటాయించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాష్ట్రంలోని విద్యార్థి నిరుద్యోగ జేఏసీ కేయూ విద్యార్థి నిరుద్యోగ జేఏసీ ఇతర సంఘాలతో కలుపుకుని ఆమరణ నిరాహారదీక్షలు చేయడానికి కూడా సిద్ధమే అని హెచ్చరించారు. ఇప్పటికైనా జిల్లా నాయకత్వం రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ప్రదేశ్ ఎన్నికల కమిటీ పరకాల శాసనసభ స్థానం గురించి ఆలోచించి కేయూ ఉద్యమకారులకు కేటాయించే విధంగా చర్యలు తీసుకోవాలని వారు కోరారు. కార్యక్రమంలో రాజేందర్, అన్వేష్, కళ్యాణ్, విష్ణు, మనోజ్, వినోద్, కళ్యాణ్, కార్తిక్, లక్ష్మణ్, నటరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ అధ్యాపకులు మనోహర్‌కు ఘన సన్మానం



**ఎడ్యుకేషన్ కేయూ, సప్టెంబరు 6 ప్రభాతవార్త :**

కేయూ చరిత్ర విభాగ ఆచార్యులు ఆచార్య టి.మనోహర్ ఉత్తమ అధ్యాపకులుగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నుంచి సెప్టెంబరు 5వ తేదీన టీచర్స్‌డే సందర్భంగా హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, హోంశాఖ మంత్రి మహ్మద్ అలీ, వీసీ ఆచార్య తాటికొండ రమేష్ సమక్షంలో తీసుకున్న సందర్భంగా ఆచార్యులు కనకరత్నం, విశ్రాంత ఆచార్యులు కె.విజయబాబు, ఒప్పంద అధ్యాపకులు డాక్టర్ రాజ్‌కుమారన, డాక్టర్ ఎం.కృష్ణ, డాక్టర్ సుమంత్, డాక్టర్ రహీం, నరేందర్, నాగేశ్వర్‌రావు, సిబ్బంది, పరిశోధకులు, సన్మానించారు.

## యాదవులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి

**కేసముద్రం రూరల్, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త**

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన గొర్రెల పంపిణీ పథకాన్ని సద్వినియోగం చేసుకొని యాదవులు ఆర్థికంగా ఎదగాలని మండలంలోని కల్వల గ్రామ పార్టీ అధ్యక్షుడు లింగాల పిచ్చయ్య అన్నారు. బుధవారం లబ్ధిదారులకు మంజూరైన గొర్రెల యూనిట్‌లను పంపిణీ చేశాడు. పేదప్రజలకు అండగా నిలుస్తున్న సిఎం కేసీఆర్‌కు రాబోయే ఎన్నికల్లో అండగా ఉండి భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. మోడెం రవీందర్‌రెడ్డి, ఎదునూరి శ్రీనివాస్, భద్రాద్రి, దేవరబోయిన రాజు, కన్నా, రాంబాబు, వెటర్నరి డాక్టర్ విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## బిసిలు రాజకీయంగా చైతన్యవంతం కావాలి



**హన్మకొండ, సెప్టెంబర్06, ప్రభాతవార్త**

రాష్ట్ర జనాభాలో అత్యధిక జనాభా 55శాతం ఉన్న బిసిలు రాజకీయంగా చైతన్యవంతం కావాలని ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్ పిలుపునిచ్చారు. బుధవారం కుడా చైర్మన్ సంగంరెడ్డి సుందర్‌రాజ్‌యాదవ్ తో కలసి ఈ నెల 10న హైద్రాబాద్‌లోని సరూర్‌నగర్‌లో జరిగే బిసి సింహగర్జన సభ పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బిసిలు చట్టసభల్లో రిజర్వేషన్‌లు వచ్చే విధంగా కేంద్రప్రభుత్వంపై ఒత్తిడి తేవాలన్నారు. ఈ కార్యక్రమంలో బిసి సంక్షేమసంఘం రాష్ట్ర అధ్యక్షుడు బైరి రవికృష్ణగౌడ్, ఉమ్మడివరంగల్ జిల్లా అధ్యక్షుడు వడ్లకొండ వేణుగోపాల్‌గౌడ్, దాడిమల్లయ్యయాదవ్, ఎల్లయ్య, తాళ్ల సంపత్‌కుమార్, అశోక్, రవి, శ్రీనివాస్,యాదగిరి, రంజిత్, వీరేశం తదితరులు పాల్గొన్నారు.

## మార్కెట్‌లో వ్యాపారస్తుల దోపిడిని అరికట్టాలి



**హన్మకొండ, సెప్టెంబర్06, ప్రభాతవార్త**

వరంగల్ కూరగాయాల మార్కెట్‌లో జరుగుతున్న వ్యాపారస్థుల దోపిడిని అరికట్టాలని తెలంగాణ రైతుసంఘం జిల్లా అధ్యక్షుడు సోమిడి శ్రీనివాస్ కోరారు. బుధవారం సంబందిత వినతిపత్రాన్ని కలెక్టర్‌కు అందజేశారు. ఈ సందర్భంగా ప్రధాన కార్యదర్శి ఓదెల రాజయ్యతో కలసి ఆయన మాట్లాడుతూ.. నగరంలోని లక్ష్మిపురం కూరగాయాల మార్కెట్‌లో రైతులను నిలువుదోపిడి చేస్తున్న వ్యాపారులపై చర్యలు తీసుకోవాలన్నారు. ఆరుగాలం కష్టపడి రైతు పంట పండించి మార్కెట్‌కు తీసుకోస్తే వ్యాపారస్థులు ఇష్టారాజ్యంగా తక్కువ ధరలకు కొనుగోలు చేస్తున్నారని ఆరోపించారు. మార్కెట్‌లో దోపిడి చేస్తున్న కమీషన్ ఎజెంట్‌ల లైసెన్స్‌లు వెంటనే రద్దుచేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జండా అంబయ్య, పుచ్చకాయల బుచ్చిరెడ్డి, తిప్పారపు రాజు, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు



**ఎడ్యుకేషన్ కేయూ, సప్టెంబరు 6 ప్రభాతవార్త :**

హన్మకొండలోని షైన్ పాఠశాలలో బుధవారం శ్రీ కృష్ణాష్టమి సందర్భంగా వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా పాఠశాలలోని చిన్నారులు కృష్ణుడు, గోపికల వేషధారణలతో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి అలరించారు.

# వ్యవసాయ అధికారుల నిర్లక్ష్యంతో మోసపోయిన రైతులు

**చర్యలు తీసుకోవాలంటూ రైతుల పిర్యాదు**

**చెన్నారావుపేట సెప్టెంబర్ 6 ప్రభాతవార్త**

వ్యవసాయ అధికార్ల నిర్లక్ష్యానికి రైతులు మోసపోయిన సంఘటన మండలంలోని పాపయ్యపేట, బోజెరువు గ్రామాల్లో నెలకొంది. భాదితుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి.గత మార్చి నెలలో కురిసిన అకాల భారి వర్షాలకు మండలంలో మొక్కజొన్న, పత్తి,వరి పంటలు దెబ్బతిన్నాయి.ఇందుకు రాష్ట్ర ప్రభుత్వం ఎకరా కు 10 వేలు నష్ట పరిహారాన్ని ఇచ్చేందుకు హామీ ఇచ్చింది. దీంతో సంబంధిత వ్యవసాయ ఏఈవోలు గ్రామాల్లో దెబ్బతిన్న పంటలను పరిశీలించారు.ఇందుకు రైతులు తగిన ఆధారాలతో విన్నవించుకున్నారు.కాగ ఇటీవలే ప్రభుత్వం దెబ్బతిన్న పంటలకు పంట నష్ట



పరిహారం మంజూరు చేసింది.ఇందులో నష్టపోయిన రైతులకు పరిహారం మంజూరు కాకపోవడంతో ఆందోళనకు గురైయ్యారు,ఆరుకాలం కష్టపడి పంటలు సాగుచేస్తే అకాల వర్షాలతో పంటలు దెబ్బతిన్నాయని ఇందుకు ప్రభుత్వం అందించే పరిహారం అందకుండా పోయిందన్నారు.కాగ గుంట భూమిలేని పంటలు సాగు చేయని గ్రామంలో మరికొంతమందికి వేలాది రూపాయలు మంజూరు అయ్యాయని అన్నారు.

**చర్యలు తీసుకోవాలంటూ రైతుల పిర్యాదు**

కాగ ఏఈవోల తప్పిదంతో నష్ట పోయిన రైతులు బుధవారం మండల వ్యవసాయ కార్యాలయానికి చేరుకున్నారు.ఏఓ తో తమ గోడును వెళ్ల బుచ్చుకొని చర్యలు తీసుకోవాలంటూ పిర్యాదు చేశారు.ఏఈవో నిర్లక్ష్యం మూలంగానే తాము తీవ్రంగా నష్ట పోయామన్నారు.ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తే అధికారులు ఇలా చేస్తే సరికాదన్నారు.దీనిపై పూర్తి విచారణ చేపట్టి తమకు న్యాయం జరిగేలా చూడాలన్నారు.అనంతరం రైతులు పోలీసులకు, ఆర్డీవోలకు పిర్యాదు చేశారు.పిర్యాదు చేసినవారిలో రైతులు దస్రూనాయక్,బానోతు రెడ్యా,భూక్య ఈర్యా, భద్రు, చేరాలు ,గణేష్, నూనావత్ రాజేందర్,దంజ్యా,పంతులు, భాస్కర్ తదితరులు ఉన్నారు.

# ఘనంగా పోచమ్మతల్లి బోనాల పండగ

**నల్లబెల్లి సెప్టెంబర్ 6 ప్రభాతవార్త**

బుధవారం మండలంలోని అన్ని గ్రామాలలో పోచమ్మతల్లి బోనాల పండగ ఘనంగా జర్పుకున్నారు.మండలంలోని అన్ని గ్రామాలలో వేకువ జాము నుండి పోచమ్మతల్లి బోనాల పండుగ సంబందించిన సందడి నెలకొంది. మండల కేంద్రంలో భక్తులు శివసత్తులు బోనమెత్తి నృత్యం చేస్తూ పుర వీధులలో ఊరేగింపుగా పోచమ్మ తల్లి గుడి దగ్గరకు చేరుకొని బోనం సమర్పించడంతో పాటు అమ్మవారి గుడికి ఎదురుగా ఉన్న పోతరాజుకు కోళ్ళు, గొర్లు, మేకలను బలి ఇవ్వడంతో పాటు పోచమ్మతల్లి అమ్మవారు పసుపు కుంకుమ పానకం,కల్లు,తీపి అన్నం,చీర,రవిక,గాజులను సమర్పించుకున్నారు.ఒక్కసారిగా భక్తులు పోటేత్తడంతో దేవాలయ ప్రాంగణంలో జన సందోహం పెరిగింది.అనంతరం అమ్మవారిని దర్శించుకున్న భక్తులు పాడిపంట కాపాడమని



కోరుకుంటూ ఆయురారోగ్యాలతో మనస్పూర్తిగా అశీర్వదించమని అమ్మవారిని వేడుకున్నారు.

## పోషకాహారంతోనే పిల్లల ఎదుగుదల



**నల్లబెల్లి సెప్టెంబర్ 6 ప్రభాతవార్త**

తరచు పోషకాహారం అందిస్తూ ఉంటేనే పిల్లల ఎదుగుదలకు బాటలు వేసిన వాళ్లమవుతామని మండలంలోని ముచ్చింపుల తండా సర్పంచ్ రవళిత రామునాయక్ పేర్కొన్నారు.పోషకాహార వారోత్స వాలలో భాగంగా మండలంలోని ముచ్చింపుల తండా గ్రామంలో అంగన్వాడీ టీచర్ రాజమ్మ అధ్యక్షతన గర్భిణీ స్త్రీలకు తల్లులకు నిన్నారులకు పోషకాహారం పై అవగాహన కల్పించే కార్యక్రమం బుధవారం చేపట్టారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న సర్పంచ్ రవళిత మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందించే పోషకాలతో కూడిన ఆహారాలను తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో బాలింతలు తల్లులు చిన్నారులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## గొల్లపల్లిలో విజృంభిస్తున్న జ్వరాలు

**చెన్నారావుపేట సెప్టెంబర్ 6 ప్రభాతవార్త**



మండలంలోని గొల్లపల్లె గ్రామంలో రోజు రోజుకు జ్వరాలు విజృంభిస్తున్నాయని స్థానికులు పేర్కొంటున్నారు.గ్రామంలో గత కొద్దిరోజులుగా వ్యాదిన బారిన పడుతున్నారన్నారు. ఇటీవలె సుమారు 10 మంది డెంగ్యూ భారిన పడ్డారన్నారు.కొంతమంది ప్రయివేటు, మరికొంత మంది ప్రభుత్వ ఆసుపత్రిలో చేరారన్నారు. అంతేకాక మరికొంత మంది మంచంపట్టారన్నారు.కొంతకాలంగా గ్రామంలో సీజనల్ విజృంభిస్తున్నా ఇప్పటివరకు ఎలాంటి వైద్యశిభిరాలు నిర్వహించలేదన్నారు.దీంతో ప్రజలు అనారోగ్య బారిన పడి చికిత్స చేయించుకునే స్థోమత లేదన్నారు.దీనిపై ప్రభుత్వ వైద్యులు,సిబ్బంది తక్షణమే స్పందించాలని సర్పంచ్ బానోతు రమేష్ పేర్కొన్నారు.తమవంతు బాద్యతగా పారుశుధ్య నిర్వహణకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఇప్పటికైన సంబందిత అధికారులు సీజనల్ వ్యాదులను అరికట్టేనందుకు వైద్యశిభిరాలు నిర్వహించాలన్నారు.

## బీజేపీలో చేరునున్న ప్రహ్లాద్

**మాజీ మంత్రి చందూలాల్ కొడుకు ప్రహ్లాద్**

**బిజెపిలో చేరికకు రంగం సిద్ధం ఈ నెల 12**

**ముహుర్తం ఖరారు, హాజరుకానున్న కిషన్ రెడ్డి**

**ములుగులో భారీ బహిరంగ సభకు సన్నాహం**

**ములుగు, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త :**



ములుగు జిల్లాకు చెందిన మాజీ మంత్రి స్వర్గీయ అజ్మీర చందూలాల్ కుమారుడు డా. అజ్మీర ప్రహ్లాద్ బిఆర్ఎస్ పార్టీని వీడి బిజెపిలోకి చేరనున్నారు. ఇందుకోసం ఈ నెల 12 న ముహుర్తం ఖరారు చేసినట్లు బిజెపి పార్టీ వర్గాల ద్వారా తెలిసింది. డా. ప్రహ్లాద్ చేరిక కోసం ములుగు జిల్లా కేంద్రంలో భారీ బహిరంగ సభను ఏర్పాటు చేసి, అట్టహాసంగా కార్యక్రమం నిర్వహించనున్న సమాచారం, తెలంగాణ రాష్ట్రం మలిదశ ఉద్యమంలో కీలక భూమిక పోషించిన మాజీ మంత్రి స్వర్గీయ చందూలాల్ ములుగు రాజకీయాల్లో తనదైన గుర్తింపు పొందారు. ఆయన మీదున్న గౌరవంతో కేసిఆర్ రెండు సార్లు బిఆర్ఎస్ టికెట్ ఇచ్చి గౌరవించాడు. మొదటి సారి 2014 లో గెలువగా మంత్రి పదవి ఇచ్చాడు. రెండవ సారి 2018 లో జరిగిన ఎన్నికల్లో అందరిని కాదని సిఎం కేసిఆర్ ఆయనకు టికెట్ ఇవ్వగా సీతక్క మీద ఓటమి పాలయా ్యడు. ఇక అప్పటి నుండి బిఆర్ఎస్ పార్టీ కార్యక్రమాలకు ఆయన దూరంగా ఉండటం, పార్టీ శ్రేణులు సైతం ఆహ్వానించకపోవడం జరిగిందనే ప్రచారం జరిగింది. ఆ తరువాత చందూలాల్ అనారోగ్యం కారణంగా మరణించగా, ఇక అప్పటి నుండి డా. ప్రహ్లాద్ బిఆర్ఎస్ పార్టీతో అంటినట్లు ఉన్నప్పటికీ తన క్యాడర్‌ను కాపాడుకునేందుకు ఆయన స్వయంగా ములుగు జిల్లాలో వివాహాది శుభాకార్యక్రమాలకు, చావులకు హాజరుకావడం జరుగుతుండేది. ఈ నేపథ్యంలో అసెంబ్లీ ఎన్నికలు వస్తున్న నేపథ్యంలో ఆయన బిఆర్ఎస్ పార్టీ నుండి టికెట్ ఆశించగా ఆయనకు కాదని ములుగు జడ్పీ చైర్మన్ బడే నాగజ్యోతికి టికెట్ ఇవ్వడం జరిగింది. ఇక అప్పటి నుండి బిజెపి నాయకులైన ఈటెల రాజేందర్‌ను, గరికపాటి మోహన్ రావుతో పాటు బిజెపి పార్టీ అధిష్టానంతో టచ్‌లో ఉన్నాడు. గత ఇరవై రోజుల నుండి నియోజకవర్గంలో తిరుగుతూ తన క్యాడర్‌తో సమావేశాలు ఏర్పాటు చేసుకొని కార్యకర్తల సూచన మేరకు చివరగా బిజెపి పార్టీలోకి చేరేందుకు నిర్ణయం తీసుకున్నట్లు విశ్వసనీయ సమాచారం. ఈ నేపథ్యంలో ఆయన చేరికలో కొంత మంది ఆయనకు సన్నిహితంగా ఉండే బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు చేరతారా ? లేదా ? అనేది వేచి చూడాల్సి ఉంది.

నర్సంపేట వార్త

## నర్సంపేట పట్టణంలో గడపగడపకు కాంగ్రెస్ పార్టీ ప్రచారం



**నర్సంపేట సెప్టెంబర్ 6 ప్రభాతవార్త**

ఏఐసిసి సభ్యులు మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాలతో నర్సంపేట పట్టణం 24 వార్డులో బుధవారం గడపగడపకు కాంగ్రెస్ పార్టీ కార్యక్రమం మూడవ రోజు చెప్పడం జరిగిందని టీపీసిసి సభ్యులు పెండెం రామానంద్ తెలిపారు.పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బత్తిని రాజేందర్, కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్, కౌన్సిలర్ ఎలకంటి విజయ్ కుమార్, ఓబీసీ జిల్లా అధ్యక్షులు ఒర్సు తిరుపతి, పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నూనె పద్మ, కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మాదాసి రవి కుమార్, జిల్లా మహిళా ప్రధాన కార్యదర్శి ఇస్లావత్ పద్మ బాయ్, ముత్తినేని వెంకన్న,గొర్రె నవీన్, చిప్ప నాగ, క్రాంతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మోడి విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమించాలి : సీపీఎం



**నర్సంపేట సెప్టెంబర్ 6 ప్రభాతవార్త**

కేంద్ర ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ అధిక ధరలు నిరుద్యోగం ఉపాధి కుదింపుకు వ్యతిరేకంగా నిరసన కార్యక్రమం బుధవారం చేపట్టడం జరిగిందని పట్టణ కమిటీ సభ్యులు కందికొండ రాజు తెలిపారు. ఈ సంధర్భంగా ఆయన కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం పేదల నడ్డి విరిచే విధంగా నిత్యవసర ధరలను పెంచుతుందని ఆయన విమర్శించాలరు. కార్పోరేట్ వ్యాపార వర్గానికి మేలు చేసే పద్దతిలో కేంద్ర ప్రభుత్వం పాలన సాగుతుందని అన్నారు.ఈ నెల 1 నుండి 7 వ తేది వరకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాల నిరసిస్తూ సీపీఎం దేశవ్యాప్తంగా పోరాటాలు నిర్వహిస్తుందని అన్నారు. ఈ పోరాటంలో ప్రజలు ఆధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పట్టణ కమిటీ సభ్యులు కందికొండ రాజు,శాఖ కార్యదర్శి ఉదయ్‌గిరి నాగమణి,నాయకులు నక్కరాజు, వినోద్, యాకలక్ష్మి, మండల రాధిక,కొలువుల ప్రియాంక,అలవాల బాబు, జాన్సీ, తెలకపల్లి స్వప్న, సాధు స్వప్నసురేష్, కలకోటి అనీల్, బిట్ర స్వప్న, జగన్నాదం,కార్తిక్, ఎండి ఫరిద,ఎండీ మణి, నాడెం శారద,సబ్బాని రాజు,అన్నెబోయిన రాజు,పాషా,జెట్టి రాజు,కమల్,నెల్లూరి వెంకటేష్, కరుణాకర్, మౌనిక తదితరులు పాల్గొన్నారు.

# ములుగులో ఖరారు కాని బిజెపి, బిఎస్‌పి, టిడిపి అభ్యర్థులు

**బలమైన పార్టీలుగా బిఆర్ఎస్, కాంగ్రెస్‌లు**
**బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల ఖరారు**
**బిజెపిలోకి మాజీ మంత్రి చందూలాల్ కొడుకు?**
**ఆ పార్టీలోనే మాజీ మంత్రి జగన్నాయక్ కొడుకు**
**పోరిక ఉత్తం కుమార్ టికెట్ ఆశిస్తున్న వైనం**
**సీనియర్లు భూక్య జవహర్‌లాల్, అజ్మీర కృష్ణవేణి**
**భూక్య రాజునాయక్, తాటి కృష్ణలు సైతం టికెట్ కోసం**
**బిజెపి పార్టీ బిఆర్ఎస్, కాంగ్రెస్‌ల ధాటికి తట్టుకునేనా ?**

**ములుగు, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త :** ములుగు నియోజకవర్గంలో ఈ సారి అసెంబ్లీ ఎన్నికల ముఖచిత్రం ఎంతో ప్రాధాన్యత సంతరించుకోనుంది. ఇప్పటికే బిఆర్ఎస్ పార్టీ, కాంగ్రెస్ పార్టీలు తమ అభ్యర్థులను ముందస్తుగానే ప్రకటించడం జరిగింది. ములుగు నియోజకవర్గంలో బిజెపి, టిడిపి, బిఎస్‌పి పార్టీల అభ్యర్థులు ఖరారు ఇంకా చేయకపోవడంతో అభ్యర్థులెవరనేది చర్చనీయాంశంగా మారింది. బిఆర్ఎస్ పార్టీ నుండి మాజీ మంత్రి అజ్మీర చందూలాల్ కుమారుడు, ములుగు మాజీ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ డా. అజ్మీర ప్రహ్లాద్ బిజెపిలో చేరుతున్నట్లు ప్రచారం జరుగుతుంది. ఇదే కనుక జరిగితే ములుగు అసెంబ్లీ ఎన్నికలు రసవత్తరంగా మారనున్నాయి. బిజెపి లో సీనియర్లు మాజీ మంత్రి పోరిక జగన్నాయక్ కుమారుడు ఉత్తమ్ కుమార్, భూక్య జవహర్‌లాల్, అజ్మీర కృష్ణవేణి నాయక్, భూక్య రాజునాయక్, తాటి కృష ్ణలు బిజెపి ములుగు టికెట్‌ను ఆశిస్తున్న జాబితాలో ఉన్నారు. బిజెపి సీనియర్లంతా జిల్లాలో ఎన్నో కష్ట నష్టాలకోర్చి పార్టీని బలోపేతం చేయడంలో ముందున్నారు. డా. ప్రహ్లాద్ బిజెపిలో చేరుతారా ? ఒకవేళ చేరితే ఆయనకు పార్టీ ఇస్తారా ? లేక సీనియర్లకే ప్రాధాన్యత ఇస్తారా ? వేచి చూడాల్సి ఉంది. ఇప్పటి వ ం క ం ములుగు బిజెపి నుండి టికెట్ ఆశిస్తూ బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు పార్టీ అధిష్టానానికి దరఖాస్తు చేసుకున్నారు. ఇదిలా ఉంటే మాజీ మంత్రి మచ్చలేని నాయకుడు పోరిక జగన్నాయక్ హైదరాబాద్‌లో ఉండి బిజెపి నేతలతో తన కుమారుడు ఉత్తమ్ కుమార్ కు టికెట్ ఇవ్వాలని కోరుతున్నట్లు సమాచారం. అయితే బిజెపిలో మాత్రం ములుగు అభ్యర్థి విషయంలో ఈ ప్రాంతానికి సుపరిచితుడు, జిల్లాలో మంచి పట్టు ఉన్న బిజెపి రాష్ట్ర నాయకులు గరికపాటి మోహన్ రావు ఆశీస్సులు ఎవరికుంటే వారికే టికెట్ వచ్చే అవకాశం ఉండవచ్చునని కొంతమంది బిజెపి కార్యకర్తల అభిప్రాయం. బిజెపి ములుగు జిల్లా అధ్యక్షులు చింతలపూడి భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో ములుగులో బిజెపి కార్యక్రమాలు ప్రతిపక్షా పార్టీ హోదాలో బాగానే చేస్తున్నారు. దీనితో గతంలో కంటే ములుగు జిల్లాలో బిజెపి సైతం పుంజుకొని కొంత మంది క్యాడర్‌ను, ఓటు బ్యాంకును తయారు చేసుకుంది. అయితే ములుగు జిల్లాలో బిఆర్ఎస్ పార్టీ, కాంగ్రెస్ పార్టీ బలమైన శక్తులుగా ఉండటంతో మిగతా పార్టీలు ఆ రెండు పార్టీల దాటికి తట్టుకుంటాయా అనేది ప్రశ్నార్థకంగా మారింది. ఇక్కడ బిఆర్ఎస్ అభ్యర్థిగా బడే నాగజ్యోతి, కా ంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా సిట్టింగ్ ఎమ్మెల్యే సీతక్క ఎ ోటీలో ఉండటం, ఇద్దరు కూడా ఉద్యమ నేపథ్యం కలిగిన వారు కావడంతో అసెంబ్లీ ఎన్నికల పోటీలో నువ్వా నేనా అనే కోణంలో ఉంటుంది. సీతక్క, బడే నాగజ్యోతిలు బరిలో ఉండటాన్ని బట్టి చూస్తే బిజెపి పార్టీ వీరి ధాటికి తట్టుకుంటుందా అనేది చర్చనీయాంశంగా మారింది. అయితే బిఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీలకు ధీటుగా తాము కూడా వచ్చే ఎన్నికల్లో గట్టి పోటి నిస్తామని ఆ పార్టీ శ్రేణులు పేర్కొం టున్నాయి. ఈ నేపథ్యంలో ములుగు మండలం రామచాంద్రాపూర్ గ్రామానికి చెందిన భూక్య దేవ్‌సింగ్ మున్సిపల్ శాలో ఉన్నత ఉద్యోగాన్ని వదిలి క్రియాశీల రాజకీయాల్లోకి ప్రవేశించారు. ఆయన ఏ రాజకీయ పార్టీలో చేరకుండా గత మూడేళ్లుగా ములుగు జిల్లాలో తిరుగుతూ నిరుపేద విద్యార్థులకు పుస్తకాలు, పోటీ పరీక్షలకు ప్రిపేర్ అయ్యే నిరుద్యోగులకు స్టడీ మెటీరియల్ అందజేశారు. అలాగే పర్యావరణ పరిరక్షణకు కోసం ఆయన జూట్ బ్యాగులు ప్రజలకు అందజేసి ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చారు. ములుగు జిల్లాలో 9 మండలాల్లో ఆయన పర్యటించి ప్రధానంగా విద్యార్థులకు, నిరుద్యోగులకు సుపరిచితుడు. ఆయన ఇంత వరకు ఏ రాజకీయ పార్టీలో చేరకపోవడం, బిజెపిలో గాని టిడిపిలో గాని, బిఎస్‌పిలో గాని చేరుతాడా ? లేక ఇండిపెండెంట్‌గా పోటీలో నిలుస్తాడా అనేది ప్రశ్నార్థకంగా మారింది. ఇదిలా ఉంటే ములుగు నియోజకవర్గంలో తెలుగు దేశం పార్టీ, బహుజన సమాజ్ వాది పార్టీల అభ్యర్థుల ఖరారు విషయంలో కూడా స ్పష్టత రాకపోవడంతో అభ్యర్థులు ఎవరనే దానిపై ప్రజలు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.

# ఉపాధ్యాయులే నవ సమాజ నిర్మాతలు

**టీచర్ నుండి రాష్ట్రపతి స్థాయికి ఎదిగిన**
**సర్వేపల్లి రాధాక్రిష్ణన్‌ను స్ఫూర్తిగా తీసుకోవాలి**
**అడిషనల్ కలెక్టర్ వెంకన్న, డీఈఓ జి. పాణిని**
**ములుగు ఎంపీపీ గండ్రకోట సుధీర్ యాదవ్**

**ములుగు, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త :** ఉపాధ్యాయులే నవ సమాజ నిర్మాతలని, సర్వేపల్లి రాధాకృష్ణన్‌ను ప్రతి ఒక్కరు స్ఫూర్తిగా తీసుకోవాలని అడిషనల్ కలెక్టర్ వెంకన్న అన్నారు. ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకొని మంగళవారం జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుల ప్రధానోత్సవం కార్యక్రమం జిల్లా విద్యాశాఖ అధికారి జి. పాణిని ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అడిషనల్ కలెక్టర్‌తో పాటు ములుగు ఎంపీపీ గండ్రకోట శ్రీదేవి సుధీర్ యాదవ్ హాజరుకాగా అవార్డు గ్రహీతలకు పూలమాలవేసి, శాలువా కప్పి, సర్టిఫికేట్ అందజేసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ వెంకన్న మాట్లాడుతూ నేను ఉపాధ్యాయుడిగా పనిచేశానని ఉపాధ్యాయ వృత్తికి సమాజంలో ఎంతో గౌరవం ఉందని ఆయన తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దేది ఉపాధ్యాయులేనని, తల్లిదండ్రుల కన్నా ఎక్కువ శ్రద్ధ వహిస్తారని ఆయన అన్నారు. ఎంపీపీ గండ్రకోట శ్రీదేవి సుధీర్ యాదవ్ మాట్లాడుతూ ఉపాధ్యాయులంటే తనకు ఎంతో గౌరవమని, నేను ఈ రోజు ఈ పొజిషన్‌లో ఉన్నానంటే నాకు చదువు నేర్పిన గురువులేనని ఈ సందర్భంగా ఆమె గుర్తుచేసుకున్నారు. ములుగు జిల్లాలో పనిచేస్తున్న టీచర్లకు, జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు తీసుకుంటున్న ఉపాధ్యాయులు అభినందనీయులని తెలిపారు. డీఈఓ పాణిని పర్యవేక్షణలో గతంలో కంటే నేడు ఉపాధ్యాయుల కృషి కారణంగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు పెరిగి, వారి భవిష్యత్తును ఉన్నతంగా తీర్చిదిద్దుతున్నారని అన్నారు. సర్వేపల్లి రాధాకృష్ణన్ ఒక ఉపాధ్యాయుడిగా పనిచేసి దేశానికి రాష్ట్రపతిగా పనిచేశాడని ఎంపీపీ అన్నారు. జిల్లా విద్యాశాఖ అధికారి జి. పాణిని మాట్లాడుతూ ఉపాధ్యాయులు దేశాన్ని అత్యున్నత స్థాయిలో నిలిపే మేధా సంపతిని తయారు చేసే గొప ్ప వ్యక్తులని తెలిపారు. ములుగు జిల్లాలో ఉపాధ్యాయులు ఎంతో శ్రమకోర్చి విద్యార్థులకు ఉత్తమ విద్యనందిస్తున్నారని వారి సేవలు ప్రశంసనీయమని ఆయన పేర్కొన్నారు. ఉపాధా ్యయుడిగా, ఉప రాష్ట్రపతిగా, రాష్ట్రపతిగా దేశానికి ఎనలేని సేవచేసిన రాధాక్రిష్ణన్ అత్యున్నత పురస్కారం భారత రత్న అందించి గౌరవించారని డీఈఓ తెలిపారు. జిల్లాలోని ఉపాధ్యాయులు చేసిన కృషి ఫలితమే తెలంగాణ రాష్ట్రంలో 10వ తరగతి ఫలితాల్లో ములుగు రాష్ట్రంలోనే మంచి గుర్తింపు పొందిందని ఆయన వివరించారు. జిల్లాలోని



మొత్తం 39 మంది ఉపాధ్యాయులకు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందించి ఘనంగా సన్మానించారు. ఈ కార్య క్రమంలో సెక్టోరియల్ అధికారులు బద్ధం సుదర్శన్ రెడ్డి, అర్షం రాజు, గొల్లపల్లి సాంబయ్య, రమాదేవి, డిసిఈబి సెక్రటరీ విజయమ్మ, తాడ్వాయి ఎంఈఓ యాప సాంబయ్య, వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు, అవార్డు గ్రహీతలు, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు. కార్య క్రమంలో నర్సాపూర్ జడ్పీహెచ్ఎస్ స్కూల్ అసిస్టెంట్ తెలుగు పండిట్ డా. సముద్రాల శ్రీనివాసాచార్య వ్యాఖ్యాతగా వ్యవహరించారు. కాగా ఉపాధ్యాయ దినోత్సవం జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమంలో ఎస్టీయు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఏళ్ల మధుసూదన్, శిరుప సతీష కుమార్, పీఆర్టీయుటిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి వేం యాకుబ్ రెడ్డి, టిటియు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎమ్డీ. సర్వర్ అహ్మద్, రవీందర్, టిపాస్ జిల్లా అధ్యక్షులు ఎస్. పద్మాకర్ రెడ్డి, శేఖర్, టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు హట్కర్ సమ్మయ్యలు అవార్డు గ్రహీతలకు శుభాకాంక్షలు తెలిపారు.




## నవదంపతులను ఆశీర్వదించిన ఆత్మీయ బృందం



**ములుగు, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త :** ములుగు పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త దేవా మహేందర్ దంపతుల కుమారుడి వివాహ రిసెప్షన్ బుధవారం వరంగల్ పట్టణంలోని నాని గార్డెన్‌లో కన్నుల పండుగగా జరిగింది. బంధువులు, మిత్రులు, ప్రజాప్రతినిధులు, వ్యాపార వర్గాలు వేలాది మంది హాజరై నవ వధువులను దీవించారు. ములుగు పట్టణానికి చెందిన సుమారు వంద మంది మహేందర్ ఆత్మీయ మిత్రులు హాజరై నూతన దంపతులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో చింతనిప్పుల బిక్షపతి, పెండ్యాల సలేంద్రం, మడుగూరి నాగేశ్వర్ రావు, హట్కర్ శంకర్, పోరిక రాజ్ కుమార్, సిరికొండ బలరాం, యాసం రవి కుమార్, రఘునాథ్, గాంగ్ నాయక్, కొమురయ్య, జంపాల విద్యాసాగర్, ఎమ్డీ. నయింపాషా, సర్దార్ పాషా, సలీం పాషా, శీలం రాజిరెడ్డి, నల్ల బుచ్చిరెడ్డి, దొ ంతిరెడ్డి రవిరెడ్డి, పల్లె కుమార్, గోవింద్ చౌహాన్, నేత కోటేశ్వర్, డా. వాణిశ్రీ, గంగాధర్, రంగాచారి, సురేందర్, డా. వాణిశ్రీ, ఎంపీడీఓ ఇందిర సీనియర్ జర్న లిస్టు ఇందిరా దేవి 50 మంది స్నేహితులు పాల్గొన్నారు.

## జోహార్ పాఠశాలలో శ్రీ కృష్ణామి వేడుకలు



**వెంకటాపూర్, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త :** వెంకటాపూర్ మండల కేంద్రంలోని జోహార్ స్కూల్‌లో శ్రీ కృష్ణామి వేడుకలు బుధవారం ఘన ంగా నిర్వహించారు. విద్యార్థినీ విద్యార్థులు చిన్నారి గోపికలు, చిన్ని కృష్ణులు వేశాధారణలో వచ్చి మండల కేంద్రంలో ప్రదర్శన నిర్వహించారు. శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో ఉట్టి కార్యక్రమం నిర్వహించారు. గత 16 సంవత్సరాలుగా నిర్వహిస్తున్న పి. లలితను వర్తక సంఘం అధ్యక్షులు నరెడ్ల భాస్కర్, ములుగు జిల్లా ధర్మజాగరణ సమితి వ్యవస్థాపకులు గండ్రకోట కుమార్, రమణారెడ్డి, కరస్పాండెంట్ అబ్దుల్ జహీద్‌లు శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు జోహార్ పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, రేష్మ, కవిత, శ్వేత, రజిత, అర్షియ, దివ్య, అపర్ణ, క్రాంతి కుమార్, సుధాకర్, మధూకర్, పాల్గొన్నారు.

## బిజెపి టికెట్ కోసం దరఖాస్తు చేసుకున్న కృష్ణవేణి నాయక్



**ములుగు, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త :** బిజెపి ములుగు ఎమ్మెల్యే టికెట్ కోసం బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు అజ్మీర కృష్ణవేణి నాయక్ బుధవారం హైదరాబాద్‌లోని బిజెపి రాష్ట్ర కార్యాలయంలో దరఖాస్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 2008లో బిజెపిలో చేరానని, అప్పటి నుండి పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నానని, 2009 లో అసెంబ్లీ ఎన్నికల్లో పోటి చేయగా 5800 ఓట్లు సాధించినట్లు ఆమె తెలిపారు. 2010 లో రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలుగా, 2012 లో కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర కార్యదర్శిగా పనిచేసానని అన్నారు. బిజెపి సీనియర్ నాయకులు మందల విజయ కుమార్ రెడ్డి, ఏనుగు రవీందర్ రెడ్డి, కర్ర సాంబశివ రెడ్డి, శివగాని స్వప్న, రుద్రారపు సురేష్, మందల వెంకటరమణారెడ్డి, వైద్యుల తిరుపతి రెడ్డి, బాణాల రాజ్ కుమార్, కారుపోతుల యాదగిరి, కన్నబోయిన వీరేందర్, పచ్చిమట్ల తిరుపతి, మేకల రమేష్, గంగుల రాజ్ కుమార్, కారుపోతుల దేవేందర్, వెల్లం కొండ వినోద్, బుర్ర మహేష్, పైడాకుల మల్లేష్, గొల్లపల్లి రవి తదితరులు పాల్గొన్నారు.

# నాకు మెజారిటీ ఇవ్వండి...మీరడిగింది నేనిస్తా

## చెక్కుల పంపిణి సభలో ఎమ్మెల్యే శంకర్‌నాయక్



**గూడూరు, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త**

'వచ్చే ఎన్నికల్లో గూడూరు మండలం నుండి నాకు మెజారిటీ ఇస్తే... మీరేదడిగితే అది చేసి పెడతా...నియోజకవర్గంలోని నెల్లికుదురు మండలం కన్న ఒక్క ఓటు మెజారిటీ ఇచ్చినా నేనిచ్చిన మాటకు కట్టుబడి ఉంటా' అని మహబూబాబాద్ ఎమ్మెల్యే బానోతు శంకర్‌నాయక్ అన్నారు. మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన వారికి కళా యణలక్ష్మి, షాదిముబారక్ పథకాల కింద మంజూరైన ఆర్థికసహాయ చెక్కుల పంపిణి సందర్భంగా మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో బుధవారం నిర్వహించిన సభలో ఆయన మాట్లాడారు. ఎమ్మెల్యే కంటే ముందు వేదికపై నుండి మాట్లాడిన పలువురు బిఆర్ఎస్ నాయకులు ఎమ్మెల్యే శంకర్‌నాయక్‌ను మూడో సారి కూడా గెలిపించేందుకు మండలం నుండి ఐదు వేల పైచిలుకు ఓట్ల మెజారిటీ ఇస్తామని చెప్పడంతో ఆయన పైవిధంగా స్పందించారు. ఏ గ్రామంలో నాయకులు ఆ గ్రామాన్ని ఛాలెంజ్‌గా తీసుకొని తన గెలుపుకు సహకరించాలన్నారు. దళితబంధు, బిసి బంధు, మైనారిటీ బంధు, గృహలక్ష్మి పథకాల కింద మండలంలో లబ్దిదారుల ఎంపిక పూర్తి చేసామని వారందరు త్వరలో లబ్ది పొందుతారన్నారు. అన్ని వర్గాల సంక్షేమం కొరకు దేశంలో ఎక్కడ లేని విధంగా రాష్ట్రంలోని కెసిఆర్ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నదన్నారు. అటవీ భూములు సాగు చేసుకుంటున్న పోడు రైతులందరికీ హక్కు పత్రాలు జారీ చేసి వారందరికి రైతు బంధు, రైతు బీమా అమలు చేస్తున్న ఘనత సిఎం కెసిఆర్‌దే అన్నారు. గత పాలకులు తండాలు, గుడాల అభివృద్ధి గురించి పట్టించుకోలేదని, బిఆర్ఎస్ ప్రభుత్వంలో రాష్ట్రంలో 3వేల తండాలను గ్రామపంచాయతీలుగా అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. మానుకోట జిల్లా నేడు ఎడు ్యకేషన్ హబ్‌గా అభివృద్ధి చెందిందన్నారు. బిజెపి, కాంగ్రెస్‌పార్టీలు అధికారంలో ఉన్న రా ష్ట్రాల్లో ప్రజల సంక్షేమాన్ని గాలికి వదిలేసిన పరిస్థితిని చూస్తున్నామన్నారు. పోరాడి తెచు ్చకున్న తెలంగాణాలో అభివృద్ధి శరవేగంగా జరుగుతున్న క్రమంలో ఎన్నికలు సమీపించడంతో వలస పక్షుల్లాగా పార్టీలు ప్రజల ముందు వాలుతున్నాయన్నారు. మంచి మనసుతో ఆలోచించి అభివృద్ధికి పాటుపడుతున్న పార్టీకే ప్రజలు పట్టం కట్టాలని, మూడోసారి కెసిఆర్‌ను ముఖ్యమంత్రిగా చూసుకోవాలని అన్నారు. అధికారం కోసం ఆరాట పడుతున్న కాంగ్రెస్ పరిస్థితి రాష్ట్రంలో ఎలా ఉందో అందరికి తెలుసని, ఎమ్మెల్యే పదవి కోసం పదుల సంఖ్యలో పోటీ పడుతున్నారన్నారు. మాయమాటలతో ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారన్నారు. కాగా మండలానికి చెందిన 78 మంది లబ్దిదారులకు ఎమ్మెల్యే ఈ సందర్భంగా కళ్యాణలక్ష్మి చెక్కులు పంపిణి చేసారు. మొత్తానికి అధికారికంగా ఏర్పాటు చేసిన చెక్కుల పంపిణి సభ కాస్తా ఆసాంతం ఎన్నికల ప్రచార సభగా మారిపోయింది. ఈ కార్యక్రమంలో ఎంపిపి బానోతు సుజాత, వైస్ ఎంపిపి ఆరె వీరన్న, తహసిల్దార్ అశోక్‌కుమార్, ఇంచార్జి ఎంపిడిఓ కరణ్‌సింగ్, ఎంపిటిసిల ఫోరం మండల అధ్యక్షుడు బోడ కిషన్, బిఆర్ఎస్ మండల అధ్యక్ష, కార్యదర్శులు వెంకటకృష్ణారెడ్డి, సురేందర్‌లతో పాటు ఆ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు పలువురు పాల్గొన్నారు.


# ఏజెన్సీ మండల అభివృద్ధికి ప్రణాళిక



**మహబూబాబాద్, సెప్టెంబర్06, ప్రభాతవార్త**

మారుమూల ప్రాంతాల్లో అభివృద్ధికి ప్రణాళిక బద్ధంగా కృషిచేయాలని జిల్లా కలెక్టర్ శశాంక ఆదేశించారు. మారుమూల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం నీతిఅయోగ్ కార్యక్రమం కింద గంగారం మండలాన్ని ఎంపిక చేసినందున బుధవారం వీడియో కాన్ఫరెన్స్‌లో కేంద్రప్రభుత్వ అధికారులు నీతి అయోగ్ సి.ఈ.ఓ సుబ్రహ్మణ్యం, సెక్రటరీ రాధలు జిల్లా కలెక్టర్‌తో సమీక్షించారు. అనంతరం కలెక్టర్ శశాంక మాట్లాడుతూ.. గంగారంర మండల అభివృద్ధిపై ప్రస్తుత అభివృద్ధి నివేదికను త్వరితగతిన అందించాలన్నారు. భవిష్యత్ కార్యకలాపాల కొరకు చేపట్టాల్సిన అభివృద్ధిపై కార్యాచరణ ప్రణాళిక రూపొందించి ఇవ్వాలన్నారు. తొలుత ప్రాధాన్యత గల ప్రాథమిక అవసరాలను కల్పించేందుకు పనులను సత్వరమే గుర్తించి చేపట్టేందుకు నివేదిక అందించాలన్నారు. సుదీర్ఘకాలంగా పరిష్కారం కాని పనులపై దీర్ఘకాలిక సమస్యలపై నివేదిక ఇవ్వాలన్నారు. అధికారులు అంకితభావంతో సేవలందించాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో సిపివో సుబ్బారావు, డిఆర్‌డిప సన్యాసయ్య, పిహెచ్‌సి ప్రత్యూష, ఎంపిడివో అపర్ణ, నీలోఫర్ అజ్మీ, మండల వ్యవసాయ అధికారి ఉదయ్, విష్ణు, గణేష్, యశ్వంత్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి



**దేవరుప్పుల, సెప్టెంబరు 6 ప్రభాతవార్త :**

దేవరుప్పుల మండలం అప్పిరెడ్డిపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన పోచమ్మ దేవాలయాల్లో విగ్రహాల ప్రతిష్ఠాపన మహోత్సవంలో రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంత్రితోపాటు మండల కార్యకర్తలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక సాయం అందించిన చిన్ననాటి మిత్రులు



**నడికూడ,ప్రభాతవార్త:**

మండలంలోని కౌకొండ గ్రామంలో ఇటీవల గుండెపోటుతో మృతి చెందిన మల్లదెల్లి చార్లెస్ తనతో చదువుకున్న చిన్ననాటి స్నేహితులు బుదవారం చెర్లెస్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.వారి కుటుంబ సభ్యులను పరామర్శించి 20 వేల ఆర్థిక సాయం,2 క్వింటాళ్ళ బియ్యం అందజేశారు.ఈ కార్యక్రమంలో గురిజాల తిరుపతి, రుగాని శంకర్‌రావు, కుసుమ పట్టాభిరామయ్య,మేకల చిరంజీవి, మేకల యుగేందర్, ఎండి పాషా, చౌళ్ళ వెంకటేష్, పేర్యల శ్యాంరావు, జన్నారపు రఘుపతి, చుక్క విజేందర్, మోరె పూర్ణచందర్, మోరె తిరుపతి, రామారావు, మారబోయిన పవన్, మేకల సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రచారానికి శ్రీకారం చుట్టిన ఎమ్మెల్యే వోడితల సతీష్ కుమార్

## మండలంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ప్రారంభం



**ఎల్కతుర్తి సెప్టెంబర్ 06 ప్రభాతవార్త:**

మండల కేంద్రం నుండి పెంచికల్ పేట్ వరకు ఎమ్మెల్యే సతీష్ కుమార్ ఎన్నికల శేంకరావం పూరించి బైకులపై ర్యాలీ నిర్వాహిస్తూ ప్రారంభించారు. ఎన్నికల ప్రచారములో భాగంగా పెంచికల్ పేట్ నుండి ప్రారంభమై అనంతరం జిలుగుల గ్రామములో కమ్యూనిటీ హాల్ ను ప్రారంభించి ఇంటింటా ప్రచారంలో పాల్గొని తెంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలపై ప్రచారం నిర్వహించారు. సంక్షేమ పథకాలలో భాగంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు అందించిన రైతు బంధు దళిత బంధు బీసీ బంధు వృద్దులకు వృద్దాప్య పిఛన్లు లాంటి మొదలుకొని పలు అభివృద్ధి కార్యక్రమాలను ఓటర్లకు తెలియ చేస్తూ గ్రామాలలో ప్రచారం నిర్వహించారు. గెలుపే ధ్యేయంగా మన సంక్షేమ పథకాలపై చేసిన సేవలను గుర్తు చేస్తూ ప్రజలవైపు వెళ్తూ గ్రామ గ్రామాన తిరుగుతూ ప్రచారం నిర్వహిస్తున్నట్లు టిఆర్ఎస్ నాయకులు ఈ సందర్భంగా తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ మేకల స్వప్న, టిఆర్ఎస్ మండల అధ్యక్షులు సమ్మయ్య గౌడ్, వైస్ ఎంపీపీ తంగత నగేష్, సింగిల్ విండో చైర్మన్ శ్రీపతి రవీందర్ గౌడ్, రైతుబంధు సమితి మండల కోఆర్డినేటర్ పోరెడ్డి రవీందర్ రెడ్డి, సర్పంచుల పోరం అధ్యక్షులు బూరుగుల రామారావు, ఎంపిటిసిల పోరం మండల అధ్యక్షులు కడారి రాజు. టిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఎల్తూరు స్వామి, గొల్ల నగేష్, సర్పంచులు, ఎంపీటీసీలు సీనియర్ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గన్నారు.

# నిరుద్యోగులు అప్రమత్తంగా ఉండాలి

## కాజీపేట ఏసిపి డేవిడ్ రాజ్

**ఎల్కతుర్తి సెప్టెంబర్ 06 ప్రభాతవార్త:**

మండల కేంద్రంలో స్థానిక సీఐ ఆఫీసులో బుధవారం కాజీపేట ఏ.సి.పి డేవిడ్ రాజ్ అధ్వర్యంలో విలేకరుల సమావేశంలో నిర్వహించారు. కేశవపూర్ నివాసి ఈరా ప్రశంత తండ్రి చేరాలు 35 ఏళ్లు అతి పేదరికం హన్మకొండ జిల్లా భీమారంలో ఉంటు రియల్ ఎస్టుట్ భూకబ్జా బ్రోకరిజం చేస్తూ నిరుద్యోగులన మోసం చేస్తూ లక్షల రూపాయలు కూడబెట్టి విలాసవంతంగా జీవిస్తూ రాయల్ ఇన్ ఫిల్డ్ బైక్ కొనుగోలు చేసి మోసాలకు అలవాటు పడిన ప్రశాంతో ఈమధ్య ఆరు పోలీస్ స్లేషన్లో ఇతనిపై కేసులు నమోదు అయ్యాయి.

నిరుద్యోగులు దాదాపు 10 మంది వరకు మోసానికి గురి చేసి రెండు కోట్ల రూపాయల వరకు వసూలు చేయగా బాధితుల దగ్గర నండి కొంతమేరకు రిటర్న ఇచ్చినట్లు వారు తెలిపారు. ప్రస్తుతం వారి వద్ద నండి లక్ష రూపాయలు వివిధ రకాల స్టాంపు పేపర్లు ముద్రలు హ్యాండ్ రికవర్ చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రినింగ్ ఏసిపి అంకిత్ శెక్వవార్, సీఐ ప్రవీణ్ కుమార్, ఎస్సైరాజ్ కుమార్ ఏఎస్సై నర్సింహరెడ్డి కానిస్టేబుల్‌లు తదితరులు పాల్గొన్నారు.

# సమరయోధుల స్మారకవాటికకు భాగస్వాములు కావాలి

## బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొమ్మ శ్రీరామ్

**భీమదేవరపల్లి సెప్టెంబర్ 06 ప్రభాతవార్త:**

స్వాతంత్ర సమరయోధుల తెలంగాణ విమోచన యోధుల స్మారక వాటిక నిర్మాణానికి భాగస్వాములు కావాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొమ్మ శ్రీరామ్ అన్నారు. బుధవారం ఆజాద్ కి అమృత్ మహోత్సవ ముగింపు కార్యక్రమం మండల బిజెపి పార్టీ అధ్యక్షులు పృథ్వీరాజ్ సమరయోధుల స్వారకవాటికకు భాగస్వాములు కావాలి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్వులు బొమ్మ శ్రీరామ్ భీమదేవరపల్లి సెప్టెంబర్ 6 ప్రభుతవార్త: స్వాతంత్ర మమరయోధుల తెలంగాణ విమోచన యోధుల స్మారక వాటిక నిర్మాణానికి భాగస్వాములు కావాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్వులు బొమ్మ శ్రీరామ్ అన్నారు. బుధవారం రోజున ఆజాద్ కి అమృత్ మహోత్సవ ముగింపు కార్యక్రమం మండల బిజెపి పార్టీ అధ్యక్షులు పృథ్వీరాజ్ గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి అయన ముశ్య అతిథిగా హాజరై హనమాన్ దేవస్థానంలో ప్రత్యేక పూజలు జరిపి అనంతరం వారు మాట్టాడుతూ స్వాతంత్ర పోరాట సాధనలో తెలంగాణ విమోచన కోసం పోరాడిన అమరుల ప్రాణ త్యాగాలకు గుర్తుగా ఢిల్లీలో స్మారకవాటిక నిర్యాణానికి గ్రామాల నుండి మట్టిని సేకరించి వాటిక నిర్యాణానికి పంపడంలో భాగస్వాములు కావాలని ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు దొంగల కొమురయ్య జిల్లా కార్యదర్శి మాచర్ల కుమార్ ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ దుర్గా సింగ్ మీసా మహేష్ నోముల బిక్షపతి అంబిర్ కవిత బొల్లంపల్లి శ్యామ్ బండారి కరుణాకర్ రాజయ్య శృనివాస్ అజయ్ శ్రీకాంత్ శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు.



# అభివృద్ధి పనులు పరిశీలించిన ప్రభుత్వ స్పెషల్ చీఫ్ సెక్రటరీ

## ఘనస్వాగతం పలికిన ప్రజాప్రతినిధులు, మేయర్, కమిషనర్

**ప్రభాతవార్త పోచమ్మ మైదాన్ సెప్టెంబర్ 06**

తెలంగాణ ప్రభుత్వ స్పెషల్ చీఫ్ సెక్రటరీ, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, అర్బన్ డెవలప్‌మెంట్ అండ్ డైరెక్టర్ అరవింద్ కుమార్ ఓరుగల్లు నగరంలో అభివృద్ధి పనులు పరిశీలనకు బుధవారం విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయనకు ఎంఎల్ఏ నన్నపునేని నరేందర్, కలెక్టర్ ప్రావీణ్య, మున్సిపల్ కమిషనర్ రిజ్వాన్ బాషా, కార్పొరేటర్లు ఘన స్వాగతం పలికారు. పనుల పరిశీలన అనంతరం కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో స్పెషల్ సెక్రటరీ అరవింద్ కుమార్, ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే వినయ్ భాస్కర్, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, ఎమ్మెల్యే ఆరూరి, మేయర్ గుండు సుధారాణి, కుడా చైర్మన్ సుందర్ రాజు యాదవ్, ఎమ్మెల్యే నరేందర్, ఇతర అధికారులు పాల్గొన్నారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వరంగల్ తూర్పు నియోజకవర్గంలో 4 వేల కోట్లతో అభివృద్ధి జరుగుతున్నదని, భారీ వర్షాలు రాకముందే ముఖ్యమంత్రి కేసిఆర్, మంత్రి కేటిఆర్ భద్రకాళి పక్కనున్న సంతోషిమాత పరిసర ప్రాంతాలలో వరద ముంపునకు గురి కాకుండా అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం కోసం రూ.158 కోట్లు కేటాయించినట్టు ఎమ్మెల్యే తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి కెసిఆర్, మంత్రి కెటిఆర్, స్పెషల్ సెక్రటరి అరవింద్ కుమార్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. వరంగల్ తూర్పులో నూతన బస్టాండ్, రోడ్లు, కల్చరల్ ఆడిటోరియం ఏర్పాటు కాబోతున్నాయన్నారు. రాబోయే రోజుల్లో వరంగల్ తూర్పులో కంపెనీల ఏర్పాటుకు కృషి చేయాలని వారిని కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ చింతాకుల అనిల్, జడ్ఆర్‌సి సభ్యులు సునీల్, నియోజకవర్గ నాయకులు హాజరయ్యారు.








# 'మల్లన్నను' దర్శించుకున్న కెఆర్ నాగరాజు



**ఐనవోలు, సెప్టెంబర్ 06, ప్రభాతవార్త**

ఐనవోలు శ్రీమల్లికార్జునస్వామి వారిని వర్దన్నపేట నియోజకవర్గ కాంగ్రెస్ నాయకుడు కెఆర్ నాగరాజు బుధవారం దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ముందుగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి తహశీల్దార్ కార్యాలయం నుండి ర్యాలీగా బయలు దేరి అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి మల్లన్న ఆలయానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మల్లన్న ఆశీస్సులతో నియోజకవర్గంలో కాంగ్రెస్ జెండా ఎగరవేయడం ఖాయమని దీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎల్‌డిఎం వర్దన్నపేట కో-ఆర్డినేటర్ కుందూరు వెంకటరెడ్డి, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు బొంపల్లి దేవేందర్‌రావు, జిల్లా ఉపాధ్యక్షులు పిన్నింటి అనిల్‌రావు, వర్దన్నపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అనిమిరెడ్డి కృష్ణారెడ్డి, వర్దన్నపేట మండల పార్టీ అధ్యక్షులు ఎద్దు సత్తన్న, వరంగల్ జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు బుచ్చిరెడ్డి, జిల్లా నాయకులు చోటమే, పర్వతగిరి మండల పార్టీ అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్‌నాయక్, 56వ డివిజన్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు పూర్ణచందర్, మాజీ జడ్పీటిసి కమ్మగాని ప్రభాకర్ ఎనుమాముల మార్కెట్ మాజీ డైరెక్టర్ సునీల్‌రావు, మండల నాయకులు రాకేష్‌రెడ్డి, నియోజకవర్గ యూత్ అధ్యక్షులు కొమ్ము రమేష్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సామాజిక సేవ క్రమశిక్షణతోనే ప్రత్యేక గుర్తింపు

## ఎన్.ఎస్.ఎస్ ప్రొగ్రాం ఆఫీసర్ కోడిమాల శ్రీనివాసరావు

**వరంగల్ సెప్టెంబర్ 06 ప్రభాతవార్త:**

సామాజిక సేవ క్రమశిక్షణతోనే సమాజంలో ప్రత్యేక గుర్తింపు లభిస్తుందని వరంగల్ ఏ.వి.వి కళాశాల ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రాం అధికారి కొడొమల శ్రీనివాసరావు అన్నారు. బుధవారం కొడిమల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నూతన వాలంటీర్లకు ఎన్.ఎస్.ఎస్ పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కళాశాల ప్రిన్సిపల్ అండ్ మాజీ సీనియర్ మోస్ట్ ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ ఏ భుజంగ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ ఈ యాంత్రిక జీవితంలో విద్యార్థులకు సేవతో సమాజంతో మమేకం చేసే ఒక గొప్ప ప్రయత్నమే ఎన్.ఎస్.ఎస్ అని ఇది మహాత్మా గాంధీ ఆశయాలకు అనుగుణంగా ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలకు సేవ చేయడం ద్వారా అక్కడున్న సమస్యలపై అవగాహన కలిగించి, సమస్యల పరిష్కారంలో పాలుపంచుకోవడం తద్వారా యువత యొక్క వ్యక్తిత్వ పరిష్కారంలో వికాసాన్ని పెంపొందించడం జరుగుతుందని అన్నారు. కొడిమాల శ్రీనివాసరావు మాట్లాడుతూ సమాజ సేవ స్వీయ క్రమశిక్షణతోనే విద్యార్థి యొక్క వ్యక్తిత్వ వికాసం పెంపిందుతుందని సేవ చేసే భాగ్యము విద్యార్థి దశ నుండే కలిగే అవకాశం ఎన్.ఎస్.ఎస్ ద్వారా లభిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ప్రోగ్రామ్ ఆఫీసర్లు సంజీవ, బి.గోపి, అధ్యాపకులు డాక్టర్ ఎస్ అనిత, డాక్టర్ శ్రీధర్ వాలంటీర్లు సీనియర్ వాలంటరీలు తదితరులు పాల్గొన్నారు.



# సామాజిక మధ్యమాలతో పార్టీకి రక్షణగా ఉండాలి

## వర్ధన్న పేట నియోజకవర్గ సోషల్ మీడియా కన్వీనర్ అరూరి విశల్



**మామునూర్ సెప్టెంబర్ 06 ప్రభాతవార్త:**

ప్రస్తుత రాజకీయాలు సోషల్ మీడియా ప్రచారంపై నడుస్తున్నాయని అరూరి గట్టుమల్లు ఫౌండేషన్ సెక్రటరీ, వర్దన్న పేట నియోజకవర్గ సోషల్ మీడియా కన్వీనర్ అరరూరి విశల్ అన్నారు. గురువారం అయన జన్నదినం సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో అరూరి గట్టుమల్లు ఫౌండేషన్ ద్వార వికలాంగులకు ఆరు బైక్ లు సహాయార్థం అందచేశారు. అనంతరం జన్మదినం గుర్తుగా ఒక మొక్క ను నాటి బర్ట్ డే సెలబ్రేషన్ ను 43వ డివిజన్ కార్పోరేటర్ ఈదురు అరుణ విక్టర్, డివిజన్ యూత్ నాయకులతో కలిసి నిర్వాహించారు. ఈ సందర్భంగా అరూరి విశల్ మాట్లాడుతూ సామాజిక మధ్యమాల ద్వారా ప్రతిపక్షాలు అధికార పార్టీ బిఆరెస్ పై కావాలనే బురద జల్లే ప్రయత్నం చేస్తున్నాయని అన్నారు. సోషల్ మీడియా తోనే బిఆరెస్ యువత కార్యకర్తలు నాయకులు సమాధానం చెప్పాలని అందుకు సిర్ధంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ పార్టీ కార్యాకర్తలు నాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ జెండా మోస్తున్న నన్ను గుర్తించండి

## కాంగ్రెస్ సీనియర్ నాయకులు కూచన రవీందర్

**ప్రభాతవార్త పోచమ్మ మైదాన్ సెప్టెంబర్ 06**



వరంగల్ నగర కాంగ్రెస్ అధ్యక్ష పదవి తనకు ఇవ్వాలని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కూచన రవీందర్ కోరారు. వరంగల్ కాశిబుగ్గ ప్రాంతం బిసి (పద్మశాలి) సామాజిక వర్గానికి చెందిన కూచన రవీందర్ కొండా దంపతుల ఆదేశానుసారం గాంధీభవన్‌లో తెలంగాణ కాంగ్రెస్ కమిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్‌ను బుధవారం మర్యాద పూర్వకంగా కలిశాడు. 40 సంవత్సరాలుగా కాంగ్రెస్ జెండా మోస్తూ పార్టీకి నిస్వార్ధంగా సేవ చేస్తున్న తనను గుర్తించి తనకు వరంగల్ నగర అధ్యక్ష పదవి ఇవ్వాలని కోరారు. ఈ మేరకు మహేష్‌గౌడ్‌కు వినతి పత్రం అందజేశారు.

# బీసీలను చిన్న చూపు...అగ్రవర్ణాలకు పెద్ద పీట

## ప్రజల సంపదను కొల్లగొడుతున్న పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి

## ఎమ్మెల్యే కాంట్రాక్టు పనులతో నడికూడ గుట్ట ఖాళీ

## జాతీయ బీసీ సంక్షేమ సంఘం పరకాల నియోజక వర్గ ఇంచార్జ్ మల్లేశం గౌడ్ ఆరోపణలు



**నడికూడ, ప్రభాతవార్త:**

బీసి ఓట్లతో గెలిచిన పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అగ్రకుల సామాజిక వర్గాల వారిని గ్రామానికో దొరను దగ్గర పెట్టుకొని బీసీలకు అన్యాయం చేస్తున్నారని బీసీ సంక్షేమ సంఘం పరకాల నియోజక వర్గ ఇంచార్జ్ ఆముదాలపల్లి మల్లేశం గౌడ్ ఆరోపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గడిచిన నాలుగు సంవత్సరాల కాలంలో ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి తన అధికారాన్ని సొంత లాభాలకు వాడుకంటూ తమ అగ్ర కులాల వారిని బినామీలుగా పెట్టుకొని కాంట్రాక్టులు చేస్తూ కోట్లు సంపాదించారన్నారు. అదే విదంగా నడికూడ సర్పంచ్ ఊర రవిందర్‌రావుకు నన్ను విమర్శించే స్థాయి లేదని అన్నారు. నడికూడ గుట్టను(నడికూడ గ్రామ సంపద) ఎమ్మెల్యే కాంట్రాక్టు పనులకు దారాదత్తం చేసి నడికూడ ప్రజలను మోసం చేస్తున్నాడని విమర్శించారు. నడికూడలో ఎమ్మెల్యే చేసే కాంట్రాక్టు పనులకు గుమస్తాగా పని చేస్తూ ఆయన ఇచ్చే కమీషన్లకు అలవాటు పడిన సర్పంచ్ రవిందర్‌రావు నాతో ఎక్కడా సరికాడని అన్నారు. ప్రజల ఆదరాభిమానాలతో సర్పంచ్‌గా గెలిచిన నన్ను అధికార భలంతో అనేక రకాలుగా ఇబ్బందులకు గురి చేసిన ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి వలనే నా సర్పంచ్ పదవికి రాజీనామా చేశానన్నారు. నీను సర్పంచ్ అన్న కారణంగానే చేసిన పనులకు బిల్లులు రానివ్వకుండా ఇబ్బందులకు గురి చేశారని ఆరోపించారు. సర్పంచ్ పదవికి రాజీనామా చేశాను కాని నీను ప్రజాక్షేత్రంలోనే ఉన్నానని అన్నారు. పరకాల నియోజక వర్గంలో ఎక్కడా చూసినా బీసి ప్రజాప్రతినిదులపై తన అధికారాన్ని చూపిస్తూ వారిని అణగదొక్కుతున్నారని అన్నారు. ఒ పక్క దళితులను చిన్న చూపు చూస్తూ వారిపై అణుచిత వాఖ్యలు చేసిన దర్మారెడ్డికి ఈ సారి ఓటమి తప్పదని అన్నారు. అదే విదంగా బీసిల సంక్షేమానికి పాటుపడుతున్న నన్ను విమర్శించిన ఆగ్రవర్ణాలకు చెందిన సర్పంచ్ రవిందర్‌తో ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి క్షమాపలు చెప్పించాలని లేనట్లయితే బీసిలమంతా ఏకమై దర్నా కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు.

# ఏకేవిఆర్ విద్యార్థులకు పుస్తక బహుకరణ

**భీమదేవరపల్లి సెప్టెంబర్ 06 ప్రభాతవార్త:**

ఏకేవిఆర్ కళాశాలలో విద్యార్థులకు పుస్తక బహుకరణ ఎమ్మార్వో వెంకట భాస్కర్ చేతుల మీదుగా అందజేశారు. బుధవారం కళాశాల కరస్పాండెంట్ సెక్రెటరీ డాక్టర్ అలిగిరెడ్డి సుదర్శన్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మార్వో వెంకట భాస్కర్ రిటైర్డ్ సీవియర్ అద్యాపకులు సుధీర్ రెడ్డి చేతుల మీగా మాజీ ఎమ్మెల్యే ఎంసీఆర్సీ అధ్యక్షులు అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డి ఆర్థిక సహకారంతో ఉన్నత విద్యతో ఉత్తమ అవకాశాలు ( గెట్ రెడీ టు జాబ్ ) ముద్రించిన పుస్తకాన్ని అతిథుల చేతుల మీదుగా విద్యార్థులకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ప్రతాపరెడినడ శ్రీకాంత్ అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



జనగామ వార్త

# వైద్య ఆరోగ్యరంగానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట

**- ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య**

**జఫర్‌గడ్, సెప్టెంబరు 6 ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం వైద్యరంగానికి అధిక ప్రాధాన్యతను ఇస్తుందని ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రం రాష్ట్ర ప్రభుత్వం, వైద్య ఆరోగ్యశాఖ ద్వారా నూతనంగా ఏర్పాటు చేసిన డయాలసిస్ కేంద్రంను ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జఫర్‌గడ్ మండలకేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రం నందు నూతనంగా ఏర్పాటు చేసిన డయాలసిస్ సెంటర్, దీంతో కిడ్నీ పేషెంట్స్ ఎవరైతే ఉన్నారో వారందరికి డయాలసిస్ సేవలు ప్రభుత్వ పరంగా ఉచితంగా అందుబాటులోకి రానున్నాయని తెలిపారు. నియోజకవర్గంలో ఉన్న కిడ్నీపేషెంట్స్ ఈ డయాలసిస్ సేవలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సీఎం కేసీఆర్ నియోజకవర్గానికి వందపడకల ఆస్పత్రి మంజూరు కావడం జరిగిందని, ఉపముఖ్య మంత్రి వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ మంత్రిగా ఉన్నప్పుడు సీఎం కేసీఆర్ ఆశీస్సులతో వరంగల్‌కు కాళోజీ హెల్త్ యూనివర్సిటీ మంజూరు కావడం, అదేవిధంగా జఫర్‌గడ్ మండలానికి నలబై పడకల ఆస్పత్రి మంజూరు కావడం



ఇటీవల నియోజకవర్గానికి డయాగ్నోస్టిక్ సెంటర్ మంజూరు అయ్యాయని తెలిపారు. నియోజకవర్గానికి వందపడకల ఆస్పత్రి మంజూరు కావడంతో నియోజకవర్గ ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించడానికి వీలవుతుందని, 24గంటల వైద్యసేవలు అందించడానికి కూడా అవకాశం ఉంటుందని తెలిపారు. ఒక డాక్టర్‌గా ఈ నియోజకవర్గ ఎమ్మెల్యేగా నియోజకవర్గ ప్రజల ఆరోగ్య పరిరక్షనే నా ధ్యేయం, ఆ లక్ష్యంతోనే నేను పనిచేస్తానన్నారు. వందపడకల ఆస్పత్రి మంజూరు కావడం గర్వకారణంగా ఉందని, ఎన్నో ఏండ్ల నా కల చిరకాల వాంఛ నెరవేరిందని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ రడపాక సుదర్శన్, మార్కెట్ చైర్మన్ గుజ్జరి రాజు, పార్టీ మండల అధ్యక్షులు జైపాల్‌రెడ్డి, వైస్ ఎంపీపీ కొడారి కనకయ్య, రైతు సమన్వయ సమితి కోఆర్డినేటర్ శంకర్, సర్పంచ్ నర్సింగరావు, డీసీహెచ్ ఎస్ డాక్టర్ సుగుణాకర్‌రాజు, పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్‌రాజు, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

# దేశాన్ని తాకట్టు పెట్టిన ప్రధాని మోడీ

**-హామీలు నిలబెట్టుకోకుండా ద్రోహం చేసిన సీఎంకేసీఆర్**

**జఫర్‌గడ్, సెప్టెంబరు 6 ప్రభాతవార్త :** ప్రధాని మోడీ ప్రభుత్వ రంగ సంస్థలను కార్పోరేట్ సంస్థలకు కట్టబెడుతూ దేశ సంపదను కార్పోరేట్ శక్తులకు చౌకగా అప్పగిస్తున్నాడని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు రాపర్తి సోమయ్య అన్నారు. సీపీఎం మండల కమిటీ ఆధ్వర్యంలో బుధవారం గాంధీ చౌరస్తానుంచి తహసీల్దార్ కారానయలయం వరకు బీఆర్ఎస్, బీజేపీ అనుసరిస్తున్న ప్రజా వ్యతిరక విధానాలను నిరసిస్తూ ర్యాలీ నిర్వహించారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తహసీల్దార్ కార్యాలయంలో అందచేశారు. ఈసందర్భంగా సోమయ్య మాట్లాడుతూ సంవత్సరానికి



రెండుకోట్ల ఉద్యోగాలు ఇస్తానని నిరుద్యోగ విద్యావంతులను మోడీ మోసం చేశాడన్నారు. రాష్ట్రంలో సీఎం కేసీఆర్ డబుల్ బెడ్‌రూం ఇండ్లు కట్టిస్తానని, నిరుద్యోగులకు సంవత్సరానికి లక్ష ఉద్యోగాలు ఇస్తానని హామీ ఇచ్చి మాటను తుంగలో తొక్కాడని, కాంట్రాక్టు కార్మికులను రెగ్యులర్ చేయడంలో ప్రభుత్వం విఫలం చెందిందన్నారు. రాష్ట్రంలో వివిధ ప్రభుత్వరంగ విభాగాలను ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీచేయాలన్నారు. ఇచ్చిన వాగ్దానం అమలు చేయని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ తప్పుడు విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమం చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి వర్గసభ్యులు కాట సుధాకర్, గుండెబోయిన రాజు, వడ్లకొండ సుధాకర్, నల్లతీగల శ్రీను, నాయకులు కృష్ణ, యాదన్న, కొమురయ్య, రవి, రామచంద్రు, సురేందర్, యాకయ్య, యాదమ్మ, లక్ష్మీ, శోభ పాల్గొన్నారు.

## ఆన్‌లైన్ ఓటరు నమోదు వెంటనే పూర్తిచేయాలి

**- ఆర్డీవో, ఈఆర్వో వాసం రామ్మూర్తి**



**స్టేషన్‌ఘన్‌పూర్, సెప్టెంబరు 6 ప్రభాతవార్త :** ఆన్‌లైన్ ఓటరు నమోదు ప్రక్రియ వెంటనే పూర్తి చేయాలని స్థానిక ఆర్డీవో, ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ వాసం రామ్మూర్తి అన్నారు. బుధవారం డివిజన్‌కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో నియోజకవర్గ స్థాయి తహసీల్దార్లకు డిప్యూటీ తహసీల్దార్లకు, సూపర్‌వైజర్ ఆఫీసర్లతో అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఇటీవల ఆగస్టు 26, 27న అలాగే సెప్టెంబరు 2, 3తేదీలలో నిర్వహించిన ప్రత్యేక ఓటర్ల నమోదు కార్యక్రమం నందు తీసుకున్న ఫారం-6, కొత్త ఓటర్ల నమోదు ఫారం-7, మరణించిన డబుల్ ఓటర్ల తొలగింపు, ఫారం-8 మార్పులు చేర్పులు దరఖాస్తుల విచారణపై ఎంతవరకు పురోగతిని సాధించారనే విషయాన్ని చర్చించారు. అదేవిధంగా ఆన్‌లైన్‌నందు ఓటరు నమోదు వెంటనే పూర్తిచేయుటకు సూపర్‌వైజర్ ఆఫీసర్‌లతో చర్చించి వారికి తగు సూచనలు జారీచేశారు. నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. సమావేశంలో స్థానిక తహసీల్దార్ వెంకటేశ్వర్లు, డిప్యూటీ తహసీల్దార్ విజయ్‌కుమార్, నియోజకవర్గంలోనితహసీల్దార్లు, డిప్యూటీ తహసీల్దార్లు, సూపర్‌వైజర్ ఆఫీసర్లు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ రాష్ట్రనాయకుడి జన్మదిన వేడుకలు



**లింగాలఘణపురం, సెప్టెంబరు 6 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర మాజీ ఉపముఖ్య మంత్రి, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి ఆధ్వర్యంలో లింగాలఘణపురం బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మబ్బు కరుణాకర్ జన్మదిన వేడుకలు బుధవారం ఎమ్మెల్సీ క్యాంపు కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా కరుణాకర్ కేక్ కట్‌చేసి ఎమ్మెల్సీ కడియం శ్రీహరి ఆశీర్వాదం తీసుకున్నారు. కార్యక్రమంలో మండల జడ్పీటీసీ గుడి వంశీధర్‌రెడ్డి, కళ్లెం గ్రామ మాజీ సర్పంచ్ మార్పు శ్రీనివాస్‌రెడ్డి, స్నేహ యూత్ అధ్యక్షులు మబ్బు క్రాంతికుమార్, 50మంది యువకులచే బీఆర్ఎస్‌వీ రాష్ట్ర నాయకులు కరుణాకర్ ఎమ్మెల్సీని కలిసారు.

## నియోజకవర్గంలో బీజేపీ జెండా ఎగురవేయడం ఖాయం

**స్టేషన్‌ఘన్‌పూర్, సెప్టెంబరు 6 ప్రభాతవార్త :** బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా బీజేపీ రాష్ట్ర నాయకులు బొజ్జపల్లి సుభాష్ బుధవారం దరఖాస్తు చేసుకున్నారు. ఈసందర్భంగా సుభాష్ మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్షులు కిషన్‌రెడ్డి, మురళీధర్‌రావు, బండిసంజయ్, గరికపాటి మోహన్‌రావు, బీజేపీ కార్యకర్తల ఆశీస్సులతో స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ గడ్డమీద బీజేపీ జెండా ఎగురవేయడానికి ఎమ్మెల్యే టికెట్ ఆశిస్తున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు, మాజీ జడ్పీటీసీ, ఎంపీపీ గోరంట్ల బలరాం, వరంగల్ పార్లమెంట్ కోకన్వీనర్ ఇనుగాల యుగంధర్‌రెడ్డి, ధర్మసాగర్ మండల సీనియర్‌నాయకులు జితేందర్‌రెడ్డి, దళిత మోర్చ జిల్లా ప్రధాన కార్యదర్శి రడపాక ప్రదీప్, బీజేపీ నాయకులు గంటి ఉపేందర్, సోషల్ మీడియా అసెంబ్లీ కోకన్వీనర్ తౌటిరెడ్డి రాజేశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థుల మానసిక పరిజ్ఞానం పరిపక్వతపై అవగాహన సదస్సు

**జనగామ టౌన్, సెప్టెంబరు 6 ప్రభాతవార్త :** జనగామ జిల్లా యశ్వంతాపూర్‌లోని క్రీస్తుజ్యోతి ఇంజనీరింగ్ కళాశాలనందు బుధవారం విద్యార్థుల మానసిక పరిజ్ఞానం, పరిపక్వతపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈసదస్సును



కామెల్ ఇన్‌స్టిట్యూట్ అధినేత మురళీధర్ కళాశాల యాజమాన్యం సహకారంతో నిర్వహించారు. విద్యార్తులకు కావాల్సిన బోధనా పద్ధతులపై అవగాహన, విషయ పరిజ్ఞానం, చదువుపట్ల శ్రద్ధ, అనుదిన అభివృద్ధి, నైతిక విలువలు వంటి అత్యంత విలువైన విషయాలపై బోధించారు. తీరుపై కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.చంద్రశేఖర్‌రెడ్డి, డైరెక్టర్ రెవ.ఫాదర్ డాక్టర్ విజయపాల్ ప్రశంసించారు. అనంతరం అవగాహన సదస్సును నిర్వహించిన ముళీధర్‌ను ఘనంగా సత్కరించారు.

## పల్లాను కలిసిన చిల్పూర్ గుట్టచైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు



**చిల్పూర్, సెప్టెంబరు 6 ప్రభాతవార్త :** చిల్పూర్ మండలంలో కొలువైనటువంటి శ్రీబుగులు వేంకటేశ్వరస్వామి అభివృద్ధి ఆలయ కమిటీ చైర్మన్ బుధవారం రాష్ట్ర రైతుబంధు సమితి అధ్యక్షులు పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో చిల్పూర్ గుట్ట వెంకటేశ్వరస్వామికి రూ.10కోట్లు నిధులు మంజూరు చేసిన సందర్భంగా గుట్ట చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు హైదరాబాద్‌లోని పల్లా నివాసానికి వెళ్లి మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి కృతజ్ఞతలు తెలిపారు. ఈసందర్భంగా గుట్ట చైర్మన్ మాట్లాడుతూ చిల్పూర్‌లో కొలువైనటువంటి వెంకన్న స్వామి అని, చిల్పూర్ గుట్ట దేవస్థానంను మినీ తిరుపతి పుణ్యదేవస్థానంగా స్వామివారి ఆశీస్సులతో చేస్తానని పేర్కొన్నారు.

## బీఆర్ఎస్‌ను వీడీ ఝాన్సీరెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిక

**దేవరుప్పుల, సెప్టెంబరు 6 ప్రభాతవార్త :** దేవరుప్పుల మండలం సింగరాజుపల్లి గ్రామ ఎంపీటీసీ ధరావత్ తండా చింతబాయి తండా, నల్లకుంట తండా, దొడ్ల



బండ తండా, కొత్త తండా గోప్యా నాయక్ తండా బీఆర్ఎస్ పాఈర్ట నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్‌పార్టీ పాలకుర్తి నియోజకవర్గ అభ్యర్థి ఝాన్సీ రెడినడ సమక్షంలో చేరారు. లంబాడా గిరిజన ప్రజలను బీఆర్ఎస్‌పార్టీ అన్ని విధాలుగా మోసం చేసిందని, కాంగ్రెస్ పార్టీయే లంబాడా ప్రజల సంక్షేమానికి తోడ్పడిందని అందుకే బీఆర్ఎస్ ను వీడి కాంగ్రెస్‌లో చేరుతున్నట్లు వారు తెలిపారు. రాబోయే ఎన్నికల్లో పాలకుర్తిలో ఎర్రబెల్లి దయాకర్‌రావును ఓడించాలని ఈసందర్భంగా లంబాడాలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి నియోజకవర్గ అభ్యర్థి హనుమండ్ల ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం లంబాడాలకు తీవ్ర ద్రోహం చేసిందని, అభివృద్ధికి దూరంగా కనీస మౌలిక సదుపాయాలు అయిన విద్య, వైద్యం, తాగునీరు కూడా కల్పించలేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే ఎస్టీ డిక్లరేషన్‌లో చెప్పినట్లుగా ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు రూ.12లక్షల ఆర్థికసాయం, అన్ని ప్రభుత్వ కాంట్రాక్టులలో ఎఈస్సలకు 18శాతం, ఎస్టీలకు 12శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని, ఇందిరమ్మ పక్కాఇళ్ల పథకం ద్వారా ఇల్లులేని ప్రతీ ఎస్సీ ఎస్టీకుటుంబానికి ఇంటిస్థలం, ఇంటి నిర్మాణానికి రూ6లక్షలు అందచస్తామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారికి ఝాన్సీ రెడ్డి అభినందించారు. మండల పార్టీ అధ్యక్షులు పెద్ది కృష్ణమూర్తి, తెలంగాణ ఉద్యమకారుడు పాలకుర్తి నియోజకవర్గ నాయకుడు ఇప్ప పృథ్వీరెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్‌పార్టీలో చేరిన వారిలో బిక్యనాయక్, బీఆర్ఎస్ అధ్యక్షులు అంబోతు రాజు, మాజీ ఆదర్శ రైతు కునుసోతు రాము, సీనియర్ నాయకులు కైలా, కిషన్, పరమేష్, మీనా, రమేష్, హరియా, జితేందర్, యాకూ, అంగోత్ కిషన్ పాల్గొన్నారు.

## లయోల హైస్కూల్‌లో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు



స్టేషన్‌ఘన్‌పూర్, సెప్టెంబరు 6 ప్రభాతవార్త : డివిజన్ కేంద్రంలోని లయోల హైస్కూల్‌లో శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా విద్యార్థిని విద్యార్థులు ఉట్టికొట్టి శ్రీకృష్ణుని,గోపికల వేషధారణలో ఉపాధ్యాయులను, తల్లిదండ్రులను విద్యార్థులను అలరించారు. అనంతరం ప్రిన్సిపాల్ ఏలే శ్రీనివాస్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో కరస్పాండెంట్ పాలకుర్తి శ్రీధర్ ముఖ్య అతిథిగా పాల్గొని కృష్ణాష్టమి ప్రత్యేకతను విద్యార్థులకు వివరించి శ్రీకృష్ణ గోపికల వేషధారణలో అలరించిన విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు సాంబారి సత్యనారాయణ, మండలశంకర్, ఉపాధ్యాయులు తాళ్లపల్లి మధు, కలకోల రమేష్, చింతకింద సుధాకర్, బి.వీరేశం, పాలవెల్లి రమేష్, నూతనగంటి సుధాకర్, పూజారి చంద్రమోహన్, రవీందర్, మంద మేఘమాల, మంజుల, వసంత, శ్రీలత, కావ్య, రజిత, జయప్రద, ఎలేంద్ర, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

# పాలకుర్తి వార్త

## పేద కుటుంబాలకు అండగా సీఎం సహాయక నిధులు



దేవరుప్పుల, సెప్టెంబరు 6 ప్రభాతవార్త : దేవరుప్పుల గ్రామానికిచెందిన రెడ్డిరాజుల లాలయ్యకు తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఆదేశాల మేరకు సీఎం సహాయ నిధి కింద రూ.60వేల చెక్కును బీఆర్ఎస్ మండపార్టీ అధ్యక్షుడు తీగల దయాకర్‌గౌడ్ రైతు మండల రైతు కోఆర్డినేటర్ ఈదునూరి నరసింహారెడ్డి, జిల్లా గ్రంథాలయ డైరెక్టర్ కారుపోతుల భిక్షపతి చేతులమీదుగా అందచేశారు. కార్యక్రమంలో గ్రామపార్టీ అధయక్షుడు లొడంగి వెంకటేశ్వర్లు, గ్రామ వార్డుసభ్యులు, నాతి అంజయ్య, గ్రామ కార్యదర్శి జోగు ఐలమల్లు, టీఆర్ఎస్ నాయకులు తోటకూరి కిష్టయ్య, తీగల కొండయ్య, రెడ్డిరాజుల రేష్, రెడ్డిరాజుల కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటాలు చేయాలి



పాలకుర్తి, సెప్టెంబరు 6 ప్రభాతవార్త : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజల భాగస్వామ్యంతో ఐక్య పోరాటాలు నిర్వహిస్తామని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు చిట్యాల సోమన్న, మండల కార్యదర్శి మాచర్ల సారయ్య అన్నారు. బుధవారం మండలంలోని గూడూరు, మంచుప్పుల గ్రామంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై నిరసనలు వ్యక్తం చేశారు. ఈసందర్భంగా వారు హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో బాబురాజు, సంపత్, శ్రీను, మల్లేశ్, బయ్యన్న, కుమార్, కాకర్ల బాబు, బి.వెంకన్న, జి.లక్ష్మీ, కె.సోమయ్య, పి.ఐలయ్య, మల్లయయ, భిక్షం, సోమన్న, యాదమ్మ, రేణుక, లక్ష్మీ, ప్రవీణ్, మహేష్, యాకయ్య, బాలమ్మ, యాకమ్మ పాల్గొన్నారు.

## పోచంపల్లి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన నాగిరెడ్డిపల్లి గ్రామస్తులు



బచ్చన్నపేట, సెప్టెంబరు 6 ప్రభాతవార్త : ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి చిత్రపటానికి మండలంలోని నాగిరెడ్డిపల్లి గ్రామంలో బుధవారం గ్రామస్తులు పాలాభిషేకం చేశారు. మాజీ మండల అధ్యక్షులు గొల్లపల్లి ఆంజనేయులుగౌడ్ గ్రామస్తులతో కలిసి మాట్లాడుతూ ఉమ్మడి వరంగల్‌జిల్లాతోపాటు బచ్చన్నపేట మండలంలోని పలువురిని ఆర్థికంగా ఆదుకోవడమే కాకుండా తమ గ్రామమైన నాగిరెడ్డిపల్లిగ్రామాన్ని దత్తత తీసుకుని అభివృద్ధి చేస్తానని అన్నారని, అందుకుగాను గ్రామస్తులందరం కలిసి పాలాభిషేకం చేశామన్నారు. కార్యక్రమంలో గొల్లపెల్లి మల్లేశ్, బూడిద శ్రీనివాస్, తిరుపతి, భాస్కర్‌రెడ్డి, బాబు,మహేష్, రాజు, సుదర్శన్ పాల్గొన్నారు.

## కన్నుల పండువగా శ్రీకృష్ణ జయంతి వేడుకలు



తరిగొప్పుల, సెప్టెంబరు 6 ప్రభాతవార్త : మండలకేంద్రంలోని స్థానిక శ్రీకృష్ణ గీతా మందిరం నందు శ్రీకృష్ణ జయంతిని పురస్కరించుకుని భక్తకమిటీ ఆధ్వర్యంలో పూజలు,వ్రతాలు బుధవారం రోజున కన్నుల పండువగా నిర్వహించారు. మందిరంలోని శ్రీకృష్ణుని విగ్రహానికి వివిధ పుష్పాలతో శోభాయ మానంగా అలంకరించి భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు. అనంతరం శ్రీకృష్ణ భగవానుని శోభాయాత్ర కార్యక్రమం చేయగా మహిళలు భక్తులు పాల్గొన్నారు. చిన్నారుల శ్రీకృష్ణ, గోపికల వేషధారణ ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

## ఘనంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు



బచ్చన్నపేట, సెప్టెంబరు 6 ప్రభాతవార్త : శ్రీ కృష్ణాష్టమి సందర్భంగా ప్రబోధ సేవా సమితి హిందూ జ్ఞాన వేదిక వారి ఆధ్వర్యంలో బచ్చన్నపేట మండలంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. సకల ప్రాణికోటికి ఏ శక్తి ఆధారమై ఉన్నదో సూది మొనంత జాగా ఖాళీ లేకుండా ఈ జగత్తులోయు అణువణువునా ఏశక్తి అయితే నిండి ఉన్నదో ఆ శక్తి శరీరం ధరించి వచ్చినదో ఆయనే శ్రీకృష్ణ భగవాన్ అని, దేవాది దేవుడు మానవాకారంతో వచ్చి పుట్టిన సమయం పవిత్రమైనదని, గొప్పదని తెలిసి పండుగగా జరుపుకుంటున్నామని హిందూ జ్ఞాన వేదిక సభ్యులు తెలిపారు. కార్యక్రమంలో ప్రభోధ సేవాసమితి హిందూ జ్ఞాన వేదికజనగామ కమిటీ భువనగిరి కమిటీ చేరానయల కమిటీ వాణి స్కూల్ రామకృష్ణ, స్కూల్ పిల్లలు, భక్తులు పాల్గొన్నారు.

## కేసీఆర్ పాలనకు చరమగీతం పాడాల్సిందే

### బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు భూక్య జవహర్ లాల్



వెంకటాపూర్, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త : రాబోయే ఎన్నికల్లో తెలంగాణ సమాజం తిరగబడి కేసీఆర్ రాక్షస పాలనను తరిమి కొడుతుందని బిజెపి ములుగు జిల్లా ఉపాధ్యక్షుడు భూక్య జవహర్ లాల్ అన్నారు. మండలంలోని పావయ్యపల్లెలో ప్రధాని నరేంద్ర మోడీ 9 ఏళ్ల పాలనలో చేసిన అభివృద్ధి పనులను ప్రజల్లోకి తీసుకెళ్లే ఒదుకు ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోరాడి సాధించుకున్న తెలంగాణలో ప్రభుత్వ అణిచివేత లను, బలిదానాలను, తిరుగుబాటులను చూసి ప్రజలు చైతన్యవంతుల య్యారని అన్నారు. ఉద్యమ సమయంలో, ఎన్నికల సమయంలో కేసీఆర్ ఇచ్చిన హామీలను విస్మరించారని తెలిపారు. ఒక చేత్తో రైతు బంధు ఇస్తూ మరో చేత్తో 30 రోజుల పాటు ధాన్యం కొనకుండా బస్తాకు కోతలు పెడుతూ రైతులు నష్టపోయేలా చేశారని అన్నారు. పేపర్ల లీకేజీ కారణంగా 30 లక్షల మంది నిరుద్యోగులు నష్టపోవాల్సి వచ్చిందన్నారు. ప్రభుత్వాలు దళిత గిరిజనులకు ఇచ్చిన భూములను లాక్కుంటున్నారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రచార కార్యదర్శి తక్కళ్లపల్లి సుమన్ రావు, బిజెపి బూత్ అధ్యక్షులు ధరంసోత్ ప్రేమ్‌సింగ్, మండల ప్రధాన కార్యదర్శి కాసర్ల సురేష్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు పల్లెర్ల సతీష్, సోషల్ మీడియా ఇంచార్జ్ బండారి రమేష్, కార్యవర్గ సభ్యులు బోడ రాజేందర్, గూళ్ళ వెంకటేష్, మొగిలిచర్ల రాజ్ కుమార్, మూడెళ్ల గణేష్, బోడ నవీన్, తంగళ్లపల్లి శ్రీధర్, అజ్మీర రూప్ సింగ్, అజ్మీర సోనా సింగ్, మూడేళ్ల రామస్వామి, గూగుల్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన దంపతులను ఆశీర్వదించిన మంత్రి



పాలకుర్తి, సెప్టెంబరు 6 ప్రభాతవార్త : మండలంలోని ముత్తారం గ్రామంలో పలు వివాహాలకు రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి దయాకర్‌రావు హాజరై నూతన దంపతులను ఆశీర్వదించారు. బుధవారం ముత్తారం గ్రామానికి చెందిన కూనూరు కుమారస్వామి కుమార్తె స్వాతి మహేశ్‌గౌడ్‌ల వివాహానికి మంత్రి హాజరై ఆశీర్వదించారు. ఆయన వెంట మండల పార్టీ అధ్యక్షుడు పసునూరి నవీన్, గ్రామసర్పంచ్ కల్వల భాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను ఓడించాలి



పాలకుర్తి, సెప్టెంబరు 6 ప్రభాతవార్త : రాబోయే ఎన్నికల్లో రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీని ఓడించేందుకు కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి పిలుపునిచ్చారు. బుధవారం మండలంలోని ఎల్లరాయుని తొర్రూరు, ఈరవెన్ను గ్రామ కమిటీలను జనగామ జిల్లా అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి, నియోజకవర్గ కాంగ్రెస్ నాయకురాలు హనుమండ్ల ఝాన్సీ రాజేందర్‌రెడ్డి ఆదేశానుసారం బుధవారం ఎల్లరాయుని తొర్రూరు ఈరవెన్ను గ్రామకాంగ్రెస్ కమిటీలను ఎన్నుకున్నారు. తొర్రూరు గ్రామ పార్టీ అధ్యక్షుడుగా చిలువేరు బాలరాజు, ప్రధాన కార్యదర్శిగా పసులాది ఐలయ్య, ఉపాధ్యక్షులుగా పులిభాస్కర్, కడుదూరి ప్రభాకర్, బత్తోజు రమేష్, కోశాధికారి గా సంగిరవి, కార్యదర్శిగా కత్తుల రాజు, గ్రామ కమిటీ అధ్యక్షుడుగా గురుస్వామి, కార్యదర్శిగా రవిలను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో గణేష్, మల్లారెడ్డి, భాస్కర్, రాజు, సుధాకర్, రాములు, సంపత్, పర్వతాలు, మహేందర్‌రెడ్డి, రామస్వామి పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే టికెట్‌కు దరఖాస్తు చేసుకున్న మాదాసు వెంకటేశ్



స్టేషన్‌ఘన్‌పూర్, సెప్టెంబరు 6 ప్రభాతవార్త : నాంపల్లిలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఎస్సీ నియోజకవర్గ మిషన్ 19 రాష్ట్ర కోఆర్డినేటర్ నల్లు ఇంద్రసేనారెడ్డికి స్టేషన్‌ఘన్‌పూర్ అసెంబ్లీ ఎన్నికల ఎమ్మెల్యే టికెట్ కొరకు బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాదాసు వెంకటేశ్ బుధవారం దరఖాస్తు చేసుకున్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ ప్రజలకు సేవ చేయాలనే తలంపుతో బీజేపీ తరుపున ఎమ్మెల్యే టికెట్ ఆశిస్తున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనగామ జిల్లా ఇన్‌చార్జి పొనుగోటి పాపారావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కెవిఎల్ఎన్.రెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి శివరాజ్‌యాదవ్, నియోజకవర్గ పరిధిలోని మండలపార్టీ అధ్యక్షులు గట్టు కృష్ణగౌడ్, వల్లాల వెంకటేశ్, గొరిగెసంపత్, గంకిడి శ్రీనివాస్‌రెడ్డి, పెండ్యాల దిలీప్, కత్రేవుల రాజు, తౌటి సురేష్ పాల్గొన్నారు.

# వైభవంగా ఆలయ ప్రతిష్ఠ మహోత్సవం

- రెండో రోజు కొనసాగిన విశిష్ట కార్యక్రమాలు
- మారుమ్రోగిన గోవిందనామ స్మరణలు

**భూపాలపల్లి రూరల్, సెప్టెంబరు 6, ప్రభాతవార్తః**

భూపాలపల్లి పట్టణంలోని మంజూర్‌నగర్‌లో గల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం పక్కన నిర్వహిస్తున్న శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రతిష్ఠా మహోత్సవ కార్యక్రమం అంగరంగ వైభవంగా సాగుతోంది. రెండవ రోజు మహోత్సవ వేడుకల్లో భాగంగా విష్వక్సేనారాధనం, పుణ్యాహవాచనం, అగ్ని ప్రణయనం, కుంభారాధనం, ఉక్త హోమములు, పంచగవ్యక్షీరాధివాసములు, అధివాసహోమ ములు, హారతి కార్యక్రమాలు కన్నుల పండుగగా నిర్వహించారు. ఈ వేడుకల్లో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి దంపతులు పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో ప్రజలందరికి సంక్షేమ ఫలాలు అందుతున్న గ్రామంలో ఆ వెంకటేశ్వర స్వామి వారి చల్లని చూపు ఉండాలని ప్రజలందరూ సుభిక్షింగా ఉండాలని ఆకాంక్షించారు. కాగా, వెంకటేశ్వరస్వామి గోవిందా గోవిందా.. ఓం నమో వెంకటేశాయ.. నామ



స్మరణలతో ఆలయంతో పాటు చుట్టూ పరిసరాలు మారుమ్రోగాయి. వేడుకల్లో భాగంగా అన్నదానం నిర్వహించారు.




## బిఆర్ఎస్ పార్టీలో పలువురి చేరిక..

**-కండువా కప్పి పార్టీలోకి స్వాగతించిన ఎమ్మెల్యే గండ్ర**



**గణపురం, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త**

గణపురం మండలకేంద్రానికి చెందిన కాంగ్రెస్, బిజేపికి చెందిన 200మంది ఒడ్డెర కులస్థులు జిల్లా మార్కెట్ కమిటీ ఛైర్మన్ పోలసాని లక్ష్మీనరసింహ రావు ఆధ్వర్యంలో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి సమక్షంలో పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పి ఎమ్మెల్యే పార్టీలోకి స్వాగతించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే గండ్ర మాట్లాడుతూ..సిఎం కేసిఆర్ నాయకత్వంలో అందరూ కలిసికట్టుగా రావాలని, సంక్షేమ పథకాలను అభివృద్ధి చేస్తున్న ప్రభుత్వానికి యువకులు అండగా నిలవాలని కోరారు. పార్టీలో చేరిన వారిలో శివరాత్రి సారయ్య, దండుగుల రవీందర్, బత్తుల రవి, దండుగుల అనిల్, గుర్రం కుమురుమల్లు, దండుగుల శంకర్, దేవేళ్ల శివప్రసాద్, గుర్రం సాంభరాజు, దండుగుల శివ, గంధం రవి, గుర్రం కుమార్, గుర్రం భాస్కర్, గుర్రం రాజు, మిరియాల కుమార్, మిరియాల ప్రదీప్, సంపంగి కిరణ్, సంపంగి ఉదాకర్, మిరియాల ప్రకాష్, మిరియాల రాజు, దండుగుల ఐలుమల్లు, దండుగుల శేషు, శివరాత్రి సుధాకర్, శివరాత్రి రాజు, శివరాత్రి చందు, మిరియాల రాము, గుర్రం వంశీ, దండుగుల మొగిలి, దండుగుల మధు, శివ, చందుతో పాటు 150మంది పార్టీలో చేరినట్లు ప్రకటించారు.

## 18ఏండ్లు నిండిన వారు ఓటరుగా నమోదు చేసుకోవాలి

**-జడ్పీ సిఈఓ విజయలక్ష్మీ**

**చిట్యాల, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త**

18ఏండ్లు నిండిన ప్రతి యువతి యువకుడు ఓటరుగా నమోదు చేసుకోవాలని జడ్పీ సిఈఓ విజయలక్ష్మీ అన్నారు. అమేరకు మండలంలోని నవాబుపేట, తిరుమలాపూర్ గ్రామాలలో జరుగుతున్న ఓటరు నమోదు కార్యక్రమాన్ని ఆమె సందర్శించి ఈసందర్భంగా మాట్లాడారు. అక్టోబర్ ఒకటో తేదీ నాటి 18ఏండ్లు నిండే ప్రతి యువతీ, యువకులు ఓటరుగా నమోదు చేసుకోవాలని సూచించారు. ఇందుకోసం బిఎల్ఓలు, అంగన్‌వాడీ టీచర్లు, ఆశావర్కర్లు, ఇంటింటి సర్వే నిర్వహించాలని ఆదేశించారు. ఆమె వెంట ఎంపిడిఓ రామయ్య, ఎంపిఓ రామకృష్ణ, పంచాయతీ కార్యదర్శులు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.



## బీఆర్ఎస్‌లో చేరిన వడ్డెర సంఘం నాయకులు

**- సాదారంగా ఆహ్వానించి ఎమ్మెల్యే గండ్ర**



**భూపాలపల్లి రూరల్, సెప్టెంబరు 6, ప్రభాతవార్తః**

భూపాలపల్లి పట్టణం క్యాంపు కార్యాలయంలో గణపురం మండలానికి చెందిన వడ్డెర సంఘం నాయకులు బీఆర్ఎస్‌లో చేరారు. వీరికి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. వడ్డెర సంఘం నాయకులు బత్తుల రవి, శివరాత్రి సారయ్య, దండుగుల రవిందర్‌ల ఆధ్వర్యంలో సుమారు 50 మంది పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయశాఖ మార్కెట్ ఛైర్మన్ పోలుసాని లక్ష్మీనరసింహారావు, పీఏసీఎస్ పోరెడ్డి పూర్ణచంద్రారెడ్డి, సర్పంచ్ ఓదాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ నిర్మాణానికి అనిల్‌కుమార్ చేయూత

**- రూ. 50వేల చెక్కును ఎమ్మెల్యే అందజేత**

**భూపాలపల్లి రూరల్, సెప్టెంబరు 6, ప్రభాతవార్తః**



భూపాలపల్లి పట్టణంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ వెంకటేశ్వం స్వామి ఆలయ నిర్మాణానికి పట్టణానికి కోలి అనిల్‌కుమార్ చేయూతనందించారు. రూ. 50వేల విలువ గల చెక్కును భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డికి అందజేశారు. ఈ కార్యక్రమంలో జీఎంఆర్ఎం ట్రస్టు ఛైర్మన్ గండ్ర గౌతమ్‌రెడ్డి, కౌన్సిలర్లు శిరుప అనిల్, సజ్జనపు స్వామి, నాయకులు దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎలక్ట్రానిక్ ఓటరు ప్యాడ్‌పై అవగాహన కలిగి ఉండాలి

**-భూపాలపల్లి ఆర్డీఓ రమాదేవి**

**చిట్యాల, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త**



ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రంపై అవగాహన కలిగి ఉండాలని భూపాలపల్లి ఆర్డీఓ రమాదేవి అన్నారు. తహశీల్దార్ కార్యాలయంలో ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రంపై ఓటర్లకు అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఆర్డీఓ మాట్లాడుతూ..18ఏండ్లు నిండిన ప్రతి యువతి, యువకుడు ఓటరుగా నమోదు చేసుకోవాలని కోరారు. ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రంపై ఎలాంటి అపోహాలు ఉండకూడదని అన్నారు. వారివెంట తాసీల్దార్ సుమన్, ఓటర్లు ఉన్నారు.

## ఎంజీఎం హైస్కూల్‌లో ఘనంగా గోకులాష్టమి వేడుకలు

**గణపురం, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త**



గణపురం మండలంలోని చెల్పూర్‌లోని ఎంజీఎం హైస్కూల్‌లో శ్రీకృష్ణుని జన్మదిన వేడుకలను అరంగరంగ వైభవంగా నిర్వహించారు. ప్రైమరీ తరగతుల బాలికలు గోపిక స్త్రీ వేషాధరణలతో, బాలురు శ్రీకృష్ణుని వేషాధరణలతో ఆటలు, పాటలు, ఉట్టికొట్టడం వంటి పలు సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టడం ద్వారా విద్యార్తుల తల్లిదండ్రులు ఆనందోత్సహలతో, కేరింతలు కొడుతూ ఆహ్లాద వాతావరణం నెలకొల్పారు. ఈసందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ మాట్లాడుతూ.. కృష్ణుని అవతారం ఎంతో పవిత్రమైనదని పరందాముడు బహుళపక్ష అష్టమి తిథి రోజున రోహిణీ నక్షత్రంలో జన్మించడం వల్ల కృష్ణాష్టమి జన్మాష్టమి, గోకులాష్టమిగా జరుపుకుంటామని, శ్రీమహావిష్ణువు దశవతారాల్లో ఎనిమిదో అవతారమే శ్రీకృష్ణ అవతారం అని కృష్ణుని ప్రాశస్త్యం తెలియజేశారు, ఈకార్యక్రమంలో డైరెక్టర్‌లు గ్యాదంగి తిరుపతి, గ్యాదంగి రమాదేవి, సిలువేరు శ్రీనివాస్, ప్రిన్సిపాల్ మధూకర్, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయురాలు అవార్డు అందుకున్న జన్నే జ్యోత్స్న



**గణపురం, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త**

మండలంలోని మైలారం పాఠశాలలో ఉపాధ్యాయురాలు జన్నే జ్యోత్స్న జిల్లా స్థాయి ఉతత్మ ఉపాధ్యాయురాలు అవార్డు అందుకున్నారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకొని జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా మండలంలోని మైలారం జడ్పీహెచ్ఎస్‌లో మ్యాథ్స్ స్కూల్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న జన్నే జ్యోత్స్న జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయురాలు అవార్డుకు ఎంపికైంది. ఈసందర్భంగా జిల్లాకేంద్రంలోని కలెక్టర్ కార్యాలయం ఆవరణలోని ఇల్లందు క్లబ్‌లో మంగళవారం జరిగిన ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలలో ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి రామ్‌కుమార్ చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. ఈసందర్భంగా అవార్డు స్వీకరించిన జ్యోత్స్నను మైలారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు, పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు.

## శ్రీనారాయణ పాఠశాలలో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

**గణపురం, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త**



మండలకేంద్రంలోని శ్రీనారాయణ పాఠశాలలో శ్రీకృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. విద్యార్థినీ, విద్యార్థులు గోపిక, కృష్ణుల వేషాధారణలో రంగురంగుల వస్త్రాలు ధరించి పాఠశా లలో ఏర్పాటు చేసిన ఉట్టికొట్టు విద్యార్థులు సంబరాలు చేసుకున్నారు. ఈవేడుకల్లో ప్రిన్సిపాల్ స్రవంతి, కరస్పాండెంట్ భానుచందర్, డైరెక్టర్ రవి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# పోషక లోపం నివారించేలా కట్టుదిట్టంగా పోషణమాసం నిర్వహణ

**-జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా -సెప్టెంబర్ 30వరకు పోషణమాసం కార్యక్రమ నిర్వాహణ -నెలాఖరు నాటికి అంగన్‌వాడీ కేంద్రాల తనిఖీ పూర్తి -నిర్దేశిత నమూనాలో గడువులోగా అంగన్‌వాడీ పిల్లల సమాచారం సేకరణ -పోషణ్‌మాసం కార్యక్రమ అమలుపై రివ్యూ నిర్వహించిన జిల్లా కలెక్టర్**

ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి

జిల్లాలో పోషకలోపం నివారించేలా కట్టుదిట్టంగా పోషణమాసం నిర్వహించాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా అన్నారు. బుధవారం పోషణ మాసం నిర్వహణ, పిల్లల ఆరోగ్యం, పోషణ వివరాలు, భోజనం, విద్యా బోధనలు వంటి పలు అంశాలపై తన ఛాంబర్‌లో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. సెప్టెంబర్ నెలలో



నిర్వహిస్తున్న పోషన్‌మాసం కార్యక్రమాన్ని కట్టుదిట్టంగా నిర్వహించడం ద్వారా పోషక లోపం పిల్లలు పూర్తిస్థాయిలో నిరోధించేలా కృషి చేయాలని, ప్రభుత్వం నిర్దేశించిన వివిధ కార్యక్రమాలను పకడ్బందీగా అమలు చేయాలని కలెక్టర్ సూచించారు. అనంతరం జిల్లా కలెక్టర్ పోషణ మాసం సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించి అధికారులచే ప్రతిజ్ఞ చేయించారు. ఈసమావేశంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, డిడబ్ల్యుఓ నాగేశ్వరరావు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కారుణ్య నియామక పత్రాలను అందజేసిన జిల్లా కలెక్టర్



ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి

విధి నిర్వాహణలో చనిపోయిన వారి కుటుంబ సభ్యులకు ప్రభుత్వ ఉత్తర్వులను అనుసరించి కారుణ్య నియామక పత్రాలను జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా బుధవారం అందజేశారు. విద్యాశాఖ జూనియర్ అసిస్టెంట్‌గా దోమ శశికళ, డిస్ట్రిక్ట్ ఉమెన్ చైల్డ్ వేల్ఫేర్ నుండి జూనియర్ అసిస్టెంట్‌గా వి.సతీష్ కుమార్, మెడికల్ అండ్ హెల్త్ డిపార్ట్‌మెంట్ నుండి జూనియర్ అసిస్టెంట్‌గా జన్ను సుమితలకు నియామక పత్రాలను అందజేశారు.

## బహుజన రాజ్యాధికారం సాధించడమే ధ్యేయం

**-బిఎస్పీ నియోజకవర్గ ఇంచార్జ్ కందుగుల రాజన్న**

మహాముత్తారం, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త

బహుజన రాజ్యాధికారమే సాధించడమే ధ్యేయమని బిఎస్పీ మంథని నియోజకవర్గ ఇంచార్జ్ కందుగుల రాజన్న అన్నారు. మహాముత్తారం మండలకేంద్రంలో బిఎస్పీ మండల అధ్యక్షుడు రామగిరి రాజు ఆధ్వర్యంలో కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా బిఎస్పీ మంథని నియోజకవర్గ ఇంచార్జ్ కందుగుల రాజన్న హాజరై మాట్లాడారు. బిఎస్పీ కార్యకర్తలు బూత్ కమిటీల నిర్మాణం చేయాలని, గడపగడపకు బిఎస్పీ కార్యక్రమాన్ని తీసుకొని బహుజన రాజ్యాన్ని సాధించే వరకు నిద్రపోకూడదని చెప్పారు. కార్యక్రమలో బిఎస్పీ మంథని నియోజకవర్గ అధ్యక్షుడు రామిళ్ల రాకేష్ నిమ్మగూడెం గ్రామానికి చెందిన జనగామ మహేష్‌ని బిఎస్పీ మండల ఉపాధ్యక్షునిగా నియమించారు. ఈకార్యక్రమంలో బిఎస్పీ నాయకులు జనగామ సంతోష్, బిఎస్పీ యూత్ అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు.

## అసభ్యకరంగా మేసేజ్ పెట్టిన సీసీపై చర్యలు తీసుకోవాలి

**-ఐకెపి కార్యాలయం ఎదుట విఓఏల ఆందోళన**



మల్హర్‌రావు, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త

వాట్సప్ గ్రూపుల్లో తనపై అసభ్యకరంగా మెసేజ్‌లు పెడుతూ మనోవేదనకు గురి చేస్తున్న సిసి నాగరాజును సస్పెండ్ చేయాలని విఓఏ చల్లా పద్మ బుధవారం కొయ్యూరు ఐకెపి కార్యాలయం ఎదుట మల్హర్‌రావు, కాటారం మండలాల విఓఏల సమాఖ్య సభ్యులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన నిరసన వ్యక్తం చేశారు. ఈసందర్భంగా బాధితురాలు పద్మ మాట్లాడుతూ..గత ఇరవై సంవత్సరాల నుంచి జీవనజ్యోతి విఓఏగా పనిచేస్తున్నానని చాలీ చాలనీ వేతనాలతో వెట్టిచాకిరీ చేస్తూ ఎనిమిది నెలలుగా జీతాలు లేక నానా అవస్థలు పడుతున్నామని సీసీ నాగరాజు విధుల్లో భాగంగా వేధింపులకు గురి చేస్తున్నారని, ఈనెల రెండో తేది నుండి విధులకు హాజరై టూడైరీ ఇచ్చినట్లుగా తెలిపారు. అయినప్పటికీ ఎవేవో మెజేజ్‌లు అసభ్యకరంగా పెడుతున్నట్లు కన్నీటి పర్యంతం అయ్యారు. విఓఏల సమాఖ్య అధ్యక్షురాలు అక్కల రాజేశ్వరి మాట్లా డుతూ..ఇరవై సంవత్సరాలుగా సీసీలతో మహిళలతో అనుసంధానంగా పని చేస్తున్న సీసీలకు ఒక మహిళతో మాట్లాడే విధానం తెలియక పోవడం బాధాకరమన్నారు. విఓఏలపై సీసీలు అరచకాలకు పాల్పడుతున్నారని, అసభ్యకరంగా మెసేజ్‌లు పెడుతూ వేధింపులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విఓఏ పద్మను మెసేజ్‌లతో దుర్భాషాలాడిన సీసీ నాగరాజుపై ఉన్నతాధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మల్హర్‌రావు, కాటారం విఓఏలు పాల్గొన్నారు.

## రేపు మండల సర్వసభ్య సమావేశం


కాటారం, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త

కాటారం మండలకేంద్రంలోని మండల ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో రేపు శుక్రవారం ఎంపిపి పంతకాని సమ్మయ్య అధ్యక్షతన ఉదయం 10:30నిమిషాలకు మండల సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించడం జరుగుతుందని కాటారం ఎంపిడిఓ మాలోత్ శంకర్ నాయక్ బుధవారం ప్రకటనలో పేర్కొన్నారు. కావున ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, ఆయా శాఖల సంబంధిత అధికారులు సకాలంలో హాజరై మండల సభను విజయవంతం చేయాలని ఎంపిడిఓ శంకర్ నాయక్ ప్రకటనలో కోరారు.

# బిఆర్ఎస్‌లోకి చేరికలు

మహబూబాబాద్, సెప్టెంబర్06, ప్రభాతవార్త

మున్సిపాలిటి పరిధిలోని ఈదులపూసపల్లి గ్రామంలోని వివిధ పార్టీలకు చెందిన సుమారు 25కుటుంబాలు బుధవారం ఎమ్మెల్యే సమక్షంలో క్యాంపు కార్యాలయంలో పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో సిఎం కేసీఆర్ ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులైన వివిధ పార్టీల నుండి బిఆర్ఎస్‌లో చేరుతున్నారని అన్నారు. మహబూబాబాద్ నియోజకవర్గంలో ఎన్నికల సమయానికల్లా ఆయా పార్టీలన్ని ఖాళీ అవుతాయని ఎద్దేవా చేశారు. గతంలో ఏ పాలకులు చేయని అభివృద్ధిని సిఎం కేసీఆర్ చేసి చూపించారని తద్వారా బిఆర్ఎస్‌లోకి భారీగా నాయకులు, కార్యకర్తలు చేరుతున్నారని అన్నారు.



పార్టీలోకి వచ్చిన వారికి సముచిత స్థానం కల్పించి వారిని కంటికిరెప్పలా కాపాడుకుంటా మని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతి నిధులు, బారాస నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## సంఘవిద్రోహ శక్తులకు సహకరించొద్దు

**-డిఎస్పి సత్యనారాయణ**

బయ్యారం, సెప్టెంబర్06, ప్రభాతవార్త



సంఘవిద్రోహ హక్తులకు ఎవరు సహకరించొద్దని, మావోయిస్టులు గాని అనుమానాస్పద వ్యక్తులు గాని కనిపిస్తే సంబందిత అధికారులకు తెలియజేయాలని డిఎస్పి సత్యనారాయణ అన్నారు. రానున్న ఎలక్షన్‌ల సందర్భంగా బుధవారం మండలంలోని పోలీస్‌స్టేషన్‌లో సానుభూతి పరులు, లోంగిపోయిన మావోయిస్టులు, మిలిటెంట్స్‌గా గతంలో పనిచేసి లోంగిపోయిన వారిని పోలీస్‌స్టేషన్‌కు పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సంఘ విద్రోహ శక్తులకు సహకరించి యువత తమ భవిష్యత్తును నాశనం చేసుకోవద్దన్నారు. పోలీసులు ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటారని, మీ భద్రత మా బాధ్యత అని అన్నారు. ఈ కార్యక్రమంలో బయ్యారం సిఐ బాబురావ్, ఎస్సై ఉపేందర్, పోలీస్‌సిబ్బంది పాల్గొన్నారు.

## దోర్నకల్ అభివృద్ధికి 92.22కోట్ల నిధులు

**-బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కొంపెల్లి శ్రీనివాస్‌రెడ్డి**



మరిపెడ, సెప్టెంబర్06, ప్రభాతవార్త

దోర్నకల్ నియోజకవర్గంలో పలు బిటిరోడ్ల నిర్మాణానికి 92.22లక్షల నిధులు మంజూరు అయ్యాయని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కొంపెల్లి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. బుధవారం మండలకేంద్రంలో సిఎం కేసీఆర్ రోడ్ల అభివృద్ధికి నిధులు మంజూరు చేసిన సందర్భంగా సిఎం కేసీఆర్, మంత్రి సత్యవతిరాథోడ్‌ల చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో అన్నివర్గాల సంక్షేమం కోసం ఆహర్నిశలు కృషిచేస్తున్న సిఎం కేసీఆర్‌ను మూడవసారి సిఎం చేయాలని కోరారు. మండలంలోని గిరిపురం గ్రామానికి మండలానికి కావాల్సిన అన్ని వనరులు ఉన్నందున మండలకేంద్రంగా ప్రకటించాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రాంలాల్, మాజీ ఎంపిటిసి అంబరీష, నాయకులు మంచు అశోక్, తొట్టి శ్రీను, వేణుగోపాల్‌రెడ్డి, భరత్, యాకుబ్, సురా, రాజునాయక్ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలి

మరిపెడ, సెప్టెంబర్06, ప్రభాతవార్త



అంగన్వాడీ టీచర్‌లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి రెగ్యులర్ చేయాలని అంగన్వాడి వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు బెస్త సంపూర్ణ అన్నారు. బుధవారం తహశీల్దారు సైదులు, ఎస్సై పవన్‌కుమార్‌లకు సమ్మె నోటీసును అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. అంగన్వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. ఈ నెల 10నాటికి అంగన్వాడీ సమస్యలను పరిష్కరించాలని లేనియెడల సెప్టెంబర్ 11 నుండి సిఐటియు, ఏఐటి యుసి అనుబంధ సంఘాల ఏజెసీల ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా నిరవ దిక సమ్మెకు దిగనున్నట్లు ఆమె తెలిపారు. ఈ సమ్మెకు రాష్ట్ర ప్రజలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్షు రాలు మంద పుష్ప, ప్రధాన కార్యదర్శి కుమ్మరికుంట్ల జ్యోతి, నాయకు రాళ్లు అనబత్తుల రేణుక, గుమ్మడి కళమ్మ, సింతోజ్ లక్ష్మి, ముదిరెడ్డి శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

# తొర్రూరు వార్త

# బిసి గర్జనను విజయవంతం చేయాలి

నర్సింహులపేట,సెప్టెంబర్ 5,ప్రభాతవార్త
ఈ నెల 10న హైదరాబాద్‌లో నిర్వహించే బిసి గర్జనను విజయవంతం చేయాలని బిసి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు గుండగాని వేణు పిలుపునిచ్చారు.బుధవారం ఈమేరకు సంబందిత గోడపత్రికను మండల కేంద్రంలోని విశ్రాంతి భవనంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...బిఆర్ఎస్ పార్టీ 60% ఉన్న బిసిలకు 23సీట్లు,5% ఉన్న రెడ్లకు 40సీట్లు, 6% ఉన్న వెలుమలకు 11సీట్లు కేటాయించి బిసిలకు మోసం చేసిందన్నారు.ఇప్పటికైన కాంగ్రెస్,బిజెపి పార్టీలు బిసిలకు దమాష ప్రకారం ఎక్కువ సీట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బిసి గట్టు ప్రభాకర్,సలుగు హన్మంతుతోపాటు పలువురు పాల్గొన్నారు.

తొర్రూరులో..



తొర్రూరు : ఈ నెల 10న హైదరాబాదులో నిర్వహించే బిసి సింహ గర్జనను విజయవంతం చేయాలని బిసి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు గుండగాని వేణు పిలుపునిచ్చారు.బుధవారం తొర్రూరు డివిజన్ కేంద్రంలోని విశ్రాంతి భవనం ఎదురుగా అమరవీరుల స్థూపం వద్ద బిసి సంక్షేమ సంఘం యూత్ జిల్లా అధ్యక్షుడు బసనబోయిన మురళి యాదవ్ ఆధ్వర్యంలో బీసీ సింహ గర్జన గోడ పత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వేణు మాట్లాడుతూ రాష్ట్ర జనాభాలో అధిక శాతం ఉన్న బీసీలకు అన్ని రాజకీయ పార్టీలు ప్రాధాన్యత ఇవ్వాలని డిమాండ్ చేశారు.రాష్ట్రంలో 60 శాతం ఉన్న బీసీలకు రాబోయే శాసనసభ ఎన్నికల్లో అన్ని పార్టీలు అధిక సంఖ్యలో సీట్లు కేటాయించాలని కోరారు.బీసీల జనాభా దమాషా ప్రకారము బిసిలకు అత్యధిక సీట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు,హైదరాబాదులో సెప్టెంబర్ 10న తలపెట్టిన బీసీ సింహ గర్జనను విజయవంతం చేయాలని అన్ని కుల సంఘాలకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గట్టు ప్రభాకర్ గౌడ్,జిల్లా అధికార ప్రతినిధి మహంకాళి భూపతి,నాయకులు సురేష్,రాజేష్ యాదవ్,మహేష్, శేఖర్, అరవింద్, మహేష్,చిట్టిబాబు, అజయ్, హరీష్, కుల సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రెడ్యానాయక్ గెలుపును ఎవ్వరు ఆపలేరు



నర్సింహులపేట, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త
రాబోవు అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యే రెడ్యానాయక్ గెలుపును ఎవ్వరు ఆపలేరని జిల్లా బిఆర్ఎస్ పార్టీ నాయకులు టేకుల యాదగిరిరెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని శ్రీవెంకటేశ్వరస్వామి దేవస్థానం ఆవరణలో ఏర్పాటుచేసిన ముఖ్య కార్యకర్తల సమావేశానికి హాజరై మాట్లాడుతూ....ఈ నెల 10న 1వెయ్యి మంది వివిధ పార్టీల నాయకులు ఎమ్మెల్యే రెడ్యానాయక్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరడం జరుగుతుందన్నారు. కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి మండలంలోని నలుమూలల నుండి పార్టీ శ్రేణులు, కార్యకర్తలు హాజరై విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి దేవేందర్‌నాయక్, సర్పంచ్,ఎంపిటీసీ ఫోరం మండల అధ్యక్షులు మేరుగు శంకర్,వంశీ నాయక్,మండల యూత్ అధ్యక్షులు సురేష్,సర్పంచ్‌లు హోలీ నాయక్, సీతారాములు,నాయకులు రాంరెడ్డి,లింగయ్య,మధు తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గ అభివృద్దే నా లక్ష్యం



నర్సింహులపేట, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త
డోర్నకల్ నియోజకవర్గ అభివృద్దే తమ లక్ష్యమని భూపాల్ నాయక్ అన్నారు.ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ....తన డోర్నకల్ ఎమ్మెల్యే అభ్యర్థిగా కాంగ్రేస్ పార్టీనుండి కేటాయించాలని కోరుతూ యువసేన అధ్యక్షులు అంగోత్ బాలకృష్ణ అధ్యక్షతన 5వందల మంది కార్యకర్తలతో పాత ఎంపిడిఓ కార్యాలయం నుండి చౌరస్తా వరకు బారీ ర్యాలీ నిర్వహించినట్లు తెలిపారు.తనకు టికేట్ కేటాయిస్తే డోర్నకల్ గడ్డపై కాంగ్రేస్ జెండా ఎగురవేస్తామన్నారు.

## టిడిపి పట్టణశాఖ అధ్యక్షులుగా హన్మంతు



నెల్లికుదురు, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త
తెలుగుదేశం పార్టీ నెల్లికుదురు పట్టణశాఖ అధ్యక్షులుగా మండల కేంద్రానికి చెందిన సలుగు హన్మంతును నియమించినట్లు తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు కొండపల్లి రాంచందర్‌రావు తెలిపారు. బుధవారం మండల కేంద్రంలోని విశ్రాంతి భవనంలో టిడిపి మండల అధ్యక్షులు సోమన్న అధ్యక్షతన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ...రాబోవు అసెంబ్లీ ఎన్నికల్లో బాగంగా తెలుగుదేశం పార్టీని బలోపేతం చేయడానికి గ్రామాల్లో గ్రామ కమిటీలు వేస్తున్నట్లు తెలిపారు.గత రెండు పర్యాయయాలు టిడిపి మిత్రపక్షాలకు సీట్లు కేటాయించడంతో అశావాహులు నిరుత్సాంగా ఉన్నారని,కానీ ఈ సారి టిడిపి రాష్ట్ర అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ ఆధ్వర్యంలో పార్టీ ప్రజల్లోకి తీసుకెళ్ళడం జరుగుతుందన్నారు. ముఖ్యంగా మానుకోట శాశనసభ స్థానికి టిడిపి అభ్యర్థిగా పార్టీ నిర్దేశించిన అభ్యర్థి నిలవడటం జరుగుతుందన్నారు.నియోజకవర్గ టిడిపి ఇంచార్జీ సునితామంగిలాల్ మాట్లాడుతూ...గత 18సంవత్సరాలుగా టిడిపి అధికారంలో లేనప్పటికి పార్టీకి కార్యకర్తలు,అభిమానులు ఉన్నారన్నారు. టిడిపి ఆయాంలో చేసిన పనులే తప్ప ఇప్పుడు కొత్తగా చేసిన పనులేమిలేవన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్రనాయకులు సుతారపు వెంకటనారాయణ,కడారి ఐలయ్య,తాళ్ళ ప్రభాకర్,బొల్లు ముత్తయ్యతోపాటు పలువురు పాల్గొన్నారు.

## కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ



ఇనుగుర్తి, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త
తహాశీల్దార్ కార్యాలయంలో బుధవారం 12మంది కళ్యాణలక్ష్మి లబ్దిదారులకు తహాశీల్దార్ సూర్యనారాయణ చేతుల మీదుగా చెక్కుల పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మెన్ దీకొండ వెంకన్న, సర్పంచ్ దార్ల రాంమూర్తి, ఎంపిటిసి పింగిలి రజితశ్రీనివాస్,బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు బేతమల్ల చంద్రయ్యతోపాటు పలువురు పాల్గొన్నారు.

## ఆరోగ్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి



తొర్రూరు రూరల్, సెప్టెంబర్06, ప్రభాతవార్త
గ్రామాల్లో నిర్వహించే ఆరోగ్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని మండలంలోని కంఠాయపాలెం సర్పంచ్ నరెడ్ల శ్రీపాల్‌రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని కంఠాయపాలెం గ్రామంలో లక్ష్మీనర్సింహ హన్మకొండ వారి సహకారంతో బాలవికాస ఆధ్వర్యంలో ఉచిత ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించి మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరు ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని, పోషకాలతో కూడిన ఆహారాన్ని తీసుకోవాలన్నారు. ఉరుకులు పరుగుల జీవితంలో ప్రజలు ఆరోగ్యంపై శ్రద్ధ చూపట్లేదని, శారీరక శ్రమ లేకపోవడం వల్లనే ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి పల్లె దేవమ్మ, వైద్యులు నిఖిత్, సిబ్బంది స్వరాజ్యం, కృష్ణవేణి, సుభాష్, మోయిన్‌పాషా, రాజేష్, సెంటర్ మేనేజర్ రమ, ప్రతినిధులు శైలజ, శోభారాణి, గ్రామస్థులు పాల్గొన్నారు.

## రోడ్డు వేయాలని గిరిజనుల ఆందోళన



తొర్రూరు రూరల్, సెప్టెంబర్06, ప్రభాతవార్త
మండలంలోని పత్తెపురం శివారు ధర్మతండా గిరిజనులు తండాకు రోడ్డు వేయాలని బుధవారం ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా తండావాసులు మాట్లాడుతూ.. గత 36ఏళ్ల క్రితం ఏర్పడిన ధర్మతండాకు ఇంతవరకు రోడ్డు సౌకర్యం లేదన్నారు. చిన్న జల్లుకే రోడ్లన్నీ బురదమయంగా మారుతున్నాయని ఇక పెద్ద వర్షాలు వస్తే పరిస్థితి చెప్పాల్సిన అవసరం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. మండలకేంద్రానికి వెళ్లాలంటే సరైన రహదారి లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవల్సి వస్తుందన్నారు. ఎవరైన అనారోగ్యం పాలైతే వారిని ప్రధాన రోడ్డు వరకు నలుగురు కలసి మొసుకొని వెళ్లాల్సి వస్తుందని వారు వాపోయారు. ఎన్నిసార్లు అధికారులకు, ప్రజాప్రతినిధులకు విన్నవించినా ఫలితం లేకుండా పోయిందన్నారు. ఇప్పటికైనా మంత్రి దయాకర్‌రావు చొరవ తీసుకొని రోడ్డు ఏర్పాటు చేసి తండా సమస్యను తీర్చాలని వారు వేడుకున్నారు. ఆందోళనలో పాల్గొన్న వారిలో బానోత్ రమేష్, కాంతమ్మ, లింగయ్య, తారమ్మ, రవీందర్, తార్య, మంజుల పాల్గొన్నారు.

## ఆర్టీసిలోనే సురక్షిత ప్రయాణం

ఇనుగుర్తి, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త
ఆర్టీసిలోనే ప్రయాణికులకు సురక్షిత ప్రయాణం ఉంటుందని మానుకోట ఆర్టీసి డిపో మేనేజర్ విజయ్ అన్నారు. బుధవారం గూడూరు నుండి తొర్రూరు వరకు వయా కేసముద్రం,ఇనుగుర్తి,నెల్లికుదురు మీదుగా బస్ సర్వీస్‌ను తహాశీల్దార్ సూర్యానారాయణ,ప్రజాప్రతినిధులతో కలిసి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ దార్ల రాంమూర్తి, పిఏసిఎస్ చైర్మెన్ దీకొండ వెంకన్న, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటీసిలు, ఉపసర్పంచ్‌లు,ప్రజలు తదితరులు పాల్గొన్నారు .



# పర్వతారోహకుడికి ప్రోత్సాహం కావాలి

**ఎన్‌ఎఫ్‌హెచ్‌సి ఫౌండేషన్ విజ్ఞప్తి**

గూడూరు, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త

వర్ధమాన అంతర్జాతీయ పర్వతారోహకుడిగా అభివృద్ధి చెందుతున్న భూక్య యశ్వంత్ నాయక్‌కు ప్రభుత్వం నుండి దాతల నుండి ప్రోత్సాహం అందివ్వాలని ఎన్‌ఎఫ్‌హెచ్‌సి ఫౌండేషన్ వ్యవస్థాపక సభ్యుడు మోహన్ విజ్ఞప్తి చేసారు. మండలంలోని దామరవంచ గురుకుల పూర్వ విద్యార్థులతో ఆవిర్భవించిన ఎన్‌ఎఫ్‌హెచ్‌సి గిరిజన ఫౌండేషన్ విద్యావంతులు, ప్రతిభావంతులను ప్రోత్సహించే దిశగా ఎన్నో కార్యక్రమాలు చేపడుతున్న క్రమంలో పర్వతారోహకుడు యశ్వంత్‌నాయక్ తన లక్ష్యాలను చేరుకునే విధంగా ప్రోత్సహించేందుకు ముందు కొచ్చారు. ఈ సందర్భంగా మోహన్ 'ప్రభాతవార్త'తో మాట్లాడుతూ జిల్లాలోని మరిపెడ మండలం ఉల్లెపల్లి శివారులోని భూక్యతండాకు చెందిన యశ్వంత్‌నాయక్ తన 15వ ఏట నుండే పర్వతారోహణ దిశగా తన కెరీర్‌ను ప్రారంభించాడని, భువనగిరిలోని ఓ శిక్షణకేంద్రంలో పర్వతారోహణ శిక్షణ కూడా పొందాడని తెలిపారు. ఎన్‌ఎఫ్‌హెచ్‌సి ఫౌండేషన్‌లో సభ్యుడిగా కూడా ఉన్న యశ్వంత్‌నాయక్ ప్రస్తుతం సంస్థ బ్రాండ్ అంబాసిడర్‌గా కొనసాగుతున్నాడన్నారు. పర్వతారోహణలో అంచెలంచెలుగా ఎదుగుతున్న యశ్వంత్ దక్షిణాఫ్రికా, రష్యా, యూరప్ దేశాలతో పాటు భారతదేశంలోని హిమాచల్ ప్రదేశ్, జమ్ముకాశ్మీర్‌లలో విజయవంతంగా పర్వతారోహణ పూర్తి చేసి ప్రశంసలందుకున్నారన్నారు. ప్రపంచంలోని అన్ని దేశాల్లో ఉన్న పర్వతాల మీద భారత త్రివర్ణపతాకాన్ని ఎగురవేయాలన్న లక్ష్యంతో యశ్వంత్ తన ప్రయత్నం కొనసాగిస్తున్నాడన్నారు. పర్వతారోహణ అనేది



భారీ ఖర్చుతో కూడుకున్న వ్యవహారం కావడం వల్ల నిరుపేద కుటుంబానికి చెందిన యశ్వంత్‌నాయక్‌కు ఆర్థికపరంగా అండదండలు అవసరమున్నాయన్నారు. ప్రస్తుతం ఎవరెస్టు శిఖరాన్ని అధిరోహించే ప్రయత్నంలో ఉన్నాడని దాని కొరకు రూ.40 లక్షల వరకు ఖర్చయ్యే పరిస్థితి ఉందని, అతని పేదరికం అతని లక్ష్యానికి అడ్డుగా నిలుస్తున్నదని మోహన్ ఆవేదన వ్యక్తం చేసారు. ప్రభుత్వంతో పాటు స్వచ్ఛంద సంస్థలు, సంఘాలు సహకరించి ప్రోత్సహిస్తే యశ్వంత్ నాయక్ ఎవరెస్టును అధిరోహించి ప్రపంచంలో భారతదేశానికి, రాష్ట్రానికి మరోమారు గుర్తింపు తెచ్చేందుకు సిద్ధంగా ఉన్నాడన్నారు. ప్రాణాలకు తెగించి అత్యంత సాహసంతో ఈ పర్వతారోహణ చేపట్టడాన్ని దేశ పౌరుడిగా ఆనందంగా స్వీకరించ మన్న




## తండ్రికి తలకొరివి పెట్టిన కూతురు

గూడూరు, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త



కొడుకులు లేకపోవడంతో కూతురే తండ్రి అంత్య క్రియలకు తలకొరివి పెట్టిన సంఘటన గూడూరులో చోటు చేసుకుంది. పట్టణానికి చెందిన మెడికల్‌షాప్ యజమాని చీర ప్రభాకర్ అనారోగ్యంతో బాధపడుతూ ఈనెల 5న మృతి చెందిన విషయం తెలిసిందే. కాగా బుధవారం గూడూరులో ఆయన అంత్యక్రియలు నిర్వహించారు. మృతుడికి ఇద్దరు కూతుర్లే కావడంతో అంత్యక్రియల్లో భాగంగా మెడిసిన్ విద్యార్థిని అయిన పెద్ద కూతురు దివ్య తండ్రికి తలకొరివి పెట్టి అంతిమ సంస్కారం పూర్తి చేసింది. ఇదిలా ఉండగా ప్రభాకర్ అంతిమయాత్రలో పాల్గొన్న మహబూబాబాద్ ఎమ్మెల్యే శంకర్‌నాయక్ ప్రభాకర్ మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ప్రభాకర్ అంత్యక్రియల్లో ఆయన బంధువులు, మిత్రులు, మెడికల్‌షాపుల యజమానులు పాల్గొని కన్నీటి వీడ్కోలు పలికారు.

## గోవిందాపురంలో పివైఎల్ మహాసభలు




గూడూరు, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త

మండలంలోని గోవిందాపురం గ్రామంలో ఈనెల 8న పివైఎల్ మహబూబాబాద్ డివిజన్ స్థాయి మహాసభలను నిర్వహిస్తున్నట్లు ఆ సంఘం నాయకుడు కోట గంగరాజు తెలిపారు. ఈమేరకు బుధవారం గ్రామంలో మహాసభల గురించి ఆయన మాట్లాడుతూ పివైఎల్ మహాసభలు మండల స్థాయి నుండి రాష్ట్రస్థాయి వరకు నిర్వహించడం జరుగుతున్నదన్నారు. ఇందులో భాగంగా గోవిందాపురం గ్రామంలో డివిజన్ మహాసభల అనంతరం ఈనెల 17న కేసముద్రంలో జిల్లా మహాసభలు నిర్వహించడం జరుగుతుందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిరుద్యోగ సమస్యలను పరిష్కరించడంలో విఫలమయ్యాయన్నారు. ప్రభుత్వ శాఖల్లో ఉన్న ఖాళీలను భర్తీ చేయడంలేదని ఆరోపించారు. ఉద్యోగ నియామకాల కొరకు నిర్వహిస్తున్న పోటీ పరీక్షలు లోపభుయిష్టంగా ఉన్నాయన్నారు. యువత ఎదుర్కొంటున్న సమస్యలపై సమగ్రంగా మహాసభల్లో చర్చించనున్నామన్నారు. డివిజన్ మహాసభలకు పెద్దెత్తున తరలిరావాలని కోరారు. ఈ సమావేశంలో పివైఎల్ నాయకులు వెంకన్న, అశోక్, ప్రశాంత్, వీరన్న పాల్గొన్నారు.

## బిటిరోడ్డు నిర్మాణం కొరకు అధికారుల సర్వే

గంగారం, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త

మండలంలోని చింతగూడెం నుండి మహదేవునిగూడెం క్రాస్‌రోడ్డు మీదుగా జంగాలపల్లి గ్రామం వరకు రూ.2.40 కోట్ల ప్రభుత్వ నిధులతో చేపట్టనున్న బిటి రోడ్డు నిర్మాణానికి సంబంధించి ఐటిడిఎ ఇంజనీరింగ్ అధికారులు బుధవారం సర్వే నిర్వహించారు. ఈసందర్భంగా బిఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు ఇర్ప సూరయ్య మాట్లాడుతూ ములుగు జెడ్పీ ఛైర్పన్ బడే నాగజ్యోతి, రెడ్కో ఛైర్మన్ సతీష్‌రెడ్డి, ఎంపి మాలోతు కవిత, మంత్రి సత్యవతిరాథోడ్, ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డిల సహకారంతో ఈ బిటి రోడ్డు మంజూరైందని, తమ మండలం వారికి రుణపడి ఉంటుందన్నారు. ఈ సందర్భంగా వారికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఐటిడిఎ ఎఇ రవి, బిఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు ఈసం సమ్మయ్య, ఇస్లావత్ బాలాజీ, ఇర్ప బుచ్చయ్య, బానోతు సుమన్, బోడ భోజ్యా, శ్రీనివాస్, సమ్మయ్య పాల్గొన్నారు.



## కన్నుల పండుగగా కృష్ణాష్టమి వేడుకలు



కేసముద్రం, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త

యాదవసంఘం మండల అధ్యక్షుడు అల్లం వెంకటేశ్వర్లుయాదవ్ ఆధ్వర్యంలో బుధవారం కేసముద్రంలో కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. పండుగ సందర్భంగా తొలుత స్థానిక శ్రీఆంజనేయస్వామి ఆలయంలో యాదవ కుటుంబాల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వాహనంలో శ్రీకృష్ణ భగవానుడి విగ్రహం ఉంచి పట్టణంలో ఊరేగించారు. స్వామివారికి గడపగడపకు మహిళలు మంగళహారతులు పట్టారు. కృష్ణాష్టమి సందర్భంగా పట్టణంలోని లక్ష్మీనగర్, పాతబజార్ ప్రాంతాల్లో ఉట్లు కొట్టే వేడుక నిర్వహించారు. పెద్దబజారులో నిర్వహించిన జారుడు స్థంభంపై ఉట్టి కొట్టే వేడుకలో యాదవులు పాల్గొని విజయవంతం చేసారు. ఈవేడుకను పట్టణవాసులు ఆసక్తిగా తిలకించారు. వేడుకల్లో సంగె రాజ్‌కుమార్, సర్పంచ్ బట్టు శ్రీనివాస్, నాగనబోయిన వెంకటేశ్వర్లు, అల్లం నాగేశ్వర్‌రావు, నర్సింగం వెంకటేశ్వర్లు, తోడేటి వెంకన్న, అల్లం శ్రీకాంత్, అల్లం చంద్రకాంత్, వేల్పుల రేవంత్, బండి సంతోష్, తోడేటి నరేష్, ఐరబోని మధు, దూదిమెట్ల మల్లేష్, గణేష్, నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.

### కృషి గాయత్రి విద్యాలయంలో..

కేసముద్రంలోని కృషి గాయత్రి విద్యాలయంలో బుధవారం గోకులాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు కృష్ణుడు, గోపికల వేషధారణలో నృత్యాలు చేసి స్థానికులను అలరించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ మోడం రవీందర్‌గౌడ్ మాట్లాడుతూ కృష్ణాష్టమి వేడుకలను పాఠశాలలో నిర్వహించడం వల్ల విద్యార్థులకు మంచి మానసికోల్లాసాన్ని అందించినట్లవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయబృందం పాల్గొన్నారు.

## ఆహారపదార్థాలు నాణ్యతగా అందించాలి

కేసముద్రం, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త



రెస్టారెంట్లకు వచ్చే వినియోగదారులకు రక్షణతో కూడిన నాణ్యమైన ఆహార పదార్థాలను అందించాలని కేసముద్రం ఎస్‌ఐ కోగిల తిరుపతి అన్నారు. కేసముద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన మూన్‌లైట్ రెస్టారెంట్‌ను బుధవారం ఆయన ప్రారంభించారు. నిర్వాహకులకు పలు సూచనలు చేసి అవసరమైన అన్ని జాగ్రత్తలు పాటించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రొప్రైటర్ మార్గం ప్రవీణ్‌తో పాటు నర్ర ఉమేష్‌చంద్ర, చీకటి ప్రవీణ్, కదిరి జగన్, గుండు వెంకన్న, ఎల్లయ్య, పరమేశ్వర్, ప్రభాకర్, ప్రతాప్, అశోక్, శేఖర్, సుమన్ తదితరులు పాల్గొన్నారు.

## నాయకపల్లిలో ఘనంగా బోనాల వేడుక

గూడూరు, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త



మండలంలోని నాయకపల్లి గ్రామంలో బుధవారం ముత్యాలమ్మతల్లికి బోనాలు సమర్పించే వేడుకను ఘనంగా నిర్వహించారు. గ్రామంలో కొత్తగా ముత్యాలమ్మతల్లి గుడిని నిర్మించి మూడేళ్లు పూర్తయిన సందర్భంగా బుధవారం రోజంతా అమ్మవారి ఆలయ ప్రాంగణంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు, హోమాలు నిర్వహించారు. వేడుకల్లో భాగంగా అర్చకుల వేదమంత్రోచ్ఛరణల మధ్య బుధవారం ఉదయం ముత్యాలమ్మతల్లికి అభిషేకాలు నిర్వహించి అలంకరించారు. ఆ తర్వాత ఆలయ ప్రాంగణంలో చండీ హోమం నిర్వహించారు. అదేరోజు సాయంత్రం గ్రామస్తులు అమ్మవారికి బోనాలు సమర్పించారు. భక్తిప్రపత్తుల మధ్య ఇళ్లల్లో తయారు చేసిన నైవేద్యాలను బోనాల రూపంలో ముత్యాలమ్మతల్లికి సమర్పించేందుకు ఊరేగింపుగా తరలివెళ్లారు. డప్పువప్పుళ్లు, నృత్యాలు, శివసత్తుల పూనకాల మధ్య కొనసాగిన ఊరేగింపు గ్రామంలో ఆధ్యాత్మిక సందడి తెచ్చిపెట్టింది. ఈవేడుకల్లో గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బిజెపితోనే అభివృద్ధి సాధ్యం

**హుస్సెన్‌నాయక్**

కేసముద్రం రూరల్, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త



రాష్ట్రంలో బిజెపితోనే అభివృద్ధి సాధ్యమని గిరిజనమోర్చ రాష్ట్ర అధ్యక్షుడు జాటోతు హుస్సెన్‌నాయక్ అన్నాడు. పల్లెపల్లెకు బిజెపి.. ఇంటింటికి హుస్సెన్ ప్రజా ఆశీర్వాద యాత్రలో భాగంగా బుధవారం మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో పర్యటించాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్థానిక అధికార పార్టీ నాయకుడు ఉప్పరపల్లిని దత్తత తీసుకొని గాలికొదిలేశాడని విమర్శించాడు. ఉప్పరపల్లి గ్రామం అభివృద్ధిలో వెనుకంజలో ఉందన్నారు. సైడ్ డ్రైనేజీలు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. రాబోయే ఎన్నికల్లో ప్రజలందరు బిజెపికి అండగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామపార్టీ అధ్యక్షుడు మురళి, బూత్ అధ్యక్షుడు నరేష్, మండల అధ్యక్షుడు పొదిల నర్సింహారెడ్డి, బిజెవైయం మండల అధ్యక్షుడు కర్ణాకర్, శ్రీనివాస్, నారాయణ, ప్రభాకర్, అశోక్, నరేష్, వెంకటేష్, ఉపేందర్, వెంకటాచారి, రేవంత్‌రెడ్డి, సిద్ధార్థరెడ్డి, రాంబాబు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# వైద్యకళాశాల నిర్మాణ పనులను పరిశీలించిన కలెక్టర్

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ : జనగామ జిల్లాకేంద్రంలోని చంపక్‌హిల్స్‌లోని ఎంసీహెచ్ పక్కన నిర్మిస్తున్న వైద్య కళాశాల పనులను జిల్లా కలెక్టర్ సిహెచ్. శివలింగయ్య బుధవారం సాయంత్రం సందర్శించి పరిశీలించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రానున్న విద్యాసంవత్సరంలో తరగతులు ప్రారంభం కానున్న నేపథ్యంలో కావాల్సిన అన్ని ఏర్పాట్లు వెంట వెంటనే పూర్తి చేయాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. నిర్మాణం పనులు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు.





# సేవా కార్యక్రమాల్లో ఆర్యవైశ్యుల సేవలు గొప్పవి

## మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

**తొర్రూరు, సెప్టెంబర్ 09, ప్రభాతవార్త**

సామాజిక సేవాల్లో ఆర్యవైశ్యులు చేస్తున్న సేవలు గొప్పవని రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు కొనియాడారు. తొర్రూరు వాసవి, వనితా క్లబ్‌ల ఆధ్వర్యంలో జరిగిన గురుపూజోత్సవంలో పలువురు ఉత్తమ ఉపాధ్యాయులను, సన్మానించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తొర్రూరులో వాసవి, వనిత క్లబ్‌ల సేవలు వెలకట్టలేనివని వారిని అభినందించారు. ఉపాధ్యాయ వృత్తి అత్యంత గౌరవ ప్రధమైనదని అందుకే ప్రతి సంవత్సరం గురువులను సత్కరించుకుంటున్నామని తెలిపారు. నేను కూడ గరుపూజోత్సవం సందర్భంగా మా చిన్ననాటి గురువుకు పాదాభివందనాలు చేసి ఆశీర్వాదం తీసుకుని వచ్చానని తెలిపారు. ఆర్యవైశ్యులు సేవా కార్యక్రమాల్లో ముందున్నారన్నారు. వారితో మొదటి నుంచి తనకు ఉన్న అనుబంధాన్ని మంత్రి గుర్తుచేసుకున్నారు. తొర్రూరు పట్టణాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దామని తెలిపారు. మరింత అభివృద్ధి చేయడానికి మరో అవకాశం కల్పించాలని కోరారు. వాసవి, వనిత క్లబ్ తొర్రూరు అధ్యక్షులు వజినపల్లి అనిల్ కుమార్, వజిన పల్లి దీప, అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య, జడ్పిటీసీ మంగళపల్లి శ్రీనివాస్, వైస్‌ఛైర్మన్ జినుగ సురేందర్ రెడ్డి, రామిని శ్రీనివాస్, రామ ఉపేందర్, గౌరి శంకర్, ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు మచ్చ సురేష్, రేవూరి వెంకన్న, చిదిరాల నవీన్‌కుమార్, నీలిమ, మహేష్, మచ్చ సోమయ్య, సత్యనారాయణ, రమేష్, వేణుమాధవ్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# కొందరికి కొలువు.. మరికొందరికి సెలవు

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ : రాష్ట్ర ప్రభుత్వం, విద్యాశాఖ అధికారులు తీసుకున్న నిర్ణయంపట్ల పలువురు ఉపాధ్యాయులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్ర, జిల్లాస్థాయి అధికారుల మధ్యసమన్వయ లోపంతో కొందరు ఉపాధ్యాయులకు సెలవు ప్రకటించగా మరికొందరు కొలువు చేయాల్సిన పరిస్థితి నెలకొంది. ఈనెల 4వ తేదీన సీఎం కేసీఆర్ వల్మిడి గ్రామ రామాలయానికి వస్తారని జిల్లా కలెక్టర్ సెలవు ప్రకటించారు. సెప్టెంబరు 6న సైతం కొన్ని పాఠశాలలకు ఆప్షనల్ హాలిడే ప్రకటించారు. ఐతే రెండుసందర్భాల్లో జిల్లాలోని కొంతమంది ఉపాధ్యాయులకు రాష్ట్రస్థాయి అధికారులు ఉన్నతి ట్రెనింగ్ ప్రోగ్రాం కొనసాగించారు. దీంతో రెండు సెలవులు నష్టపోయామని తమకు సీసీఎల్ ఇవ్వాలని పలువురు ఉపాధ్యాయులు డిమాండ్ చేస్తున్నారు. కాగా, టీఎస్‌యుటీఎఫ్ సభ్యులు పెన్‌పహాడ్ మండలం సింగిరెడ్డిపాలెం ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎం జె.కవిత రోడ్డు ప్రమాదంలో మరణించడం తీవ్రంగా కలచివేసిందని, అర్బన్ సందర్భంగా ఐచ్ఛిక సెలవు ప్రకటించిన విద్యాశాఖ అధికారులు బుధవారం ఉదయం అకస్మాత్తుగా ఆలస్యంగా ఐచ్ఛిక సెలవు రద్దయినట్లు సమాచారం ఇచ్చి ఉపాధ్యాయులందరిని విధులకు హాజరు కావాల్సిందిగా ఆదేశించడంతో ఆలస్యంగా సమాచారం అందుకున్న కవిత, లింగయ్య ఉపాధ్యాయ దంపతులు హడావుడిగా పాఠశాలకు వెళ్లే మార్గంలో రోడ్డు ప్రమాదానికి గురై సంఘటన స్థలంలో కవిత మరణించగా లింగయ్య తీవ్రంగా గాయపడి ప్రస్తుతం సూర్యాపేట ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారని, విద్యాశాఖ అనాలోచిత నిర్ణయాల వల్ల ఒక ఉపాధ్యాయురాలు ప్రాణాలు కోల్పోయారని, ఈసంఘటన నుంచైనా విద్యాశాఖ అధికారులు కళ్లు తెరువాలని ఇటువంటి అనాలోచిత ఆకస్మిక నిర్ణయాలు మానుకోవాలని తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యాయ ఫెడరేషన్ జనగామ జిల్లా కమిటీ తరుపున డిమాండ్ చేశారు. ఈసంఘటనపట్ల వారు తీవ్ర విచారం వ్యక్తం చేస్తూ కవిత మరణంపట్ల వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.



# 9న వరంగల్‌కు కేటీఆర్ రాక

**హన్మకొండ, సెప్టెంబర్06, ప్రభాతవార్త**

ఈ నెల 9న వరంగల్ జిల్లాకు రాష్ట్ర ఐటిశాఖ మంత్రి కల్వకుంట్ల తారకరామారావు రానున్నారని ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్ తెలిపారు. బుధవారం మున్సిపల్, అర్బన్ డెవలప్‌మెంట్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ అరవింద్ కుమార్‌తో కలసి పలు అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణరాష్ట్రం రాకముందు సమైక్యరాష్ట్రంలో కాలోజి మిత్రమండలి వారు కాలోజి కళాక్షేత్రం కొరకై పలుమార్లు విన్నవించినా సమైక్య పాలకులు పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. తెలంగాణ రాష్ట్రం వచ్చాక కాలోజి కళాక్షేత్రం అంగరంగ వైభవంగా రూపుదిద్దుకుందని దాన్ని మంత్రి కేటీఆర్ ఆవిష్కరించనున్నట్లు తెలిపారు. ఇటీవల కురిసిన వర్షాలకు రోడ్లు పాడైపాయాయని వాటి మరామత్తుకు నిధులు వెచ్చించడం జరిగిందన్నారు. వరదలో ఇండ్లు దెబ్బతిన్న సమ్మయ్యనగర్ కాలనీవాసులకు అక్కడున్న ప్రభుత్వ స్థలంలో తొమ్మిదిఫ్లోర్లతో అపార్ట్‌మెంట్ నిర్మించి వారికి కేటాయిస్తామన్నారు. కార్మిక భవనం కోసం స్థలం కేటాయించి వారికోసం షెల్టర్స్ నిర్మాణం చేపడుతామన్నారు. ఇటీవలి కాలంలో మధ్యతరగతి వారికి ఇళ్ల కేటాయిస్తామని చెప్పడం జరిగిందని వారికి కూడా అతిత్వరలో ఇల్లు కేటాయిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేష్, ఈస్ట్ ఎమ్మెల్యే నరేందర్, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, మేయర్ గుండు సుధారాణి, కుడా ఛైర్మన్ సంగంరెడ్డి సుందర్‌రాజ్‌యాదవ్, గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ అజీజ్‌ఖాన్, వైస్‌ఛైర్మన్, కమీషనర్ షేక్ రిజ్వాన్‌బాషా, జేసి మహేందర్ తదితరులు పాల్గొన్నారు.



# కొనసాగుతున్న రోడ్డు వెడల్పు పనులు

## వార్త కథనానికి స్పందించిన మున్సిపాలిటి



**మహబూబాబాద్ నెహ్రూసెంటర్, సెప్టెంబర్06, ప్రభాతవార్త**

గత కొన్ని రోజుల క్రితం వార్త దినపత్రికలో వచ్చిన 'ఈ రోడ్డుకు మోక్షం ఎప్పుడో' అనే కథనానికి మున్సిపాలిటి అధికారులు ఎట్టకేలకు స్పందించారు. బుధవారం స్థానిక నెహ్రూసెంటర్ నుండి పత్తిపాక వరకు రోడ్డు వెడల్పులో భాగంగా మున్సిపల్ అధికారుల పర్యవేక్షణలో రోడ్డుకు ఇరువైపుల ఉన్న ఇండ్లను తొలగించారు. మరికొన్ని ఇండ్లను జెసిబిల సహాయంతో రోడ్డుకు సరిపడేలా ఇండ్ల ముందు బాగాలను తీసివేయించారు. పత్తిపాక నుండి ఎక్సైజ్ కార్యాలయం వరకు సైడ్ డ్రనేజీలు తవ్వడం జరిగింది. అదే డ్రైనేజీ నెహ్రూసెంటర్ వరకు కొనసాగించాలని దానికి అడ్డుగా ఉన్న ఇండ్లను తొలగించారు. ఈ సందర్భంగా మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారి నవీన్ మాట్లాడుతూ.. మహబూబాబాద్ జిల్లా కావడంతో జనాభా రద్ది పెరగడం వలన వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతుందని రోడ్డు వెడల్పు చేయడం జరుగుతుందన్నారు. మున్సిపాలిటి అభివృద్ధిలో భాగంగా రోడ్డు వెడల్పు చేయడం జరుగుతుందన్నారు. రోడ్డుకు 66ఫీట్ల వెడల్పు ఉండేలా మున్సిపాలిటిలో వార్డు సభ్యుల తీర్మాణం మేరకు పనులు చేపట్టడం జరిగిందన్నారు. తిరిగి పనులను ప్రారంభించినందున స్థానిక వార్డు ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. మున్సిపాలిటి అభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిపిఎస్ ప్రవీణ్‌బాబు, మున్సిపాలిటి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంలో రుణమాఫీ పథకం అమలు

## జిల్లా కలెక్టర్ శశాంక



**మహబూబాబాద్, ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 01.04.2014 నుండి 11.12.2018 వరకు ఉన్న పంట రుణాలకు రుణమాఫీ వర్తిస్తుందని జిల్లా కలెక్టర్ శశాంక అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ.. ఈ పథకం ద్వారా రైతు కుటుంబానికి రూ.99,999 రుణమాఫీ జరుగుతుందన్నారు. ఇప్పటి వరకు జిల్లాలో మొత్తం అర్హులైన 1,08,030మంది రైతులకు గాను 34658 రైతులకు రుణమాఫీ జరిగిందన్నారు. మిగిలిన అర్హులైన రైతులకు మాఫీ జరిగే ప్రక్రియ జరుగుతుందన్నారు. రుణమాఫీ వర్తించని రైతులు వానాకాలంకు సంబందించి పంట రుణాలు బ్యాంకుల ద్వారా రెన్యువల్ పొందే అవకాశం ఉన్నందున రైతులను బ్యాంకులను సందర్శించి పంట రుణాలను రెన్యువల్ చేసుకోవాలని జిల్లా కలెక్టర్ శశాంక అన్నారు. అదేవిధంగా మిగతా రైతులు కూడా వానాకాలంకు సంబందించి పంట రుణాలు పొందే అవకాశం ఉన్నందున రైతులందరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అర్హులైన రైతులు రుణమాఫీ వర్తించని రైతులు, చనిపోయిన రైతుల వివరాలను సంబందిత క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారి, మండల అధికారి, జిల్లా అధికారి కార్యాలయంలో సంప్రదించాలని తెలిపారు.

# ఈ నెల 9నుండి ఉర్సు ఉత్సవాలు

**హన్మకొండ, సెప్టెంబర్06, ప్రభాతవార్త**

కాజీపేట దర్గా ఉర్సు ఉత్సవాలను సెప్టెంబర్ 9నుండి 15వరకు నిర్వహించనున్నట్లు రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్ పేర్కొన్నారు. బుధవారం కలెక్టరేట్‌లో మేయర్ గుండు సుధారాణి, కలెక్టర్ సిక్తాపట్నాయక్‌లతో ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. దర్గా ఉర్సు ఉత్సవాలు మత సామరస్యానికి ప్రతీక అన్నారు. కులమతాలకు అతీతంగా దర్గాల వద్ద ప్రార్ధనలు జరుపుకోవడానికి భక్తులు అధికసంఖ్యలో పాల్గొననున్నందున ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. ప్రతి భక్తుడు దర్గాను ప్రశాంతంగా దర్శించుకోవడానికి అనుకూలమైన వాతావరణం ఉండేలా చూడాలన్నారు. ట్రాపిక్‌ను ఎప్పటికప్పుడు క్రమబద్ధీకరించాలని అవసరమైతే బారీకేడ్లు ఏర్పాటు చేయాలన్నారు. ఈ సమావేశంలో సిపి రంగనాథ్, నగర కమీషనర్ షేక్ రిజ్వాన్, బాషా సయ్యద్ షాహ, అబ్జుల్‌బియా బాని, దర్గా పీఠాధిపతి ఖుస్రుపాషా, కమిటీ సభ్యులు అబూబాకర్, అదనపు కలెక్టర్ మహేందర్, ఆర్డివో రమేష్‌కుమార్, మైనార్టీ వెల్ఫేర్ అధికారి శ్రీను తదితరులు పాల్గొన్నారు.